ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

సోమవారం 05.01.2026 | సంపుటి :12 సంచిక : 167 | పేజీలు :12 వెల : రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370




హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



## ఉగ్ర డాక్టర్లకు ఆదేశాలు పాక్ నుంచే..

ఢిల్లీ పేలుడు ఘటనలో పాక్ ప్రేరేపిత 'వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్'ను గుర్తించిన దర్యాప్తు అధికారులు

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఢిల్లీ ఎర్రకోట సమీపంలో నవంబరు 10న జరిగిన పేలుళ్ల కేసులో దర్యాప్తు అధికారులు పాక్ ప్రేరేపిత 'వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్'ను గుర్తించారు.పాకిస్థాన్ నుంచి ఈ పేలుడు మాస్టర్‌మైండ్లు కోడ్ భాషల్లో ఉగ్రవాద వైద్యులకు సందేశాలు పంపినట్లు తేల్చారు. ఘోస్ట్ సిమ్ వినియోగించిన ఉగ్రవాదులకు.. వాట్సాప్, టెలిగ్రామ్‌లో ఈ మేరకు కోడ్ సందేశాలను పంపినట్లు నిర్ధారించారు.నిందితులు డాక్టర్ ముజమ్మిల్ గనాయ్, ఆదిల్ రాథర్, ఇతర నిందితులు

మిగతా 2లో..



ఫోన్ ట్యాపింగ్ కేసు..

## విచారణకు హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రావు

2లో

పోలవరం -నల్లమలసాగర్ లింక్‌పై సుప్రీంలో

# బలమైన వాదనలు వినిపించండి



## ముంబైలో సీఎం రేవంత్ ప్రత్యేకభేటీ

- హాజరైన సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి,మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి
- అవసరమైన అన్ని ఆధారాలను సిద్ధంగా ఉంచుకోవాలని నీటిపారుదలశాఖ అధికారులకు సీఎం ఆదేశం
- నేడు నల్లమల సాగర్‌పై సుప్రీంలో విచారణ

హైదరాబాద్(జనంసాక్షి): నల్లమలసాగర్‌పై తెలంగాణ దాఖలు చేసిన పిటిషన్ సుప్రీంలో సోమవారం విచారణకు రానుంది. ఈ నేపథ్యంలో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వితో సీఎం రేవంత్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ముంబయిలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున సమర్థమైన వాదనలు వినిపించాలని న్యాయ నిపుణులకు సూచించారు. అవసరమైన అన్ని ఆధారాలను సిద్ధంగా ఉంచుకోవాలని నీటిపారుదలశాఖ అధికారులను అప్రమత్తం చేశారు.అనుమతులు లేకుండా పోలవరం నుంచి బనకచర్ల లేదా నల్లమలసాగర్‌కు లింక్ చేసేందుకు ఏపీ ప్రభుత్వం చేపడుతున్న విస్తరణ పనులను నిలిపివేయాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. తక్షణమే ఈ పనులు ఆపేలా ఆదేశించాలని కోరింది. తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రీ ఫీజిబులిటీ రిపోర్టులను కేంద్ర ప్రభుత్వం పరిశీలించటం సమంజసం కాదని అభ్యంతరం తెలిపింది. ఈ అంశాల్లో కేంద్ర జలసంఘం, కేంద్ర జలశక్తిశాఖ, గోదావరి నదీ యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలివ్వాలని కోరింది. కేంద్ర జలసంఘం మార్గదర్శకాలకు విరుద్ధంగా ఏపీ డీపీఆర్ తయారీకి సిద్ధపడుతోందని, వెంటనే ఈ చర్యలను ఆపాలని కోరింది. ఏపీ తలపెడుతున్న ఈ విస్తరణ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు ఇవ్వకుండా, కేంద్రం నుంచి ఎలాంటి ఆర్థిక సాయం అందించకుండా తగిన ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తావించింది.

## కృష్ణా జలాలపై త్వరలో అన్ని విషయాలు మాట్లాడుతా

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు

హైదరాబాద్(జనంసాక్షి): కృష్ణా జలాలపై త్వరలో అన్ని విషయాలు మాట్లాడతానని ఏపీ ముఖ్యమంత్రి, తెదేపా అధినేత చంద్రబాబుఅన్నారు. ఎన్టీఆర్ అభిమాన సంఘాల సమాఖ్య మాజీ అధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వికలాంగుల కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పిన్నమనేని సాయిబాబా ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. సీఎం చంద్రబాబు ఆదివారం సాయంత్రం సికింద్రాబాద్‌లోని సాయిబాబా నివాసానికి

మిగతా 2లో..

## సీమ ప్రయోజనాలపై రాజీపడబోం

సీఎం రేవంత్ వ్యాఖ్యలను ఖండించిన ఏపీ ప్రభుత్వం 2లో

అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డివి

# అబద్ధాలు

- తాత్కాలిక సర్దుబాటు కిందే నీటి వాటాలకు కేసీఆర్ ఒప్పుకొన్నారు
- నల్లగొండ ఫ్లోరైడ్‌కు, పాలమూరు వలసలకు కాంగ్రెస్సే కారణం



- పాలమూరుకు కాంగ్రెస్, తెదేపా చేసిన ద్రోహాలను సీఎం కొనసాగిస్తున్నారు
- గతంలో రాష్ట్రాన్ని ఏపీలో కలిపి కాంగ్రెస్ పార్టీ మరణ శాసనం రాసింది
- తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్

హైదరాబాద్(జనంసాక్షి): 'నదీ జలాలు– కాంగ్రెస్ ద్రోహాలు' పేరిట భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణకు నంబర్ 1 విలన్ కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. "తెలంగాణను గతంలో ఏపీలో కలిపి కాంగ్రెస్ పార్టీ మరణ శాసనం రాసింది. ఆ పార్టీ తెచ్చిన ఆయకట్టు కన్నా ఏడున్నర రెట్లు బీఆర్‌ఎస్ సాధించింది. తాత్కాలిక సర్దుబాటు కిందే నీటి వాటాలకు కేసీఆర్ ఒప్పుకొన్నారు. శాసన సభను సీఎం రేవంత్‌రెడ్డి తప్పుదోవ పట్టించారు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు 34,720 క్యూసెక్కులు పోతున్నాయని మంత్రి ఉత్తమ్ అన్నారు. పాలమూరు రంగారెడ్డికి 4 అనుమతులే వచ్చాయని అసెంబ్లీలో చెప్పారు. పాలమూరు ప్రాజెక్టుకు 2 టీఎంసీల

మిగతా 2లో..

## నీటిపారుదలపై వాళ్లకు అవగాహన లేదు: కేటీఆర్



- నదీజలాలపై కాంగ్రెస్ ద్రోహాల పరంపర కొనసాగుతోంది
- అజ్ఞానాన్ని కప్పిపుచ్చుకునేందుకే సీఎం దుర్భాషలాడుతున్నారు
- వికృతమైన మాటలతో కేసీఆర్ స్థాయిని తగ్గించలేరు : కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): కేసీఆర్, హరీశ్ రావును ఉరి తీయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటున్నారు.. అలా అయితే కాంగ్రెస్ పార్టీని ఎన్ని సార్లు, ఎన్ని రకాలుగా ఉరి తీయాల్సి వస్తుందోనని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. హామీ ఇచ్చి.. మాట తప్పినందుకు

మిగతా 2లో..

# బీఆర్‌ఎస్ అసెంబ్లీ బాయ్‌కాట్ సరికాదు

- ఒక్కమాటకే సభను బహిష్కరిస్తారా?
- ఆ తర్వాతైనా వచ్చి చర్చల్లో పాల్గొని ఉండాల్సింది
- బిల్లులపై చర్చ జరుగుతుంటే ప్రతిపక్షం గైర్హాజరీ సరికాదు
- హరీశ్ తీరుపై కవిత ఆగ్రహం
- బయట సభలు పెడుతూ.. చట్టసభల్లో మాట్లాడే అవకాశం వదులుకోవడం సరికాదని వ్యాఖ్య




సూర్యాపేట(జనంసాక్షి): అసెంబ్లీలో ప్రతిపక్షం లేకుండా కృష్ణానీటిపై ప్రభుత్వం అబద్ధాలు చెప్పిందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. సూర్యాపేటలో ఆమె విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్‌ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు."వ్యక్తిగతంగా హరీశ్ రావును ఒక్క మాట అన్నందుకు అసెంబ్లీని బాయ్‌కాట్ చేస్తారా? ఆ అంశంపై వాకౌట్ చేస్తే తరువాత సభకు రావచ్చు కదా.. మిగతా బిల్లులపై చర్చ జరుగుతుంటే ప్రతిపక్షం ఉండొద్దా..? సభ నుంచి వాకౌట్ చేయాలనే నిర్ణయం హరీశ్ రావుదేనా? బీఆర్‌ఎస్ పార్టీలో హరీశ్ ఓ గుంపును తయారు చేస్తున్నారు. బాయ్‌కాట్ నిర్ణయం అధిష్ఠానానిదే అయితే.. అది మంచిది కాదు. బయట సభలు పెడుతూ.. చట్టసభల్లో మాట్లాడే అవకాశం వదులుకోవడం కరెక్ట్ కాదు. కృష్ణా పంపకాల్లో హక్కులు తగ్గించి హరీశ్ సంతకం ఎందుకు

మిగతా 2లో..

నార్త్ కొరియా మిస్సైల్స్ ప్రయోగం

## జపాన్‌లో టెన్షన్.. టెన్షన్..



ప్యాంగ్యాంగ్(జనంసాక్షి): ప్రస్తుతం అంతర్జాతీయంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఉత్తరకొరియా జపాన్ భూభాగంలో బాలిస్టిక్ మిసైల్స్‌ను ప్రయోగించింది. దీంతో ఒక్కసారిగా జపాన్ అప్రమత్తమైంది.

మిగతా 2లో..

వెనెజువెలాలో అమెరికా దాడులపై

# వెల్లువెత్తుతున్న నిరసనలు




తీరు మార్చుకోకపోతే మీకూ

## వెనెజువెలా గతే..

- ప్రత్యర్థి దేశాలకు ట్రంప్ వార్నింగ్
- మదురో అరెస్టుకు వ్యూహం ఆగస్టు నుంచే
- చిన్న బృందాలుగా సీఐఏ గూఢచారులు.. డ్రోన్లతో రెక్కీలు..
- డిసెంబర్‌లో ట్రంప్ నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో ఆపరేషన్ మొదలు
- మదురోకు అనుమానం రాకుండానే పనిపూర్తిచేసిన అమెరికా
- వెనెజువెలాలో పరిస్థితులు నిశితంగా పరిశీలిస్తున్నాం:భారత విదేశాంగ శాఖ

2లో..



- అమెరికా చర్య సైనిక దురాక్రమణే..
- ఖండించిన చైనా, క్యూబా, ఇరాన్
- మధ్యవర్తిత్వానికి సిద్ధమన్న ఈయూ దేశాలు

వాషింగ్టన్(జనంసాక్షి): వెనెజువెలాపై అమెరికా దాడుల మీద మిశ్రమ స్పందన వ్యక్తమైంది. రష్యా, చైనా, క్యూబా, ఇరాన్ వంటి దేశాలు ఖండించగా.. అర్జెంటీనా మద్దతు తెలిపింది. మధ్యవర్తిత్వం వహిస్తామని స్పెయిన్ ముందుకొచ్చింది. 'వెనెజువెలాపై అమెరికా వైమానిక దాడులు సైనిక దురాక్రమణ కిందకే వస్తాయి. విధ్వంస చర్యలకు తావులేకుండా.. విదేశీ సైనిక జోక్యం లేని విధంగా వెనెజువెలా తన సొంత భవితను నిర్ణయించుకునే హక్కుండాలి. పరిస్థితి మరింత దిగజారకుండా సంప్రదింపుల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలి. వెనెజువెలా ప్రజలకు, ప్రభుత్వానికి మా మద్దతు ఉంటుంది. ఈ విషయమై ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండు చేస్తున్నాం' అని రష్యా విదేశాంగశాఖ స్పష్టం చేసింది.అంతర్జాతీయ చట్టాలను అమెరికా

మిగతా 2లో..



వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా

## డెల్సీ రోడ్రిగ్స్

నియమించిన ఆ దేశ సుప్రీం కోర్టు

## గుడ్‌నైట్.. హ్యాపీ న్యూ ఇయర్..

యూఎస్ అధికారులతో మదురో వ్యాఖ్యలు

## వెనెజువెలాలో పరిస్థితులు దయనీయం

కరెంటు లేదు.. ఆహారం, ఫోన్ల ఛార్జింగ్ కోసం బారులు



వివరాలు 2వ పేజీలో..



# మహాజాతరకు ముందే పోటెత్తిన మేడారం

వనజాతర సమీపించేకొద్దీ వనదేవతలు దర్శించుకునేందుకు పెరుగుతున్న జనం

సెలవు దినం కావడంతో భారీగా తరలివచ్చిన భక్త జనం


తాడ్వాయి(జనంసాక్షి): ములుగు జిల్లాలోని మేడారం మహా జాతర సమీపించేకొద్దీ వనదేవతలు సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజును దర్శించుకొనేందుకు వచ్చే భక్తుల సంఖ్య భారీగా పెరుగుతోంది. ఆదివారం సెలవు దినం కావడంతో రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా వేలాదిగా తరలిరావడంతో మినీ జాతరను తలపించింది. కుటుంబ సభ్యుల సమేతంగా వచ్చినవారు ముందుగా జంపన్న వాగులో స్నానాలు చేసి, అక్కడే

మిగతా 2లో..

ఒలింపిక్స్-2036 భారత్ పూర్తిస్థాయిలో

# సన్నద్ధమవుతోంది

- గత పదేళ్లలో అంతర్జాతీయ క్రీడలకు దేశం వేదికగా నిలిచింది:ప్రధాని మోదీ
- 2030లో జరిగే కామన్వెల్త్ గేమ్స్ కూడా విజయవంతంగా నిర్వహిస్తామని వెల్లడి



వారణాసి(జనంసాక్షి): ఒలింపిక్స్-2036 క్రీడలను నిర్వహించేందుకు భారత్ పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. గత పదేళ్లలో అంతర్జాతీయ క్రీడలకు భారత్ వేదికగా నిలిచిందన్నారు. వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీల ప్రారంభోత్సవంలో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. గత దశాబ్ద కాలంలో భారత్‌లో 20కిపైగా అంతర్జాతీయ క్రీడా పోటీలు నిర్వహించామని గుర్తుచేశారు. అండర్ – 17 ఫిఫా వరల్డ్‌కప్, హాకీ వరల్డ్ కప్, చెస్ టోర్నమెంట్ వంటి అంతర్జాతీయ ఈవెంట్లకు భారత్ విజయవంతంగా ఆతిథ్యం ఇచ్చిందన్నారు. 2030లో జరిగే కామన్వెల్త్ గేమ్స్ కూడా భారత్‌లోనే జరగనున్నాయని తెలిపారు. 2036లో ఒలింపిక్ క్రీడల కోసం భారత్ పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోందని చెప్పారు. భారత్ అభివృద్ధి వృత్తాంతాన్ని ప్రధాని మోదీ వాలీబాల్ ఆటతో పోల్చారు. ఏ విజయమైనా ఒక్కరి వల్ల సాధ్యం కాదనే విషయాన్ని ఈ క్రీడ తెలియజేస్తుందని, మన సమన్వయం, విశ్వాసం, జట్ల సంసిద్ధతపైనే మన విజయం ఆధారపడి ఉంటుందన్నారు. ఇందులో ప్రతి ఒక్కరి పాత్ర, బాధ్యత ఉంటుందని,

మిగతా 2లో..



అస్సాం స్క్రీనింగ్ కమిటీ ఛైర్మన్‌గా

## ప్రియాంక

కాంగ్రెస్ అధిష్టానం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ(జనంసాక్షి):కాంగ్రెస్ అగ్రనాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీకి ఆ పార్టీ కీలక బాధ్యతలు అప్పగించింది. ఈ ఏడాది అస్సాంలో ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అక్కడ స్క్రీనింగ్ కమిటీ ఛైర్మన్‌గా ఆమెను నియమించింది ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రియాంక కమిటీలో లోక్‌సభ ఎంపీలు ఇమ్రాన్ మసూద్, సప్తగిరి శంకర్ ఉలకతో పాటు సిరివెల్ల ప్రసాద్‌ను సభ్యులుగా

మిగతా 2లో..

## 20 ఏళ్ల తర్వాత శివసేన భవన్‌లోకి..

రాజ్ ఠాక్రే భావోద్వేగం

ముంబై(జనంసాక్షి):సుదీర్ఘకాలం దూరంగా ఉన్న శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ ఠాక్రే మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన (ఎంఎన్‌ఎస్) అధ్యక్షుడు రాజ్ ఠాక్రేలు ఇటీవల చేతులు కలిపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో దాదాపు 20ఏళ్ల తర్వాత శివసేన భవన్‌లో రాజ్ ఠాక్రే అడుగుపెట్టారు. ఒకప్పుడు సొంతిల్లులా భావించిన పార్టీ కార్యాలయంలోకి తిరిగి రావడం ఎంతో భావోద్వేగంగా ఉందన్నారు."ఇక్కడకు రావడం ఎలా అనిపించింది అని ప్రతి ఒక్కరూ అడుగుతున్నారు. 20 ఏళ్ల తర్వాత నాకు జైలు నుంచి బయటకు వచ్చినట్లు అనిపిస్తోంది. శివసేనా భవన్‌తో ఎన్నో మధుర

మిగతా 9లో..



## గుడ్‌నైట్.. హ్యాపీ న్యూ ఇయర్..

**యూఎస్ అధికారులతో మదురో వ్యాఖ్యలు**

**వాషింగ్టన్(జనంసాక్షి):**వెనెజువెలా అధ్యక్షుడు నికొలస్ మదురోను అమెరికా సైన్యం బంధించి యూఎస్‌కు తరలించిన సంగతి తెలిసిందే న్యూయార్క్ నగరంలోని డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కేంద్రానికి మదురోను తరలించారు. మదురో చేతులకు సంకెళ్లు వేసి ఉన్న ఫొటోలతో పాటు వీడియోలు తాజాగా బయటకు వచ్చాయి. మదురోను డీఈఏకు తరలిస్తున్నట్లుగా అందులో ఉంది. ఈ క్రమంలో తనతో ఉన్న యూఎస్ అధికారులతో మదురో మాట్లాడారు. వారికి గుడ్‌నైట్ చెప్పారు. దీంతో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు కూడా తెలియజేశారు దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది.

## వెనెజువెలాలో పరిస్థితులు దయనీయం

**కరెంటు లేదు.. ఆహారం, ఫోన్ల ఛార్జింగ్ కోసం బారులు**

**కరాకస్(జనంసాక్షి):**ఎలాంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా.. వెనెజువెలాపై అమెరికా ఒక్కసారిగా మెరుపుదాడులకు పాల్పడింది ఈ దాడులతో ఆ దేశ ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. వైమానిక దాడుల్లో కీలకమైన మౌలిక సదుపాయాలు, విద్యుత్ గ్రిడ్‌లు దెబ్బతినడంతో కారకాస్‌లోని అనేక ప్రాంతాల్లో కరెంట్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సూపర్ మార్కెట్లు మూతపడటంతో.. చిన్న దుకాణాల వద్ద ప్రజలు ఆహారం కోసం గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి తలెత్తింది. కారకాస్‌లోని భారతీయుడు సునీల్ మల్హోత్రా మీడియాతో మాట్లాడుతూ అక్కడి పరిస్థితులను వివరించారు 'భారీ నష్టం జరిగింది. కారకాస్‌లోని విమానాశ్రయంపై కూడా అమెరికా దాడి చేసింది. నగరానికి 100 కి.మీల దూరంలో ఓ వైమానిక స్థావరం ఉంది. దేశంలోనే అతిపెద్దది. అది కూడా దెబ్బతింది. ఫోర్ట్‌ట్యూనా మిలిటరీ స్థావరం వద్ద ఎక్కువ నష్టం జరిగింది. దాడి అనంతరం అన్ని సూపర్ మార్కెట్లు మూసేశారు. చిన్న దుకాణాలు మాత్రమే తెరిచి ఉన్నాయి. వాటి ముందు పొడవైన క్యూలు కన్పిస్తున్నాయి. ప్రతి చోటా 500- 600 మంది బారులు తీరారు. ఫార్మసీల వద్ద చాలా పెద్ద క్యూలు కన్పిస్తున్నాయి' అని పేర్కొన్నారు. ప్రజా రవాణా సేవలు కూడా నిలిచిపోయాయని ఆయన పేర్కొన్నారు. భయంతో కొన్ని ప్రాంతాల్లో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు కూడా రావడం లేదన్నారు. కరెంటు లేకపోవడంతో ఫోన్ల ఛార్జింగ్‌కు కూడా ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. రోడ్లపై ఉన్న కొన్ని విద్యుత్ దీపాల వద్ద కరెంటు ఉండటంతో.. దాని నుంచి ప్రజలు ఫోన్‌లకు ఛార్జింగ్ పెట్టుకుంటున్నారని వెల్లడించారు. తన ఫోన్‌ను ఛార్జ్ చేసుకోవడం కోసం చాలా దూరం నడిచి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందని మల్హోత్రా తెలిపారు. కరెంటు సమస్య ఎప్పుడు తీరుతుందనే దానిపై స్థానిక యంత్రాంగం నుంచి స్పష్టమైన ప్రకటన ఏదీ రాలేదన్నారు. ఇక, కారకాస్‌లో భారతీయుల సంఖ్య చాలా తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఆ దేశంలో నివసిస్తున్న భారతీయుల కోసం అక్కడి భారత రాయబార కార్యాలయం ఓ వాట్సప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసింది. దాని నుంచి ముఖ్యమైన సూచనలు చేస్తోంది.

## కృష్ణా జలాలపై త్వరలో అన్ని విషయాలు మాట్లాడతా



వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించారు. హైదరాబాద్‌కు వచ్చిన ప్రతి సందర్భంలోనూ స్వాగతం పలికి, తెలుగుదేశం పార్టీకి విధేయుడుగా పనిచేసిన వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. అయన చివరి శ్వాస వరకు పార్టీ కోసం పనిచేశారని కొనియాడారు. సమైక్య రాష్ట్రంలో వికలాంగుల కమిటీ చైర్మన్ గా సేవలందించడం అభినందనీయమన్నారు. సాయిబాబా కుటుంబం చాలా సమస్యల్లో ఉన్నట్లు తెలిసిందని, ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు. సాయిబాబా ఇంటి నుంచి తిరిగి వెళ్తుండగా.. తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల వివాదంపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు చంద్రబాబు స్పందించారు. త్వరలోనే అన్ని విషయాలు చెబుతానని పేర్కొన్నారు.

## సీమ ప్రయోజనాలాపై రాజీపడబోం

**- సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన ఏపీ ప్రభుత్వం**

**అమరావతి(జనంసాక్షి):** రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు నిలిపివేయించానన్న సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను ఏపీ ప్రభుత్వం ఖండించింది. తెలంగాణ ప్రయోజనాల కోసం పనులు నిలిపివేశారన్న రేవంత్ వ్యాఖ్యలను తప్పుపట్టింది. రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అసంబద్ధమని పేర్కొంది. చంద్రబాబు కేంద్రంగా తెలంగాణలో అధికార, విపక్షాలు రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపించింది.

## అస్సాం స్క్రీనింగ్ కమిటీ ఛైర్మన్‌గా ప్రియాంక

నియమించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖరారు, ఎన్నికల ముందు జరగాల్సిన అంతర్గత సంప్రదింపులు వంటివి ఈ కమిటీ నిర్వహించనుంది. ఇక, పశ్చిమ బెంగాల్, కేరళ. తమిళనాడు పుదుచ్చేరిలకు కూడా స్క్రీనింగ్ కమిటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

## ఉగ్ర డాక్టర్లకు ఆదేశాలు పాక్ నుంచే..

ఈ సందేశాలను అందిపుచ్చుకునేందుకు డ్యూయల్ ఫోన్ ప్రొటోకాల్ పద్ధతిని అనుసరించినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. నిందితులు రెండుమూడు మొబైల్ హ్యాండ్‌సెట్లను వాడారని, ఒకదాన్ని రోజువారీ పనులకోసం ఉపయోగిస్తే.. మిగతా వాటిని వాట్సాప్ కోసం ప్రత్యేకంగా ఒకటి, టెలిగ్రామ్ కోసం మరోటి వినియోగించినట్లు తేల్చారు. ఈ తరహా ఫోన్లను దర్యాప్తు అధికారులు 'టెర్రర్ ఫోన్'లుగా అభివర్ణిస్తున్నారు.

ఏమిటా కోడ్స్?

ఈ కేసులో నిందితుల మొబైల్ ఫోన్లను విశ్లేషించిన ఫోరెన్సిక్ నిపుణులు, దర్యాప్తు అధికారులు పాకిస్థాన్ నుంచి వచ్చిన కోడ్‌లను గుర్తించారు. వాటిల్లో 'ఉకాసా', 'ఫైజాన్', 'హామ్జీ' అనే కోడ్‌లు ఎక్కువగా ఉన్నట్లు నిగ్గుతేలింది. ఆ కోడ్‌లను డీకోడ్ చేస్తున్నారు. మరోవైపు నిందితులు ఘోస్ట్ సిమ్ కార్డులను ఎలా పొందగలిగారనేదానిపై జమ్మూకశ్మీర్ పోలీసులు కీలక ఆధారాలు సేకరించారు. ఇందుకు సంబంధించిన ఓ రాకెట్ గుట్టును రట్టు చేశారు. ఉగ్ర డాక్టర్లకు పాకిస్థాన్ లేదా పీవోకేకు చెందిన మాడ్యూల్స్ ప్రత్యేక శిక్షణనిచ్చినట్లు అనుమానిస్తున్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు..

**హైదరాబాద్(జనంసాక్షి):** ఫోన్ ట్యాపింగ్ కేసులో హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ నవీన్‌రావుకు సిట్ నోటీసులు ఇచ్చింది. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్ పీఎస్‌లో నవీన్‌రావు సిట్ విచారణకు హాజరయ్యారు.

# వెనెజువెలా దాడులపై వెల్లువెత్తుతున్న నిరసనలు

ఉల్లంఘించిందని చైనా స్పష్టం చేసింది. ఆ దేశం జరిపిన వైమానిక దాడులను ఖండించింది. ఈ ఘటనతోగ్ర్భాంతి చెందామని చైనా విదేశాంగశాఖ వ్యాఖ్యానించింది. వెనెజువెలాతో తమకు వ్యూహాత్మక భాగస్వామ్యం ఉందని స్పష్టం చేసింది. గత రెండు దశాబ్దాలుగా వెనెజువెలాకు అతి పెద్ద చమురు కొనుగోలుదారుగా చైనా ఉంది. వెనెజువెలాపై దాడులమీద అంతర్జాతీయ సమాజం స్పందించాలని అమెరికా వ్యతిరేకి, వెనెజువెలాకు చిరకాల మిత్రుడిగా భావిస్తున్న క్యూబా డిమాండు చేసింది. ఇది నేరపూరిత దాడి అని ఆ దేశాధ్యక్షుడు మిగెల్ డియాజ్-కానెల్ బెర్ముడెజ్ స్పష్టం చేశారు. తమ ప్రాంతంలో శాంతిని అమెరికా దారుణంగా భగ్నం చేసిందని ఆరోపించారు. అమెరికా దాడులను అర్జెంటీనా ప్రశంసించింది. 'లాంగ్ లివ్ ఫ్రీడం' అని ఆ దేశాధ్యక్షుడు జేవియర్ మిలే వ్యాఖ్యానించారు. వెనెజువెలాపై దాడులమీద స్పందించేందుకు ఆ దేశ ప్రతిపక్ష నేత మరియా కొరీనా మచాడో అధికార ప్రతినిధి నిరాకరించారు. వెనెజువెలాకు శాంతియుత, ప్రజాస్వామ్యయుత, సమ్మిళిత పరిష్కారాన్ని కోరుకుంటున్నామని ఐరోపా కూటమి అధ్యక్షులు ఆంటోనియో కోస్టా పేర్కొన్నారు. ప్రజాస్వామిక మార్పు కోసం వెనెజువెలా ప్రజల వెంట నిలుస్తామని



ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండర్ లెయెన్ పేర్కొన్నారు. 'వెనెజువెలాపై అమెరికా జరిపిన ఆపరేషన్‌తో బ్రిటన్‌కు సంబంధం లేదు. ఈ విషయంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నుంచి మరిన్ని వివరాలు తెలుసుకుంటాం. అంతర్జాతీయ చట్టాలను సమర్థించాలని నేను విశ్వసిస్తాను. శరవేగంగా మారుతున్న పరిస్థితుల్లో ముందు వాస్తవాలను తెలుసుకుందాం' అని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ వ్యాఖ్యానించారు. 'ఉద్రిక్తతలను తగ్గించాలని, బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిస్తున్నాం. అంతర్జాతీయ చట్టాలను, ఐరాస చార్టర్‌ను గౌరవించాలి' అని స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్ స్పష్టం చేశారు. 'వెనెజువెలా సరిహద్దుల్లో సైన్యాన్ని మోహరిస్తున్నాం. ఓఏఎస్ (ఆర్గనైజేషన్ ఆఫ్ అమెరికన్ స్టేట్స్), ఐక్యరాజ్య సమితిని వెంటనే సమావేశం కావాలని కోరుతున్నాం' అని కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో పేర్కొన్నారు. 'వెనెజువెలాపై జరిగిన దాడి కలవరపెడుతోంది. దీన్ని మేం ఖండిస్తున్నాం' అని చిలీ అధ్యక్షుడు గాబ్రియల్ బోరిక్ తెలిపారు. 'నియంతృత్వం, అణచివేత, మానవ హక్కుల ఉల్లంఘనలు లేని స్వేచ్ఛగా జీవించే దేశాల హక్కును ఉక్రెయిన్ సమర్థిస్తుంది. కానీ మదురో పాలన అన్ని విధాలుగా అటువంటి సూత్రాలన్నింటినీ ఉల్లంఘించింది. మదురో ఎన్నికల రిగ్గింగ్, నిరసనకారులపై హింసకు పాల్పడ్డారు. అందుకే మదురో ప్రభుత్వ చట్టబద్ధతను మేము గుర్తించలేదు. వెనెజువెలా ప్రజలకు సాధారణ జీవితం, భద్రత, శ్రేయస్సు, గౌరవం పొందే అవకాశం ఉండాలి' అని ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆంద్రి సిబిహా పేర్కొన్నారు. వెనెజువెలాపై అమెరికా దాడులను భారతదేశంలో సీపీఎం, సీపీఐ, సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ ఖండించాయి. వెంటనే దాడులను ఆపాలని, కరీబియన్ సముద్ర జలాల నుంచి బలగాలను ఉపసంహరించాలని సీపీఎం ఒక ప్రకటనలో డిమాండు చేసింది. వెనెజువెలా ప్రభుత్వానికి, ప్రజలకు అండగా నిలుస్తామని సీపీఐ ప్రకటించింది.

## వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా డెల్సీ రోడ్రిగ్స్

**నియమించిన ఆ దేశ సుప్రీం కోర్టు**

**కరాకస్(జనంసాక్షి):**

వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా ప్రస్తుత ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్‌ను నియమిస్తున్నట్లు ఆ దేశ సుప్రీం కోర్టు ప్రకటించింది. వెనెజువెలా రాజధాని కారకాస్‌పై మెరుపుదాడి చేసి.. ఆ దేశాధ్యక్షుడు నికొలస్ మదురో, ఆయన భార్యను అమెరికా సైన్యం బంధించి తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. దీంతో ప్రభుత్వ పరిపాలనా కొనసాగింపు, దేశ రక్షణను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సుప్రీం కోర్టు వెల్లడించింది. లిగా సోషలిస్ట్ పార్టీ వ్యవస్థాపకుడు, వామపక్ష గెరిల్లా నాయకుడు జార్జ్ ఆంటోనియో కుమార్తె అయిన డెల్సీ రోడ్రిగ్స్(ఆవశ్రీఇఎ ఖీనీటతీతిణబీవళి) 1969లో వెనెజువెలా రాజధాని కారకాస్‌లో జన్మించారు. మదురో ప్రభుత్వంలో ఆమె కమ్యూనికేషన్, విదేశాంగ మంత్రిగా విధులు నిర్వర్తించారు. 2018లో ఉపాధ్యక్షురాలిగా నియమితులయ్యారు. ఉపాధ్యక్షురాలి స్థానంతో పాటు ఆర్థిక, చమురు మంత్రిత్వ శాఖల మంత్రిగా కొనసాగారు. వెనెజువెలాలోని చమురు కోసం ట్రంప్ సుంకాలు విధించిన వేళ..దేశాన్ని ద్రవ్యోల్బణం నుంచి బయటపడేయడంలో ఆమె కీలకపాత్ర పోషించారు. మదురోకు విశ్వసనీయురాలిగా పేరు తెచ్చుకున్నారు. వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా ఎన్నికైన 56 ఏళ్ల డెల్సీ రోడ్రిగ్స్‌కు అమెరికా అధ్యక్షుడు సైతం మద్దతిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ట్రంప్ వెనెజువెలాను మళ్లీ గొప్పగా మార్చడానికి ఏమి అవసరమని తాము భావిస్తున్నామో.. ఆ పనులను చేయడానికి డెల్సీ రోడ్రిగ్స్ సానుకూలంగా ఉన్నట్లు పేర్కొన్నారు. సరైన పరివర్తన సాధించే వరకు వెనెజువెలా అమెరికా పిడికిటే ఉంటుందని స్పష్టం చేశారు.

## తీరు మార్చుకోకపోతే మీకు వెనెజువెలా గతే..

**వాషింగ్టన్(జనంసాక్షి):**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాలతో వెనెజువెలాపై యూఎస్ మిలిటరీ చేపట్టిన సైనిక చర్యపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. వెనెజువెలాలోని ప్రస్తుత పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపింది. ఆ దేశంలోని భారతీయులతో వెనెజువెలాలోని భారత రాయబార కార్యాలయం సంప్రదింపులు జరుపుతోందని.. వారికి కావాల్సిన సహాయం అందిస్తోందని పేర్కొంది. భారత పౌరులు కారకాస్‌లోని రాయబార కార్యాలయంతో నిరంతరం కాంటాక్ట్‌లో ఉండాలని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ సూచించారు. వెనెజువెలా ప్రజల శ్రేయస్సు, భద్రత విషయంలో భారత్ మద్దతు కొనసాగుతోందని హామీ ఇచ్చారు. వెనెజువెలా అధ్యక్షుడు నికొలస్ మదురోను అమెరికా సైన్యం బంధించిన అనంతరం ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లాటిన్ అమెరికాలోని ప్రత్యర్థి దేశాలను హెచ్చరించారు. మెక్సికో, క్యూబా, కొలంబియా సైతం మాదకద్రవ్యాలను తయారు చేస్తూ.. అక్రమంగా అమెరికాలోకి సరఫరా చేస్తున్నాయని ఆరోపించారు. అనేక ముఠాలకు కూడా ఈ దేశాలు ఆశ్రయమిస్తున్నాయన్నారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే తర్వాత వెనెజువెలా పరిస్థితే ఎదుర్కోవాల్సి వస్తుందని బెదిరించారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఆయా దేశాలలోని డ్రగ్స్ ఉత్పత్తి చేసే ప్రయోగశాలలపై దాడులు చేయడానికి కూడా వెనుకాడనని ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మాట్లాడుతూ.. ఇతర దేశాల నుంచి అమెరికాకు సరఫరా అవుతున్న డ్రగ్స్‌ను కట్టడి చేయడమే తమ అంతిమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ విషయంలో వెనెజువెలా తర్వాత క్యూబా, కొలంబియా వంటి దేశాలపైనా దృష్టి పెట్టే అవకాశం ఉందన్నారు. మరోవైపు వెనెజువెలా అధ్యక్షుడిని బంధించడాన్ని క్యూబా, కొలంబియా, మెక్సికో ఖండించాయి. ఆ దేశంపై యూఎస్ నిర్వహించిన దాడులు దురాక్రమణ కిందకే వస్తాయన్నాయి. ట్రంప్ చర్యలతో తాము కూడా అప్రమత్తమయ్యామని.. వెనెజువెలా సరిహద్దుల్లో సైన్యాన్ని మోహరిస్తున్నామని కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో పేర్కొన్నారు. ఈ విషయంపై ఓఏఎస్ (ఆర్గనైజేషన్ ఆఫ్ అమెరికన్ స్టేట్స్), ఐక్యరాజ్య సమితి వెంటనే సమావేశం కావాలని కోరారు.

మదురో అరెస్టుకు వ్యూహం ఆగస్టు నుంచే

అమెరికా స్పెషల్ కమాండోలు వెనెజువెలాలోని కారకాస్‌లో చేపట్టిన ఆపరేషన్ ఆధునిక సైనిక చరిత్రలో గుర్తుండిపోతుంది. దీనికోసం అగ్రదేశ వ్యూహకర్తలు చాలా నెలల ముందే ప్రణాళిక సిద్ధం చేసుకొన్నారు. కరేబియన్ సముద్రంలో మాటువేసి అదను చూసి దాడి చేసి నికోలస్ మదురోను అదుపులోకి తీసుకొన్నారు. ఆగస్టులోనే అమెరికాకు చెందిన సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (సీఐఏ)కి చెందిన గూఢచారుల చిన్న బృందం వెనెజువెలాలోకి ప్రవేశించింది. ఇది కారకాస్ చుట్టుపక్కల మదురో కదిలికలపై నిఘా వేసింది. మదురో కదలికలు బాగా తెలిసిన సన్నిహిత వ్యక్తి నుంచే సీఐఏ బృందం సమాచారం సేకరించింది. అదే సమయంలో ఓ స్టెల్త్ డ్రోన్ల దళం కూడా ఆ నగరంపై నిశ్శబ్దంగా సంచరిస్తూ.. మదురో తిరిగే ప్రదేశాలకు సంబంధించిన స్పష్టమైన మ్యాప్‌ను తయారు చేసింది.

### వెనెజువెలాలో పరిస్థితులు నిశితంగా పరిశీలిస్తున్నాం: భారత విదేశాంగ శాఖ



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాలతో వెనెజువెలాపై యూఎస్ మిలిటరీ చేపట్టిన సైనిక చర్యపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. వెనెజువెలాలోని ప్రస్తుత పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపింది. ఆ దేశంలోని భారతీయులతో వెనెజువెలాలోని భారత రాయబార కార్యాలయం సంప్రదింపులు జరుపుతోందని.. వారికి కావాల్సిన సహాయం అందిస్తోందని పేర్కొంది. భారత పౌరులు కారకాస్‌లోని రాయబార కార్యాలయంతో నిరంతరం కాంటాక్ట్‌లో ఉండాలని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ సూచించారు. వెనెజువెలా ప్రజల శ్రేయస్సు, భద్రత విషయంలో భారత్ మద్దతు కొనసాగుతోందని హామీ ఇచ్చారు.

## నార్త్ కొరియా మిసైల్స్ ప్రయోగం

అత్యవసరంగా సమవేశమై హెచ్చరికలు జారీ చేసింది. జపాన్ మీడియా కథనాల ప్రకారం.. జపాన్ సముద్ర తీరం నుండి 200 మైళ్ల దూరం వరకూ ఆ దేశానికి చెందిన జలాలుగానే పరిగణిస్తారు. తాజాగా ఉత్తర కొరియా ప్రయోగించిన రెండు బాలిస్టిక్ క్షిపణులు జపాన్ భూభాగంలో పడ్డాయని ఆ దేశ రక్షణ శాఖ మంత్రి కోయిజుమి తెలిపినట్లు ఆ దేశ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఆ క్షిపణులు దాదాపు 950 కిలోమీటర్ల పాటు ప్రయాణించాయని తెలిపాయి. అమెరికా, జపాన్ దేశాలకు సంబంధించిన కీలకమైన రక్షణ స్థావరాలతో పాటు దక్షిణ జపాన్‌లోని చాలా ప్రాంతాలను అవి చేరగలవని ఆయన తెలిపినట్లు నివేదికలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో జపాన్ హెచ్చరిక జారీ చేసినట్లు అక్కడి మీడియా కథనాలు తెలిపాయి. అయితే నార్త్ కొరియా ఇదివరకే జపాన్ మీదుగా తన బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. ఈ విషయంలో ఇది వరకే జపాన్ ఎన్నో సార్లు అభ్యంతరం వ్యక్తం చేసింది. కాగా అమెరికాకు చెందిన కీలకమైన సైనిక స్థావరాలు జపాన్‌లో ఉన్నాయి. యుఎస్, నార్త్‌కొరియాకు అస్సలు పొసగదు. దీంతో జపాన్‌తో కూడా ఆ దేశం దూరంగా ఉంటుంది. అయితే వెనిజులాపై అమెరికా దాడిని నార్త్ కొరియా తీవ్రంగా ఖండించింది. ఈదాడి అమెరికా క్రూరస్వభావాన్ని మరోసారి తేటతెల్లం చేసిందని అక్కడి ప్రభుత్వవర్గాలు వ్యాఖ్యానించాయి.

## మహాజాతరకు ముందే పోటెత్తిన మేడారం

జంపన్న, నాగులమ్మకు ముడుపులు కట్టారు. అనంతరం గద్దెల వద్దకు చేరుకొని దేవతలను దర్శించుకొని బంగారం (బెల్లం), పసుపు, కుం కుమ, సారె సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు జంపన్నవాగు, గద్దెల ప్రాంగణంలో ఉదయం నుంచి రాత్రి వరకు భక్తుల రద్దీ కొనసాగింది. జాతర ప్రధాన రహదారులన్నీ వాహనాలతో నిండిపోయాయి. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, ఎంపీ బలరాంనాయక్, అధికారులు కూడా దేవతల దర్శనం, పనుల పర్యవేక్షణకు రావడంతో కాన్వాయ్‌లతో కొంత ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి.

**ఒలింపిక్స్-2036 భారత్**

## పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోంది

వాటిని నెరవేర్చినప్పుడే మనం విజయం సాధిస్తామన్నారు. జనవరి 4 నుంచి 11 వరకు జరగనున్న ఈ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో దేశవ్యాప్తంగా 58 జట్లకు చెందిన వెయ్యికిపైగా క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ పోటీలతో వారణాసి నగరం జాతీయ స్థాయి క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికగా మారుతుందని వాలీబాల్ ఛాంపియన్‌షిప్ నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్‌వి అబద్ధాలు

నుంచి ఒక టీఎంసీకి తగ్గించిందని అబద్ధం చెప్పారు. పాలమూరుకు కాంగ్రెస్, తెదేపా చేసిన ద్రోహాలను రేవంత్‌రెడ్డి కొనసాగిస్తున్నారు. ఏపీలో కలవకముందు తెలంగాణలో 16.03 లక్షల ఆయకట్టు ఉంది. ప్రస్తుతం తెలంగాణలో 48.74 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది" అని హరీశ్ రావు అన్నారు.

నల్లగొండ ఫ్లోరైడ్‌కు, పాలమూరు వలసలకు కారణమే కాంగ్రెస్ : హరీశ్‌రావు



కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభను నడుపుతున్న తీరుపై, శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవర్తనపై బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పీపీటీ ద్వారా చెప్పినవన్నీ అబ్ధాలే అని చెప్పారు. నాడు తెలంగాణ ప్రాంతాన్ని ఆంధ్రాతో కలిపి మరణశాసనం రాసిందే కాంగ్రెస్ పార్టీ అని మండిపడ్డారు. హరీశ్‌రావు ఇంకా మాట్లాడుతూ.. '1956కు ముందు హైదరాబాద్ రాష్ట్రంగా తెలంగాణ ప్రాంతం ఉండేది. ఆనాడు ఈ ప్రాంతాన్ని ఆంధ్రప్రదేశ్‌తో కలిపిందే కాంగ్రెస్ పార్టీ. తెలంగాణను సొంత రాష్ట్రంగా ఉంచాలని ఫజల్ అలీ కమిషన్ స్పష్టంగా చెప్పినా తెలంగాణను ఏపీలో కలిపి మరణశాసనం రాసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. తెలంగాణ తొలిదశ ఉద్యమ సమయంలో 1969లో సిటీ కాలేజీలో 369 మంది విద్యార్థులను కాల్చిచంపిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. మలిదశ ఉద్యమ సమయంలో ఇచ్చిన తెలంగాణను వెనక్కి తీసుకుని వందలాది మంది యువకులను పొట్టన పెట్టుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ' అని ఆగ్రహం వ్యక్తంచేశారు. 'నాడు ఫజల్ అలీ కమిషన్ తెలంగాణ ప్రాంతాన్ని ఆంధ్రప్రదేశ్‌తో కలుపవద్దని స్పష్టంగా చెప్పింది. ఒకవేళ కలిపితే 174 టీఎంసీల నీటి వినియోగం లక్ష్యంగా అప్పర్ కృష్ణ, తుంగభద్ర ఎడమ కాలువ, బీమా వంటి ప్రాజెక్టులను రద్దు చేయవద్దని, కొనసాగించాలని స్పష్టంచేసింది. అయినా నాడు ఆ ప్రాజెక్టులను రద్దుచేసి పాలమూరు జిల్లాను వలసల జిల్లాగా మార్చింది ఈ కాంగ్రెస్ పార్టీ. పాలమూరు వలసలకు కారణమే కాంగ్రెస్ పార్టీ. హైదరాబాద్ సొంత రాష్ట్రంగా ఉంటే ఆ ప్రాజెక్టులు పూర్తయ్యేవి. నల్లగొండ ఫ్లోరైడ్ బాధలు, పాలమూరు వలసల బాధలు తప్పేవి' అని అన్నారు.

## నీటిపారుదలపై వాళ్లకు అవగాహన లేదు

రాహుల్ గాంధీని అశోక్ నగర్, వరంగల్‌లో ఉరి తీయాలని.. హామీలు ఎగ్గొట్టినందుకు కాంగ్రెస్ నాయకత్వాన్ని 420 సార్లు ఉరి తీయాలని ఘాటుగా వ్యాఖ్యానించారు. నదీజలాలపై కాంగ్రెస్ ద్రోహాల పరంపర కొనసాగుతోందని, అసెంబ్లీలో సభా నాయకుడి వ్యవహారం చూస్తే వినాశకాలే విపరీత బుద్ధి అనే సామెత గుర్తుకు వస్తోందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ సాధించి, ఆకలి బాధలు మాయం చేసి, రాష్ట్రాన్ని అన్నపూర్ణగా నిలిపిన మహా నాయకుడు కేసీఆర్‌ను ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బేసిన్లు తెలియని అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. చెక్ డ్యామ్‌లను పేల్చే చెత్త ప్రభుత్వాన్ని దేశంలో ఎక్కడా చూడలేదన్నారు. అందరి హక్కులు కాపాడాల్సిన సభాపతి... సీఎం పరుష పదాలు మాట్లాడినా చూస్తూ కూర్చోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి తెలంగాణ కోసం ప్రాణాలు ఇస్తానని చెబుతున్నారు.. ఉద్యమకారులపై తుపాకీ తీసుకెళ్లిన వైనాన్ని ఎవరూ మరిచిపోలేరని అన్నారు. **కాగా** సర్వ భ్రష్ట ప్రభుత్వానికి నాయకుడు సీఎం రేవంత్‌రెడ్డి అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. "శాసనసభలో సీఎం మాట్లాడే భాష సరిగా లేదు. అజ్ఞానాన్ని కప్పిపుచ్చుకునేందుకే తిడుతున్నారు. వికృతమైన మాటలతో కేసీఆర్ స్థాయిని తగ్గించలేరు. ముఖ్యమంత్రికి నీటిపారుదల రంగంపై కనీస అవగాహన లేదు. దోచుకోవడం, దాచుకోవడం తప్పా ఏమీ తెలియదు. తెలంగాణ కోసం రేవంత్‌రెడ్డి ప్రాణాలు ఇస్తానంటున్నారు. ఇప్పటివరకు తీసిన ప్రాణాలు చాలు" అని వ్యాఖ్యానించారు.

# బీఆర్ఎస్ అసెంబ్లీ బాయ్‌కాట్ సరికాదు

పెట్టారో చెప్పి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చేయాల్సింది. హరీశ్ ధనదాహం కోసమే జూరాల నుంచి శ్రీశైలానికి మార్పు చేశారు. హరీశ్ నిర్ణయాలతో సాగు నీటి ప్రాజెక్టులకు తీవ్రం నష్టం జరిగింది" అని కవిత విమర్శించారు. "కేసీఆర్ తప్పులు చేశారనే వాదన తప్ప కృష్ణానది నీటి వాటాపై చర్చ లేదు. ఆల్మట్టి ఎత్తు పెంచుకుంటే ఉత్తరం రాసి వదిలేశారు. కృష్ణాపై చిత్తశుద్ధి ఉంటే ఎందుకు సమగ్ర చర్చ జరపడం లేదు. తుంగభద్ర, కృష్ణా నీటిపై కర్ణాటకతో పేచీ ఉంటే.. రెండు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎందుకు పరిష్కరించడం లేదు? గత ప్రభుత్వంపై నిందలు వేస్తూ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి సీఎం రేవంత్ ప్రయత్నిస్తున్నారు. చిత్తశుద్ధి ఉంటే కర్ణాటక అప్పర్ భద్ర ప్రాజెక్టు జాతీయ హోదాను తొలగించాలని, ఆల్మట్టి ఎత్తు తగ్గించాలని తీర్మానం చేయాలి" అని కవిత వ్యాఖ్యానించారు.

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకే జనం బాట

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

హుజూర్ నగర్ (జనంసాక్షి): హుజూర్ నగర్ నియోజకవర్గంలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో మంత్రి వైఫల్యం కనిపిస్తుందని కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఆదివారం హుజూర్ నగర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పేరుకే 100 పడకల ఆసుపత్రి అయినా సరిపడా వైద్యులు, సిబ్బంది లేక సకాలంలో వైద్యం అందక రోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న పరిశ్రమల కాలుష్యాన్ని నియంత్రించడంలో ప్రభుత్వం ఎలాంటి నియంత్రణ చర్యలు చేపట్టకపోవడం శోచనీయమని మండిపడ్డారు. ప్రభుత్వం కృష్ణా జలాలను కాపాడి భవిష్యత్తు తరాలకు అందించాలన్నారు. 30,000 ఎకరాలకు నీరు అందించే మూసి నది గేట్లు ఊడిపోయిన పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. పులిచింతల ప్రాజెక్టు నిర్మాణ సమయంలో 13వేల ఎకరాల సున్నపుగా గని నిక్షేపాలున్న భూములను కోల్పోయిన ఈ ప్రాంత ప్రజలకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. తెలంగాణ సిద్ధించిన రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ ఇప్పటికీ అలాగే ఉండిపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రావడానికి ప్రధాన కారణమైన ఇందిరమ్మ ఇల్లు ప్రజలకు చేరువ కాలేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో హౌసింగ్ మంత్రిగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి, తెలంగాణ రాష్ట్రంలో ఇరిగేషన్ మంత్రిగా ఉన్నా కూడానేటి వరకు నియోజకవర్గ ప్రజలకు పూర్తిస్థాయిలో ఇళ్లను అందజేయలేదని విమర్శించారు. ఏ పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలు మాత్రం కమిషన్ల కోసం సిండికేట్ అవుతున్నారని ఆమె ఆరోపించారు. అలాగే ప్రభుత్వం ఇచ్చిన హామీలలో నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బావితరాల భవిష్యత్తు కోసం దీర్ఘకాలిక ఆలోచనలు చేయాలని హితవు పలికారు. తెలంగాణ జాగృతికి హుజూర్ నగర్ కి విడదీయరాని బంధం ఉందని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో హుజూర్ నగర్ అసెంబ్లీ సీటును కైవసం చేసుకుంటామని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. జిల్లాలో ప్రజలకు సుదీర్ఘకాలంగా నిలిచిపోయే పనులను చేయాలని ఆమె అన్నారు. 18 కోట్లతో నిర్మాణం చేపడుతున్న నూతన ఎడ్యుకేషన్ దేనికోసం కడుతున్నారని కమిషన్ల కోసమని ఆమె ఆరోపించారు. ఉన్న లిఫ్టులను మరమ్మతులు చేయకుండా వాటిని వినియోగంలోకి తేకుండా సగం లిఫ్టులు వృధాగా వదిలేశారని ఆమె అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జనం జాగృతి బాట కట్టడం జరిగిందని ఆ దిశగానే మా పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర నాయకుడు ఇస్మాయిల్, జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుకునూరి గోవర్ధన్, కేఎల్ఎన్ రావు, షరీఫ్, మస్తాన్, రహీమ, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిపై కుక్క దాడి!

- తీవ్ర గాయాల పాలైన చిన్నారి
- అమీనాబాద్ లో చోటుచేసుకున్న సంఘటన







**చెన్నారావుపేట, జనవరి 4 (జనం సాక్షి) :** చిన్నారి పై కుక్క దాడి చేసి కరిచిన సంఘటన మండలంలోని అమీనాబాద్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం... ఇదే అమీనాబాద్ గ్రామంలోని (కొత్తపల్లె)కు చెందిన సయ్యద్ కరీం చిన్న కూతురు యాకూబి ఆదివారం సెలవు దినం కావడంతో ఇంటి బయట ఆడుకుంటుంది. కుక్క ఒక్కసారిగా వచ్చి చిన్నారిపై దాడి చేసి కరిచింది. దీంతో ఆమె తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే చుట్టుపక్కల వారు గమనించి చికిత్స నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిన్నారి తలకు ఏడు కుట్లు పడ్డట్లు తెలిపారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చిన్నారి చికిత్స పొందుతోంది.

# రోబోటిక్ టెక్నాలతో సమస్యల గుర్తింపు..

- రెండేళ్ల ఎంసీసీ ఫిర్యాదులపై విశ్లేషణ
- రెండు నెలల్లో పాత పైపు లైన్ల మార్పు
- సమీక్ష సమావేశం నిర్వహించిన ఎండీ అశోక్ రెడ్డి




**హైదరాబాద్ (జనంసాక్షి) :** కలుషిత నీరు సరఫరాతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జలమండలి వాటర్ పొల్యూషన్ ఫ్రీ సిటీగా తీర్చి దిద్దడానికి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ను సిద్ధం చేసింది. కలుషిత నీరు ఫిర్యాదులను 'జీరో'కు తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఎండీ అశోక్ రెడ్డి సంబంధిత అధికారులతో శనివారం ఖైరతాబాద్ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. వివిధ కారణాలతో ప్రతినిత్యం కలుషిత నీరు ఫిర్యాదులు నమోదు అవుతాయని, వెంటనే అధికారులు స్పందించి.. ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. అయితే, ఎం సీ సీ కి అందే కలుషిత నీరు ఫిర్యాదులు ఏయే ప్రాంతాల నుంచి అధిక ఫిర్యాదులు వచ్చాయో, తరచూ నమోదవుతున్న ఫిర్యాదుల ప్రాంతాల వివరాలను సేకరించి సమస్య మూలాలను విశ్లేషించాలని అధికారులను ఆదేశించారు. అలాగే.. డివిజన్ వారీగా కాలం చెల్లిన పైపు లైన్ల వివరాలు, కలుషిత నీరు నమోదయ్యే ఫిర్యాదుల ఆధారంగా, ఒకటి కంటే ఎక్కువ సార్లు ఫిర్యాదులు అందే ప్రాంతాల్లో పైపు లైన్ల వివరాలను సేకరించాలని చెప్పారు. ఆ ప్రాంతాల్లో పైపు లైన్ల పటిష్టతను అంచనా వేసి మార్చడానికి ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. వీటితోపాటు, కాలం చెల్లిన పైపు లైన్ల స్థానంలో కొత్త పైపు లైన్ల నిర్మాణం చేయడానికి ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పనులు పూర్తి చేయడానికి సరైన కార్యాచరణ వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. రానున్న రెండు నెలల్లో పైప్ లైన్ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయడానికి సిద్ధం కావాలని అధికారులను కోరారు. దానికి సంబంచిన కొత్త పైప్ లైన్ నిర్మాణ పనుల అంచనాలు వెంటనే సమర్పించి ఆమోదం పొందాలని సూచించారు. ఇప్పటికే కలుషిత నీరు కనిపెట్టేందుకు.. జలమండలి ఇప్పటికే కలుషిత నీరు, లీకేజీలు అరికట్టడానికి జలమండలి రోబోటిక్ టెక్నాలజీతో పనిచేసే పొల్యూషన్స్ ఐడెంటిఫికేషన్ మెషిన్ అనే యంత్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిందని ఈ సందర్భంగా ఎండీ వివరించారు. దీన్ని పైప్ ఇన్ స్పెక్షన్ కెమెరా సిస్టం అని కూడా అంటారని దీని ద్వారా కలుషిత నీటి సరఫరా, లీకేజీలను త్వరగా గుర్తించి సమస్యలను పరిష్కరిస్తామని అని చెప్పారు.

## వెనెజులపై అమెరికా సాయుధ దురాక్రమణను ఖండిస్తూ

# విద్యానగర్‌లో నిరసన



**హైదరాబాద్ (జనంసాక్షి) :** వెనెజులపై అమెరికా సాయుధ ఖండిస్తూ దురాక్రమణ ను చేయడాన్ని ఖండిస్తూ సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చింది. అందులో భాగంగా విద్యానగర్ చౌరస్తాలో గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ నిరసన అనంతరం సి.పి.ఐ (ఎంఎల్) మాస్ లైన్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి ఎం.హన్మేష్ ,రాష్ట్ర సెక్రటేరి యట్ సభ్యులు గడ్డం సదానందం, పి.ఓ.డబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు స్వరూప, టీయూసీఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ప్రవీణ్, మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ప్రదీప్, పిడిఎస్‌యు రాష్ట్ర కార్య దర్శి అనిల్ ప్రసంగించారు. వక్తలు మాట్లాడుతూ నిన్న రాత్రి అమెరికా సామ్రాజవాదం వెనెజుల పై సాయుధ దాడి చేయడానికి ఖండిస్తున్నా మన్నారు. గత సంవత్సరం కాలంగా బెదిరిస్తూ అర్ధరాత్రి వెనెజుల పై సైనిక స్థావరాలపై , నివాస స్థావరాలపై దాడి చేసి ప్రజల్ని చంపడాన్ని దుర్మార్గ మన్నారు. దేశ అధ్యక్షుడైన నికోలాస్ మధురోను,అతని జీవిత సహచరి సిలియా ఫ్లోరస్ ను కిడ్నాప్ చేసి న్యూయార్క్ తరలించడాన్ని తీవ్రంగా ఖండించారు. అమెరికా ఇలా అనేక దేశాలపై దాడులు చేస్తూ, విధ్వంసం చేస్తూ దేశాలను స్వాధీన పరచుకుంటున్నది. ఆయా దేశాల ఖనిజాలను స్వాధీనం చేసుకుంటున్నది వెనిజులా డ్రగ్స్ సరఫరా చేస్తుందని అబద్ధాలు ఆడుతూ, కేసులు పెట్టి ,దాడులు చేస్తున్నది. వెనిజులలో ఉన్న ముడి చమురును ,సహజ వాయువు నూ, ముడి ఖనిజాలను, బంగారు నిల్వలను స్వాధీనం చేసుకునేందుకు ఈ కుట్ర పన్నిందన్నారు. గతంలో ఇరాక్, అఫ్గాన్, లిబియా, పాలస్తీనాలపై దాడులు చేసింద న్నారు. అమెరికా కిడ్నాప్ చేసిన మధురో ను ఆతని సహచరిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భద్రత మండలి, ఐక్యరాజ్య సమితి వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో పి ఓ డబ్ల్యు నాయకులు వరలక్ష్మి , విజయ లక్ష్మి,పుష్ప,శ్యామల, నాగ లక్ష్మి ,ప్రజా సంఘాల నాయ కులు రవి కుమార్ ,కృష్ణ, బాబు, భాస్కర్ అంజి పాల్గొన్నారు.

# అంధ విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలి

- ఆదర్శ అంధుల పాఠశాలలో డా.లూయిస్ బ్రెయిలీ జయంతి ఉత్సవాలను ప్రారంభించిన మేయర్ కలెక్టర్ కమిషనర్
- అంధ విద్యార్థుల ప్రతిభ కు ముగ్ధులైన జిల్లా కలెక్టర్



**వరంగల్ ఎంజీఎం, జనవరి 4(జనంసాక్షి):** అంధ విద్యార్థులు అవకాశాలను అంది పుచ్చుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. ఆదివారం డా.లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని వరంగల్ కొత్తవాడ లోని లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి ముఖ్య అతిథి గా హాజరైన బ్రెయిలీ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ అంధ విద్యార్థులు అంధులు అనే భావన ను వీడి ఆత్మ స్థైర్యం తో ముందుకు వెళ్లాలని, వైకల్యం అనేది అవయవాలకు మాత్రమేనని లక్ష్యానికి కాదని అంధులు కూడా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఇటీవల భారత అంధ మహిళల జట్టు క్రికెట్ ప్రపంచ కప్ సాధించిందని గుర్తుచేశారు. కార్పొరేషన్ తరపున పాఠశాలకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు మౌలిక సదుపాయాలు అందిస్తామని ఈ సందర్భం గా మేయర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో అద్భుతమైన ప్రతిభ పాటవాలు దాగి ఉన్నాయని రాగ యుక్తం గా పాటలు పాడడం తో పాటు చూపూ లేకున్నా మొబైల్ ఫోన్ లో నంబర్ లను నొక్కితే శబ్దం ఆధారం గా నొక్కిన నంబర్ ను గుర్తించి చెప్పడం వారి ప్రతిభకు నిదర్శనం అని విద్యార్థులను మరింత ప్రోత్సహించాలని కలెక్టర్ పాఠశాల యాజమాన్యానికి సూచించారు. కమిషనర్ మాట్లాడుతూ అంధుల పాఠశాల లో వివిధ అభివృద్ధి పనుల కోసం గతం లో బల్దియా తరపున నిధులను అందించామని గుర్తుచేశారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన కేక్ ను అతిథులు అంధ విద్యార్థులతో కలిసి కట్ చేసి స్వీట్ లను పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ఉన్నతికి సహకరిస్తున్న పలువురు దాతల ను మేయర్ కలెక్టర్ కమిషనర్ లు శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డా. రాజారెడ్డి, వైద్యులు డా.లక్ష్మి.నారాయణ, మాజీ కార్పొరేటర్ ఎలుగం లీలావతి సత్యనారాయణ, పాఠశాల నిర్వాహకులు నలివేల కళ్యాణి, మణిశంకర్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలు కోసం రిలే నిరాహార దీక్షలు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డా.చీమ శ్రీనివాస్ రావు అధ్యక్షతన ఆదివారం హైదరాబాద్, అల్వాల్ లోని ప్రొ.జయశంకర్ సార్ ప్రాంగణంలో నిరవధిక రిలే నిరాహార దీక్షను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర కో-ఆర్డినేటర్ మోకాటి రాంబాబు గారు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి, మల్కాజ్గిరి నియోజకవర్గ ఇంచార్జి పుట్నాల కృష్ణ, దయానంద్, జగన్ యాదవ్, దొమ్మటి కిరణ్ కుమార్ రావు, తెలంగాణ నలుమూలల నుండి వివిధ సంఘాల నాయకులు, నాయకురాలు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఫోరం రాష్ట్ర కో-ఆర్డినేటర్ మోకాటి రాంబాబు గారు మాట్లాడుతూ ఉద్యమకారుల ఆవేదనను, ఉద్యమకారుల ఫోరం కృషిని అసెంబ్లీలో ప్రస్తావించిన బి.జె.పి.శాసనసభ పక్ష నేత (నిర్మల్ )శాసనసభ్యులు ఎ. మాశ్వర్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, సానుకూలంగా స్పందించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్‌కి దన్యవాదాలు తెలియజేశారు. కానీ సానుకూల స్పందనలు కాదు ఉద్యమకారులు అందరికీ న్యాయం చేసేలా స్పష్టమైన ప్రకటన చేసి కార్యాచరణ ప్రారంభించే వరకు ఈ రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయి అని నినదించారు. మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ డిల్లీ నుండి వీడియో కాల్ ద్వారా ఈ నిరాహార దీక్షకు తన సంగీభావం తెలిపారు. టియుజేఏసీ, టిపీఎస్ ఉద్యమకారులు కూడా హాజరై ఈ దీక్షకు మద్దతు తెలిపారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న సిబిఐ కోర్టు ప్రిన్సిపల్ జడ్జి

**వరంగల్ ఈస్ట్, జనవరి 04 (జనం సాక్షి)**వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని ఈ రోజు సాయంకాలం హైదరాబాదు నాంపల్లి సి.బి.ఐ కోర్టు ప్రిన్సిపల్ జడ్జ్ డా. పట్టాభిరామారావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన న్యాయమూర్తి శ్రీ పట్టాభిరామారావు. కి దేవాలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ పట్టాభిరామారావు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి మహదాశీర్వచనం నిర్వహించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ సీనియర్ సివిల్ జడ్జ్ రామలింగం తదితరులున్నారు.

# నరేగా పరిరక్షణకు బచావో సంగ్రామ్ సమన్వయ కమిటీ ఏర్పాటు

- మంత్రి సీతక్కకు కీలక బాధ్యతలు

**హైదరాబాద్ (జనంసాక్షి) :** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ లక్ష్యంగా దేశవ్యాప్తంగా ఏఐసీసీ ఎంజీఎన్ఆర్ఈజీఏ బచావో సంగ్రామ్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏఐసిసి నిర్ణయం తీసుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా అఖిల భారత స్థాయిలో విస్తృత నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ప్రకటించింది. ఈ కార్యక్రమాల అమలు, పర్యవేక్షణ, సమన్వయం కోసం ఏఐసిసి ప్రత్యేక సమన్వయ కమిటీని ఏర్పాటు చేసింది. గ్రామీణ పేదలు, కూలీల హక్కుల పరిరక్షణకు జరుగుతున్న ఈ జాతీయ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి డా.దనసరి అనసూయ సీతక్కకు కీలక బాధ్యతలు అప్పగించారు. అజయ్ మాకెన్ కన్వీనర్‌గా ఉన్న ఈ కమిటీలో జైరాం రమేష్, సందీప్ దీక్షిత్, డా. ఉదిత్ రాజ్, ప్రియాంక్ ఖర్గే, మంత్రి సీతక్క, దీపికా పాండే సింగ్, డా. సునీల్ పంవార్, మానిష్ శర్మ సభ్యులుగా ఉన్నారు. ఎంజీఎన్ ఆర్ఈజీఏ పథకాన్ని బలహీనపరిచే కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, గ్రామీణ భారతంలోని కోట్లాది కూలీల ఉపాధి హక్కులను కాపాడే లక్ష్యంతో ఈ బచావో సంగ్రామ్ దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమంగా సాగనుందని ఏఐసిసి స్పష్టం చేసింది.

## బీసీల సంఘటిత పోరాటంతోనే రాజ్యాధికారం

**డా. వకుళాభరణం కృష్ణ మోహన్ రావు**





**హైదరాబాద్ (జనంసాక్షి) :** సామాజిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యం నిలబడదు దేశ జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలకు రాజకీయ అధికారంలో తగిన ప్రాతినిధ్యం లేకపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక స్పష్టమైన లోపంగా మారిందని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణ మోహన్ రావు అన్నారు. ఆదివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బీసీ కులసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి ఐక్యవేదిక అధ్యక్షుడు కాటం నర్సింహ యాదవ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డా. వకుళాభరణం కృష్ణ మోహన్ రావు మాట్లాడుతూ, బీసీలకు రాజ్యాధికారం దానం కాదని, సంఘటితంగా ముందుకు వచ్చినప్పుడే రాజకీయ అధికారం సాధ్యమవుతుందని అన్నారు. సంఖ్యలో ఉన్న బలాన్ని రాజకీయ నిర్ణయాధికారంగా మార్చుకోకపోతే, బీసీలు వ్యవస్థలో వెనుకబడిన స్థితిలోనే కొనసాగుతారని స్పష్టం చేశారు. జనాభా గణనలో కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకున్న ప్రధాని శ్రీ నరేంద్ర మోదీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం భవిష్యత్తులో బీసీలకు సంబంధించిన విధాన నిర్ణయాలకు కీలక ఆధారంగా నిలుస్తుందని, సామాజిక న్యాయం దిశగా ఇది ఒక ముఖ్యమైన ముందడుగని అన్నారు.

# అక్రమ కట్టడాలు నిర్మించింది వాస్తవమే..

- ఒప్పుకున్నా మున్సిపల్ అధికారులు..
- సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకి..
- ముందుగానే వరుస కథనాలు ప్రచురించిన జనంసాక్షి
- మరి చర్యలకు వెనుకడుగేందుకు?





OFFICE OF THE MUNICIPAL COUNCIL :: SHADNAGAR
RANGAREDDY DISTRICT

In this connection, this office staff have visited your site and ... the said un-authorized construction work several times. But, you ... proceeding the construction with Slab work of Ground floor.

Therefore, you are here by directed to stop further construction ... remove the Unauthorised construction or submit your explanation ... within (7) days from the date of receipt of this notice why action shall ... initiated against the addressee. Under U/s. 178,180(1), & 181 ... Telangna Municipalities act 2019.

Municipal Commissioner
Shadnagar Municipality

To
Sri. Polabatla Shivakumar & Polabatla Hemalatha
H.No.16-131, Main Road
Shadnagar-509216.

Received Copy


బుధవారం
జనంసాక్షి
JANAMSAK
అంతస్తులపై అంతస్తులు
ఫిర్యాదు చేసిన మాట వాస్తవం


కమిషనర్ చర్యలు తీసుకునేలోపు..
కళ్ళముందే గృహ ప్రవేశాలు..?
జనంసాక్షి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :** షాద్ నగర్ పట్టణంలో అక్రమ కట్టడాలు అంతస్తులపై అంతస్తుల భవనాలు అనుమతులు గోరంత నిర్మాణాలు కొండంత గృహ నిర్మాణాలకు అనుమతులు తీసుకొని వ్యాపార సముదాయాల ఏర్పాటు ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడిచి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన మాట వాస్తవమేనని మున్సిపల్ శాఖ అధికారులు ఒప్పుకున్నట్టే ఒప్పుకున్నారు ఇవన్నీ కూడా అక్షరాల వాస్తవాలను వరుస పెట్టి జనంసాక్షి ముందుగానే ప్రచురించింది ప్రస్తుతం మున్సిపల్ అధికారులు కూడా అయ్యో అవి అక్రమ నిర్మాణాలే అంటూ తల ఊపి ఒప్పుకున్నారు ఒప్పుకోవడమే కాకుండా సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం కోరిన వ్యక్తికి లిఖిత పూర్వకంగా ఇచ్చారు మరి ఇంత నిజాలు ఒప్పుకున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అంటే అయ్యో మనకు తెలియనిది ఏముంటుంది గదె ఇక అందుకే ఆ అక్రమ కట్టడాల వైపు వెళ్లాలంటే అధికారుల కాళ్లు కదలడం లేదు చర్యలు తీసుకోవడానికి చేతులు రావడం లేదు ఇవన్నీ పచ్చి నిజాలు...రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో రోజు రోజుకు విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతూనే ఉంది ఏకంగా మున్సిపల్ కార్యాలయానికి కూత వేటూ దూరంలో అనుమతులు లేకుండా కొన్ని నిర్మాణాలు జరిగితే గోరంత అనుమతులు తీసుకొని కొండంత నిర్మాణాలు చేస్తూ గృహ నిర్మాణాలకు అనుమతులు తీసుకొని వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేస్తున్న దుస్థితి నెలకొంది మున్సిపల్ అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన పట్టించుకున్న దాఖలాలు కనిపించలేదు దీంతో జనంసాక్షి వరుస కథనాలు ప్రచురించడంతో అక్రమ నిర్మాణదారులకు నోటీసులు ఇచ్చరే తప్ప ఎక్కడ కూడా అక్రమ నిర్మాణాలపై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు ఇది ఇలా ఉంటే అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేసిన ఓ వ్యక్తి తను ఫిర్యాదు చేసిన ఫిర్యాదు పై ఎలాంటి చర్యలు తీసుకున్నారని మున్సిపల్ శాఖ అధికారులకు సమాచార హక్కు చట్టం ద్వారా ఫిర్యాదు చేశారు ఈ ఫిర్యాదుకు స్పందించిన అధికారులు అక్రమ కట్టడాలు జరిగిన మాట వాస్తవమేనని వారికి నోటీసులు ఇచ్చామని మాకు చట్టం తెలియనిది కాదని ఏకంగా అక్రమ నిర్మాణాలు చేపడితే ఎలాంటి చట్టాలు వర్తిస్తాయో సెక్షన్లతో సహా సమాచారం ఇచ్చారు కానీ ఎలాంటి చర్యలు తీసుకున్నారు అంటే మాత్రం దానికి సమాచారం ఇవ్వలేకపోయారు మున్సిపల్ శాఖ అధికారులు..చట్టాలు బలిసినోల్ల చుట్టాలు.! నిబంధనలను పాటించకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చట్టం 2019 సెక్షన్ 180(1) ప్రకారం ఎటువంటి వ్యక్తికైనా మూడు సంవత్సరాల జైలు శిక్ష లేదా భవనం విలువలో గరిష్టంగా 25% వరకు జరిమానా లేదంటే రెండు విధించబడవచ్చు ఈ విలువలు భూమి లేదా భవనాన్ని ఉపయోగించిన సమయంలో రిజిస్ట్రేషన్ శాఖ నిర్వహించిన విలువ ఆధారంగా లెక్కించబడుతుంది అదేవిధంగా విధించబడే జరిమానా ఎట్టి పరిస్థితుల్లోనూ పై మొత్తంలో 50% కన్నా తక్కువగా ఉండకూడదు అంతేకాకుండా భవనం కూల్చివేతతో పాటు కూల్చివేతకు అయ్యే ఖర్చులు కూడా భవన యజమాని నుండే వసూలు చేయబడుతుందని మున్సిపాలిటీ చట్టాన్ని ప్రభుత్వాలు తీసుకువచ్చిన అవి ప్రస్తుతం బలిసినోళ్లకు చుట్టాలుగానే మారుతున్నాయి పేదోడు చిన్నపాటి గుడిసె వేసుకుంటే క్షణాల మీద ఆగిపోయి జెసిబి లతో కూల్చే అధికారులు పక్కా ఆధారాలతో అక్రమ కట్టడాలు నిర్మించిన వాటిపై ఇప్పటివరకు ఇసుమంతైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.

# ఆదివాసీ దేవుళ్ల ఆదాయం ఎవరిది?

## రాజ్యాంగ హక్కులను విస్మరించిన ఎండోమెంట్ పాలన

భారత ప్రజాస్వామ్యం అనేది కేవలం ఎన్నికల వ్యవస్థ మాత్రమే కాదుబీ అది భిన్న సంస్కృతులు, భిన్న మత విశ్వాసాలు, భిన్న జీవన విధానాలను గౌరవించే రాజ్యాంగ వ్యవస్థ. ఆ కోణంలో చూస్తే, ఆదివాసి సమాజానికి జరుగుతున్న వ్యవహారం ఒక తీవ్రమైన రాజ్యాంగపరమైన, నైతికపరమైన ప్రశ్నగా నిలుస్తోంది. ఆదివాసులు భారతదేశపు ప్రాచీన ద్రావిడ మూలాల ప్రజలు. వారు ప్రకృతితో సమన్వయంగా జీవించిచె సమూహం. అడవులు, కొండలు, నదులు, పూర్వీకులు, గ్రామ దేవతలే వారి ఆరాధ్యాలు. వారికి శాస్త్రీయ మంత్రాలు లేవు, బ్రాహ్మణీయ పూజా విధానాలు లేవు, ఆలయ గోపురాల ఆధిపత్యం లేదు. కుల వ్యవస్థ కూడా వారి జీవన విధానంలో భాగం కాదు. ఇది హిందూ మత వ్యవస్థకు మౌలికంగా భిన్నమైన ఒక విశ్వాస ప్రపంచం.

హిందూ మతం శివఉవిష్ణుఉబ్రహ్మఉదేవి ఆరాధన, ఆలయ కేంద్రిత పూజా విధానం, మంత్రాలు, జాతకాలు, బ్రాహ్మణుల ఆధిపత్య ఆచారాలతో రూపుదిద్దుకుంది. ఈ రెండు మత వ్యవస్థల మధ్య ఉన్న వ్యత్యాసం స్పష్టమైనది, చరిత్రాత్మకమైనది. అటువంటి పరిస్థితిలో ఆదివాసి జాతరలైన మేడారం సమ్మక్కఉసారక్క, కేస్లాపూర్ నాగోబా, దంతంపల్లి భీమన్న, బుడుందేవ్, జంగు భాయ్,ఇంటి ఇలా వేల్పులు వంటి ఆదివాసి దేవుళ్లకు వచ్చిన ఆదాయాన్ని హిందూ దేవాలయాల ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ఆధీనంలో ఉంచడం ఎంత వరకు సమంజసం?

రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రతి వ్యక్తికి, ప్రతి సమాజానికి తన మతాన్ని స్వేచ్ఛగా ఆచరించే హక్కును ఇస్తుంది. ఆదివాసుల మత ఆచారాలను హిందూ మతంలో భాగంగా చూపించడం, వారి దేవుళ్లను హిందూ దేవుళ్లుగా ప్రకటించడం మత స్వేచ్ఛపై దాడి కాదా?

ఇక ఆర్టికల్ 26 ప్రకారం ప్రతి మత సమూహానికి తమ మత వ్యవహారాలను, ఆస్తులను, ఆదాయాన్ని తామే నిర్వహించుకునే హక్కు ఉంది. ఆదివాసి దేవుళ్లకు వచ్చిన ఆదాయంపై హిందూ ఎండోమెంట్ శాఖ నియంత్రణ అనేది ఈ హక్కుకు స్పష్టమైన విరుద్ధం. ఇక్కడ మరో కీలక అంశం ఆర్టికల్ 14 ఉ సమానత్వ హక్కు. ముస్లింల మత ఆస్తులను వక్ఫ్ బోర్డు నిర్వహిస్తుంది. క్రైస్తవుల మత ఆస్తులను చర్చ్ ట్రస్టులు నిర్వహిస్తాయి. మరి ఆదివాసుల మత ఆస్తులు, ఆదాయం మాత్రం ఎందుకు వారి చేతుల్లో ఉండకూడదు? ఎందుకు వాటిని హిందూ మత శాఖకు అప్పగించాలి? ఇది వివక్షత కాదా? అదే విధంగా PESA చట్టం ఉ 1996 షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఆదివాసుల సంప్రదాయాలు, వనరులు, సామూహిక జీవన విధానంపై గ్రామ సభలకే అధికారం ఉంటుందని స్పష్టం చేస్తుంది. ఆదివాసి జాతరలు, దేవుళ్లు, వాటి ద్వారా వచ్చే ఆదాయ + all these are part of community life. వాటిపై గ్రామ సభలకు, ఆదివాసి సమాజానికి అధికారం లేకపోవడం చట్ట విరుద్ధం. కాబట్టి ఆదివాసీ ట్రస్ట్ చేసి ఆదివాసి దేవుళ్ల పేరుతో వచ్చిన డబ్బు ప్రభుత్వ ఆదాయం కాదు. హిందూ దేవాలయాల ఆదాయం కాదు. అది ఆదివాసి సమాజపు సామూహిక సంపద. ఆ సంపద ఆదివాసుల విద్య, వైద్యం, పోషణ, జీవనోపాధి, సంస్కృతి పరిరక్షణకు వినియోగించాల్సిందే.ఆదివాసి దేవుళ్లను హిందూ ఎండోమెంట్ పరిధి నుంచి తొలగించాలి. తొమ్మిది తెగల ఆదివాసులే సభ్యులుగా ఉండే స్వతంత్ర ఆదివాసి ట్రస్ట్ ఏర్పాటు చేయాలి. ఆ ట్రస్ట్ లావాదేవీలపై ఈ తొమ్మిది తెగల సమన్వయం ఉండాలి. ఇది మత విభేదాల ప్రశ్న కాదు. ఇది రాజ్యాంగ న్యాయం. ఆదివాసుల ఆత్మగౌరవాన్ని, వారి మత స్వేచ్ఛను గౌరవించాల్సిన బాధ్యత ప్రజాస్వామ్య ప్రభుత్వంపై ఉంది.

**సామాజిక విశ్లేషకులు**
**కుడ్మేత శ్రీనివాస్**
**సెల్ నెం : 9177166152**

# సోషల్ మీడియాలో పోస్టులు పెట్టని వ్యక్తుల మనస్తత్వం

నేటి డిజిటల్ యుగంలో ప్రజలు తన జీవితంలోని ప్రతీ చిన్న అనుభూతినీ సోషల్ మీడియాలో షేర్ చేసుకుంటున్నారు (పాలుపంచుకుంటున్నారు). సంతోషం కావొచ్చు. దు:ఖం కావచ్చు. బాధలు కావచ్చు. జన్మదిన వేడుకల నుంచీ వ్యక్తిగత బాధల వరకూ ప్రతీ విషయాన్నీ ఇతివృత్తంగా మార్చి, లైకులూ, షేర్లూ, కామెంట్ల కోసం పోటీ పడుతున్నారు. కానీ, దీనికి విరుద్ధంగా, కొంత మంది మాత్రం పూర్తిగా మౌనంగానూ, సోషల్ మీడియాలో కనపడకుండా దూరంగానూ జీవిస్తున్నారు. ఆశ్చర్యంగా వుందా? ఎవరు వారు? వారి మనస్తత్వం ఏమిటీ? ఇది ఏమైనా సిగ్గుపడడమా? ఇన్‌ట్రోవర్ట్ అంటే, అంతర్ముఖంగా వుండడమా? ఇలా పై పై ఆలోచనలకు తట్టవచ్చు. కానీ, మనస్తత్వశాస్త్రంలో ఎంతో లోతైన అర్థం వుంది. ఇందులో ఉన్న వ్యక్తిగత, సామజిక అనుబంధాలను మార్క్సిస్టు కోణంలో పరిశీలించాలి.

**నిశ్శబ్ద పరిశీలకులుగా :** కొంత మంది సోషల్ మీడియాలో ఎప్పుడూ పోస్ట్ చేయరు, బదులుగా నిశ్శబ్దంగా చూస్తూ, లోతుగా పరిశీలిస్తారు. సోషల్ మీడియా కచ్చితంగా మన జీవితాలని ప్రభావితం చేస్తుంది. అందులో సందేహం లేదు. వెంటనే ప్రతిక్రియ తెలిపే ముందు, వాటిని పరిశీలిస్తారు. దీని అర్థం, వారు ఎల్లప్పుడూ సిగ్గు వల్లనో, అంతర్ముఖ స్వభావం వల్లనో అలా చేస్తారని కాదుబీ ఇందులో లోతైన మానసిక కారణాలు పనిచేస్తాయి.

**నియంత్రణా, భావోద్వేగ స్వాతంత్ర్యం :** సోషల్ మీడియాలో నిశ్శబ్దంగా వుండడం, ఆ రకం వ్యక్తుల నియంత్రణను సూచిస్తుంది. వారు గోప్యతకు విలువ నిస్తారు, బాహ్య ధృవీకరణను ఆశించారు. స్వయం నిగ్రహం, ఆత్మపరిశీలనా, భావోద్వేగ స్వాతంత్ర్యం వంటి లక్షణాలను చూపుతారు. సైకాలజిస్టులు (మనస్తత్వ శాస్త్రవేత్తలు) సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడాన్ని నిరాకరించడం అంటే, స్వంత లక్షణాలను నిలుపుకోవడమే అంటారు, వెనుదిరిగి చూసుకోవడమే అంటారు, భావాత్మక స్వతంత్రతే అంటారు.

**ప్రాముఖ్యతా మార్పు- వ్యక్తిగత మౌనం:**

మార్క్సిస్టు కోణంలో – సోషల్ మీడియాలో "పబ్లిసిటీ" సంస్కృతి, మనుషుల వ్యక్తిగత అనుభూతులపై హక్కును కోల్పోయేలా చేస్తుంది. ఇక్కడ "మౌనం" అంటే నియంత్రణబీ మన జీవితాన్ని ఇతరులు ఇచ్చే సమ్మతి లేదా మెప్పు ద్వారా కాకుండా,స్వంత అనుభవం ద్వారా తెలుసుకోవడం మంచిది. పెరుగుతున్న బాహ్య సమాజ ప్రభావంతో, మార్కెట్ భావనలతో తమ గుర్తింపును "ప్రదర్శించాల్సిన" వ్యక్తులుగా మారుతున్నారు చాలా మంది ఈ సోషల్ మీడియాలో ప్రదర్శనల సంస్కృతి (షో కల్చర్)కి వ్యతిరేకంగా తిరుగుబాటు : పోస్టులు పెట్టనివారు షో చేయడాన్ని స్వంత విలువకు ముడిపెట్టే సంస్కృతిని వ్యతిరేకిస్తారు. వారు డిజిటల్ మెప్పుకోళ్ళ నించి తమ విలువలను వేరు చేస్తారు, ప్రేక్షకుల కోసం కాకుండా తమ కోసమే అనుభూతి క్షణాలను పొందుపర్చుకుంటారు.

**మానసిక యాజమాన్యం :** సోషల్ మీడియాలో తమ వ్యక్తిగత అనుభవాలను పంచుకోవడం వల్ల, అవి స్వంత అనుభవాలుగా వుండడం తగ్గిపోయి, ఇతరుల తీర్పుకు ఎక్కువగా లోనవుతాయి. అందుచేత, వారు తమ అనుభూతులను 'ఇతరులపరం' కాకుండా వుంచేందుకు, నిజమైన అనుభూతిని ఆస్వాదించడానికి, పోస్టులు పెట్టరు. ఆ విధంగా, వారు ప్రైవేట్‌గానూ, పవిత్రంగానూ వుంచుకునేందుకు తమ విలువైన క్షణాలను కాపాడుకుంటారు.




**ప్రామాణికం.. పనితీరు:** సోషల్ మీడియాలో ప్రదర్శించడానికీ, పంచుకోవడానికీ చెందిన ఒత్తిడికి గురైనప్పుడు అంటే భావోద్వేగపరంగా అలసిపోయినప్పుడు (ఎమోషనల్ బర్నౌట్), ఆన్‌లైన్ గుర్తింపు కన్నా నిజజీవిత ఉనికినీ, అర్థాన్నీ ఎంచుకోవడం ద్వారా చాలా మంది పోస్టులు పెట్టడడం మానేస్తారు. అలా పోస్ట్ చేయకపోవడం వల్ల ఇతరుల కోసం తమ గుర్తింపును ('ఐడెంటిటీ'ని) ఒకవేపు ప్రదర్శించడం, మరోవేపు సంరక్షించుకోవడం అనే ఒత్తిళ్ళ నించి విముక్తిచెంది, ప్రామాణికమైన జీవనం మళ్ళీ అందుకుంటారు.

**స్వీయ-ప్రదర్శన ఒత్తిడి:** ప్రతీ అనుభూతినీ షేర్ చేయాలనుకునే అలవాటు సహజ స్వభావం కాదు. నేటి సమాజంలో అది, పరిస్తితుల ప్రభావాల వల్ల ఏర్పడింది. సోషల్ మీడియాలో అనసరమైన తీర్పుల గురించీ, తప్పుడు వ్యాఖ్యానాల గురించీ ఆందోళన చెందడం వల్ల కొంత మంది, దీని నించి దూరమవుతారు. అర్థరహిత డిజిటల్ సంబంధాల కన్నా అర్థవంతమైన, ప్రైవేట్ సంబంధాలను ఏర్పరచుకోవడానికే ఇష్టపడతారు.

**మానవ సంబంధాలూ, సామాజిక ఒత్తిళ్ళూ:** సోషల్ మీడియా విస్తరణతో "కచ్చితమైన ఆనందం", "సంపూర్ణ విజయాలు" అనే భ్రమలకు బలైపోతున్నాం. మార్క్స్ విశ్లేషణ ప్రకారం, "సాంఘిక నిర్మాణాలు" మన అస్తిత్వాన్నీ, ఐడెంటిటినీ, భావనలనూ రూపొందిస్తాయి. వర్గోచిత కచ్చితత్వం, వ్యక్తిగత జీవితంలో గోప్యతని ఘాటుగా దెబ్బతీస్తోంది. భావోద్వేగపరంగా అలసిపోయిన, పవిత్రమైన క్షణాలను సమాజం చెడు ప్రభావంతో ఉపయోగించుకుంటోంది.

**అంతర్గత నియంత్రణ స్థానం :** సోషల్ మీడియా సృష్టించే లైక్‌లూ, ఆసక్తులూ వంటి ప్రతిఫలాల చక్రాన్ని వ్యతిరేకించడం ద్వారా ఈ వ్యక్తులు అంతర్గతంగా తమ స్వంత విలువలనీ, ఆనందాలనీ పొందుతారు. మౌనంగా వున్నవాళ్ళ లోపలి ప్రపంచం గాఢంగా ఉంటుంది. వాళ్ళు ప్రతీ అనుభూతికీ అంతర్లీనంగా స్పందిస్తారు.

**ఎక్కువ భావోద్వేగ స్థిరత్వం :** సోషల్ మీడియా నుంచి ఎక్కువ కాలం విరామం తీసుకునే వారు, భావోద్వేగ స్థిరత్వాన్నీ, జీవితంలో సంతృప్తినీ పెంచుకుంటారని అధ్యయనాలు చూపిస్తున్నాయి. సోషల్ మీడియాని త్యజించడం, విలువలని ప్రదర్శనలతో సమానం చేయడానికి వ్యతిరేకంగా నిశ్శబ్ద తిరుగుబాటు కావచ్చు.

**నిశ్శబ్ద విశ్వాసం :** నిజమైన విశ్వాసం అనేది, ప్రేక్షకుల అవసరం గానీ, ఇతరుల ధ్రువీకరణలు గానీ లేకుండా స్వంత సహవాసంలో జీవించడంగా, సంతృప్తి చెందడంగా చెప్పవచ్చు. అంటే, నిజమైన విశ్వాసం అంటే ప్రజల ఆమోదం అవసరం లేకుండా సంతృప్తిగా జీవించడం.

**నిజమైన సంబంధాలు :** వీరు వాస్తవ సమాజంలో ప్రత్యక్ష సంబంధాలను పెంపొందించుకుంటారు. నిజమైన, వర్ణనాతీతమైన క్షణాలను అభినందిస్తారు. తమ విలువలని ప్రేక్షకులు లేకుండానే తెలుసుకునే వ్యక్తిగత ధైర్యం, మౌనంగా ఉన్నవారిలో కనిపిస్తుంది. జీవితంలోని నిజమైన మార్పులూ, ఎదుగుదలా, బాధలూ, అన్నీ సోషల్ మీడియాలో కాదు, వాస్తవ ప్రపంచంలో ప్రైవేట్‌గా ఏర్పడతాయి.

**పెట్టుబడిదారీ వర్గం, ఉత్పత్తి విధానం, ప్రదర్శనా:** మార్క్సిస్ట్ సిద్ధాంతం ప్రకారం, ఉత్పత్తీ, పంపిణీ, వినియోగం కేంద్రంగా బూర్జువావర్గం సామాజిక మీడియా వేదికలు, ఇటీవలి కాలంలో ప్రదర్శనల మాటున విలువలని మాయం చేస్తున్నాయి. వ్యక్తి తన అనుభూతులను కూడా, ఉత్పత్తి ప్రక్రియలో భాగంగా సరుకులాగా అప్పగించడం అంటే, వాటికి కూడా మార్కెట్లో విలువలు ఏర్పడతాయని అర్థం. గుర్తింపు కోసం, సమ్మతి కోసం అనవసరంగా తమ వ్యక్తిత్వాన్నీ, అనుభూతులనూ వ్యాపారంగా మార్చుకుంటున్నారు.

**గోప్యంగా వుండే సాన్నిహిత్యం:** సోషల్ మీడియాలో నిరంతంగా షేర్ చేయడం నించి దూరంగా వుండడం వల్ల తనతోనూ, నిజమైన కోరికలతోనూ తిరిగి సంబంధం ఏర్పరచుకోడానికి వీలు కలుగుతుంది.

**ఖాళీతనం (శూన్యం) కాదు, గాంభీర్యం :** పోస్టులు పెట్టని వారు నిశ్శబ్దంగా వుండడాన్ని, లైకులూ ఆసక్తులతో మునిగిపోయిన ప్రపంచంలో గంభీరంగానూ, సమృద్ధిగానూ, ప్రామాణికంగానూ చిత్రీకరించారు.

**మార్క్సిస్ట్ విశ్లేషణ వర్గ సంఘర్షం, మౌన జీవన శైలీ:**

**మూడు వాస్తవాలు:**

1.సోషల్ మీడియా, పట్టణ బూర్జువా సమాచార విలాసాలకు రంగస్థలంగా పనిచేస్తుంది.
2.సోషల్ మీడియా, భారీ వుత్పత్తి వేదికల ద్వారా వ్యక్తుల గుర్తింపులను వస్తువీకరించడం, వినియోగపు సరుకులుగా మార్చడం చేస్తుంది.
3.సోషల్ మీడియాలో పాల్గొనకుండా, తమ నిజమైన అనుభూతినీ, ఐడెంటిటీనీ ప్రదర్శించకుండా వుండకపోవడం వంటి 'ప్రతిఘటన' చర్య, శ్రామిక వర్గ వికాసానికి విప్లవ చర్య అవుతుంది. ముఖ్యమైన ముగింపు: అర్థవంతమైన ప్రతీ దాన్నీ పంచుకోవాల్సిన అవసరం లేదుబీ మనం ఎవరన్నది (గుర్తింపు) నిజమైన, లోతైన వ్యక్తీకరణలు నిశ్శబ్దంగా తెలియజేస్తాయి. సోషల్ మీడియాలో కనిపించక పోవడం నిరర్థకమైనదని కాదు. ప్రదర్శనలతో నిండిన డిజిటల్ యుగంలో గోప్యమూ, ప్రామాణికమూ విలువలను మనకు గుర్తు చేస్తాయి. గోప్యత అనేది సాన్నిహిత్యం. నిశ్శబ్దం అనేది నిజమైన స్వభావానికి తిరిగి రావడం లాంటిది. మార్క్సిస్టు దృక్కోణంలో, సోషల్ మీడియాలో పోస్ట్ చేయని ప్రజలు తమ వ్యక్తిత్వాన్నీ, అనుభూతులనూ సరుకుగా మార్చుకోడానికి నిరాకరించడమే కాదు, తమ జీవన విలువలను సమాజపు సమ్మతీ, ప్రదర్శనల నుంచి పరిరక్షించుకుంటారు. ఇది మార్క్సిస్ట్ విధానంలో "దాస్య జీవితం" లోంచి విముక్తి కోసం అంటే నిజమైన విముక్తి కోసం, సామాజిక ఎదుగుదల కోసం చేసిన కృషిగా చూడొచ్చు.

**ఆర్కే వెంకట్**
**8096480227**
**హైదరాబాద్**

# భారతదేశంలో ఆధునిక విద్యా వ్యవస్థ ఏఐ నైపుణ్యాలు

**"డిజిటల్ తరగతులు, ఏఐ ఆధారిత బోధన, వృత్తి విద్యతో పాటు భారతీయ జ్ఞాన పరంపరకు చోటిచ్చే పాఠ్య ప్రణాళికలు 2025ఉ26 నాటికి భారతీయ విద్యా వ్యవస్థను కొత్త దిశగా నడిపిస్తున్నాయి." 2025ఉ26 కాలానికి వచ్చేసరికి భారతదేశ ఆధునిక విద్యా వ్యవస్థ ఒక చారిత్రాత్మక మలుపులో నిలిచింది. ప్రపంచంలోనే అతిపెద్ద యువ జనాభా కలిగిన దేశంగా, 25 సంవత్సరాల లోపు వయస్సు గల జనాభా సుమారు 65% ఉండటం విద్యకు అసాధారణ ప్రాధాన్యతను కల్పిస్తోంది. ఈ జనాభా శక్తిని సరైన దిశలో మలచగలిగితేనే దేశ భవిష్యత్తు బలపడుతుంది. ఈ నేపథ్యంలో 2020లో ప్రకటించిన జాతీయ విద్యా విధానం ప్రభావం ఇప్పుడు పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు స్పష్టంగా కనిపిస్తోంది.**




గతంలో కంఠస్థ విద్య, మార్కుల ఆధారిత మూల్యాంకనం కేంద్రంగా ఉన్న విధానం ఇప్పుడు భావనాత్మక అవగాహన, విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత, జీవన నైపుణ్యాల అభివృద్ధి వైపు మళ్లుతోంది. విద్యను కేవలం ఉద్యోగ సాధనంగా కాకుండా వ్యక్తిత్వ నిర్మాణ సాధనంగా చూడాలన్న దృక్పథం ఆధునిక విద్యా వ్యవస్థకు మూలస్తంభంగా మారింది. 2030 నాటికి పాఠశాల విద్యలో 100% స్థూల నమోదు నిష్పత్తి సాధించాలన్న లక్ష్యంతో విధానాలు రూపొందించబడగా, 2025ఉ26 నాటికి ప్రాథమిక స్థాయిలో నమోదు శాతం 95% దాటింది. అయినప్పటికీ మధ్య మరియు ఉన్నత పాఠశాల స్థాయిలో డ్రాప్‌అవుట్ శాతం ఇంకా 15% నుంచి 20% మధ్యలో ఉండటం వ్యవస్థలోని లోపాలను స్పష్టంగా చూపిస్తోంది.

2025-26 నాటికి డిజిటల్ విద్య భారతీయ విద్యా వ్యవస్థలో విడదీయరాని భాగంగా మారింది. ప్రభుత్వ అంచనాల ప్రకారం పాఠశాలలు, కళాశాలల్లో సుమారు 70% వరకు డిజిటల్ బోధన పద్ధతులు ఏదో ఒక రూపంలో అమలవుతున్నాయి. ఆన్‌లైన్ వేదికలు, వర్చువల్ ప్రయోగశాలలు, మిశ్రమ అభ్యాస విధానాలు పట్టణ ప్రాంతాల్లో సాధారణమయ్యాయి. కృత్రిమ మేధ ఆధారిత సాధనాలు విద్యార్థుల అభ్యాస స్థాయిని విశ్లేషించి వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా అభ్యాస మార్గాలను రూపొందిస్తున్నాయి. అయితే ఈ డిజిటల్ పురోగతితో పాటు డిజిటల్ అంతరం అనే సమస్య కూడా మరింత స్పష్టమవుతోంది. 2025 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ ప్రాప్యత సుమారు 55% మాత్రమే ఉండటం వల్ల ఆధునిక విద్య ప్రయోజనాలు అందరికీ సమానంగా చేరడం లేదు. ఉన్నత విద్య రంగంలో 2025ఉ26 నాటికి స్థూల నమోదు నిష్పత్తి సుమారు 30% కి చేరింది. జాతీయ విద్యా విధానం ప్రకారం 2035 నాటికి దీనిని 50% కు పెంచాలన్న లక్ష్యం నిర్దేశించబడింది. అకడమిక్ క్రెడిట్ బ్యాంక్, బహుళ ప్రవేశఉనిష్క్రమణ విధానం విద్యార్థులకు చదువులో లచీలతను కల్పిస్తున్నాయి. బహుశాఖీయ విశ్వవిద్యాలయాల ఆలోచన పరిశోధన, ఆవిష్కరణలకు కొత్త ఊపునిస్తోంది. అయినప్పటికీ పరిశోధనపై ప్రభుత్వ వ్యయం జీడీపీలో కేవలం 0.7% చుట్టూ ఉండటం, అధ్యాపకుల కొరత వంటి సమస్యలు ఇంకా సవాళ్లుగానే ఉన్నాయి. విద్యఉఉపాధి మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు 2025ఉ26 నాటికి స్కిల్ డెవలప్మెంట్‌ను విద్యలో కీలక భాగంగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రతి సంవత్సరం కోట్ల మంది యువతకు నైపుణ్య శిక్షణ అందించాలన్న లక్ష్యంతో కార్యక్రమాలు విస్తరించబడ్డాయి. 2025 నాటికి పాఠశాల స్థాయిలో సుమారు 20% విద్యార్థులకు వృత్తి విద్య పరిచయం చేయాలన్న లక్ష్యం ఉంది. డిజిటల్ నైపుణ్యాలు, డేటా విశ్లేషణ, ఏఐ అవగాహన, గ్రీన్ జాబ్స్, సాఫ్ట్ స్కిల్స్ వంటి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. భవిష్యత్ ప్రపంచం జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థగా మారుతున్న నేపథ్యంలో, విద్యలో టెక్నాలజీని పాఠ్య ప్రణాళికలో భాగం చేయడం అవసరంగా మారింది. 2030 నాటికి భారతదేశంలో సుమారు 70% ఉద్యోగాలు డిజిటల్ నైపుణ్యాలపై ఆధారపడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో 2025ఉ26 నుంచే పాఠశాల స్థాయి నుంచే కోడింగ్, డేటా లిటరసీని పాఠ్యాంశాలలో చేర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఏఐ ఆధారిత బోధన విధానాలు విద్యార్థి సామర్థ్యాన్ని విశ్లేషించి వ్యక్తిగత అభ్యాస మార్గాలను రూపొందించగలవు. పరీక్షల మూల్యాంకనం, అభ్యాస లోపాల గుర్తింపు, ఉపాధ్యాయులకు సహాయక సాధనాల రూపకల్పనలో ఏఐ వినియోగం వేగంగా పెరుగుతోంది. 2026 నాటికి ఉన్నత విద్యలో కనీసం 40% సంస్థలు ఏఐ ఆధారిత లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లను వినియోగించనున్నాయని అంచనాలు ఉన్నాయి. అయితే ఆధునికత పేరుతో విద్యను పూర్తిగా యాంత్రిక ప్రక్రియగా మార్చే ప్రమాదాన్ని కూడా గుర్తించాలి. అందుకే ఆధునిక విద్యా వ్యవస్థ టెక్నాలజీతో పాటు మానవ విలువలను సమానంగా ముందుకు తీసుకెళ్లాలి. 2025ఉ26 నాటికి జాతీయ విద్యా విధానం భారతీయ జ్ఞాన పరంపరను విద్యలో అంతర్భాగం చేయాలని స్పష్టంగా సూచిస్తోంది. యోగా, ఆయుర్వేదం, భారతీయ తత్వశాస్త్రం, ప్రాచీన గణితం, ఖగోళ శాస్త్రం, స్థానిక కళలు, భాషలు వంటి అంశాలను ఆధునిక సబ్జెక్టులతో సమన్వయం చేయడం ద్వారా విద్యార్థిలో మూలాలతో అనుసంధానం పెరుగుతుంది.

మొత్తంగా పరిశీలిస్తే 2025ఉ26 నాటికి భారతీయ ఆధునిక విద్యా వ్యవస్థ లక్ష్యాలు, ఆశయాలతో ముందుకు సాగుతున్నప్పటికీ విధానాలుఉఅమలు మధ్య అంతరం ఇంకా తగ్గాల్సి ఉంది. ఉపాధ్యాయుల శిక్షణపై ప్రస్తుతం జీడీపీలో ఖర్చు 1% కంటే తక్కువగా ఉండగా, దీన్ని 2030 నాటికి కనీసం 2% కు పెంచాల్సిన అవసరం ఉంది. ఆధునిక విద్య లక్ష్యం కేవలం ఉద్యోగాలు పొందే యువతను తయారుచేయడం కాదుబీ సాంకేతికంగా నైపుణ్యవంతులైన, ఆలోచనాశీలులైన, సాంస్కృతికంగా బలమైన, నైతికంగా దృఢమైన పౌరులను తీర్చిదిద్దడమే. ఈ పరిణామాలన్నింటిని సమగ్రంగా పరిశీలిస్తే, 2025ఉ26 నాటికి భారతీయ విద్యా వ్యవస్థ ఒక కీలక మార్పు దశలో ఉంది. విధాన పరంగా ప్రపంచస్థాయి ఆలోచనలు రూపుదిద్దుకున్నప్పటికీ, అవి నేలమీద ఫలితాలుగా కనిపించేందుకు ఇంకా సమయం, సంకల్పం, వనరులు అవసరం. ముఖ్యంగా గ్రామీణఉపట్టణ విద్య మధ్య వ్యత్యాసాన్ని తగ్గించడమే ముందున్న ప్రధాన సవాల్‌గా నిలుస్తోంది.

గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలల మౌలిక వసతులు, ఉపాధ్యాయుల లభ్యత, డిజిటల్ పరికరాల ప్రాప్యత వంటి అంశాలు ఇంకా అసమానంగా ఉన్నాయి. 2025 నాటికి స్మార్ట్ తరగతుల సంఖ్య పెరిగినప్పటికీ, వాటి నిర్వహణ, విద్యుత్ సరఫరా, ఇంటర్నెట్ స్థిరత్వం వంటి సమస్యలు అభ్యాస నాణ్యతను ప్రభావితం చేస్తున్నాయి. ఉపాధ్యాయుడు ఆధునిక విద్యా వ్యవస్థలో కేంద్ర బిందువుగా కొనసాగుతున్నాడు. ఏఐ, డిజిటల్ సాధనాలు ఎంత అభివృద్ధి చెందినా, విద్యార్థిని ప్రేరేపించే, మార్గనిర్దేశం చేసే పాత్రను ఉపాధ్యాయుడే పోషించాలి. కానీ 2025ఉ26 నాటికి లక్షల సంఖ్యలో ఉపాధ్యాయ ఖాళీలు ఉండటం ఆందోళన కలిగించే అంశం. పరీక్ష విధానాల్లో మార్పులు మరింత లోతుగా అమలవ్వాలి. నిరంతర మూల్యాంకనం, ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం, అనుభవాత్మక విద్య వంటి అంశాలు తరగతి గదుల్లో వాస్తవంగా అమలవ్వాల్సిన అవసరం ఉంది. పరిశోధన సంస్కృతి బలోపేతం కావడం భారతదేశ భవిష్యత్తుకు అత్యంత కీలకం. జీడీపీలో పరిశోధనకు కనీసం 1.5%ఉ2% ఖర్చు చేయాల్సిన అవసరం ఉంది. ప్రైవేట్ రంగం భాగస్వామ్యం పెరుగుతున్నప్పటికీ, విద్య వాణిజ్యీకరణకు దూరంగా ఉండేలా నియంత్రణ అవసరం. మాతృభాషలో విద్యను ప్రోత్సహించడం ద్వారా అభ్యాస ఫలితాలు మెరుగవుతాయి. ప్రాంతీయ భాషల్లో శాస్త్రీయ, సాంకేతిక కంటెంట్ విస్తరించాల్సిన అవసరం ఉంది. జీవితాంత అభ్యాసం అనే భావనను విద్యార్థుల్లో నాటాలి. అంతిమంగా, 2025ఉ26 నాటికి భారతదేశ ఆధునిక విద్యా వ్యవస్థ ఒక ప్రయాణంలో ఉంది. ఇది గమ్యం కాదుబీ కానీ సరైన దిశలో సాగుతున్న మార్గం. టెక్నాలజీని సాధనంగా ఉపయోగిస్తూ, మానవ విలువలను లక్ష్యంగా పెట్టుకున్నప్పుడే భారతీయ విద్యా వ్యవస్థ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుంది. విద్య ద్వారా బాధ్యతాయుతమైన, సృజనాత్మకమైన, నైతికంగా దృఢమైన తరాలను తయారుచేయగలిగితేనే భారతదేశ భవిష్యత్తు నిజమైన అర్థంలో వెలుగొందుతుంది. అదే ఆధునిక భారతీయ విద్యా వ్యవస్థ ముందున్న అసలైన లక్ష్యం.



**డాక్టర్. రక్కిరెడ్డి ఆదిరెడ్డి**
**కాకతీయ విశ్వవిద్యాలయం**

# వెనిజులా నెఫ్తాపై సామ్రాజ్యవాద అమెరికా పాశవిక దాడి?

**ప్రపంచం అంతటా, మాధ్యమాలు, రాజకీయ వేదికలు, ట్రంప్ నేతృత్వంలోని అమెరికా, వెనిజులాపై ఆర్థిక, రాజకీయ దాడులు చేస్తున్నదని ఒకే ఒక విషయంతో గర్జిస్తున్నాయి. ఈ దాడుల లక్ష్యం ఆ దేశంలోని చమురు సంపదను 'దోపిడీ' చేసుకోవడమనీ, దాని ఆర్థిక పునాదులను పూర్తిగా ఛిన్నాభిన్నం చేయడమనీ ఆరోపిస్తూ నిరసనలు ఘోషిస్తున్నాయి. ఇది కేవలం వెనిజులాపైనే కాదు, ఒక ఆధునిక సామ్రాజ్యత్వ విధానంపై ప్రపంచ చర్చ.**

ప్రస్తుత సంక్షోభం మూలాలు చరిత్ర లోపలే ఉన్నాయి. వెనిజులా ప్రపంచంలో అతిపెద్ద నిరూపిత చమురు నిల్వలను కలిగిన దేశం. దశాబ్దాలుగా, ఈ 'నల్ల బంగారం' దేశ భవిష్యత్తుకు ఆధారం అయినా, అదే దానికి శాపంగా మారింది. చమురు ధరల ఆధారిత ఆర్థిక వ్యవస్థ, భ్రష్టాచారం, ప్రబల సామాజిక అసమానతలు దేశాన్ని గంభీర సంక్షోభంలోకి తీసుకువెళ్లాయి. ఇక్కడే గుంటనక్క అమెరికా ప్రవేశించింది.

అమెరికా చర్యలను 'సామ్రాజ్య విస్తరణా కాంక్ష'గా చూసే విమర్శకులు, ఈ దాడుల వెనుక ఉన్న నిజమైన ఉద్దేశ్యాన్ని సూచిస్తున్నారు. గత నాలుగు దశాబ్దాలుగా, వెనిజులా సోషలిస్టు దేశం.కార్పోరేట్ పెట్టుబడి దారి,సామ్రాజ అమెరికా ఆసక్తులకు భిన్నంగా విరోధి పాలనలను కలిగి ఉంది. ఇది అమెరికాకు దాని 'బ్యాక్యార్డ్‌లో ఒక అసహ్యకరమైన వ్యవస్థగా నిలిచింది. ఇప్పుడు, వెనుజులా సహజ ఆయిల్ సంపదపై కన్ను వేసి దానిపై పెత్తనం సాధించడానికి వస్తోందని ప్రపంచ దేశాలు విమర్శలు చేస్తున్నాయి. ఇది 'అమెరికా దోపిడీ' అనే పదానికి నేరుగా సైనిక దండయాత్ర కాదు. ఇది మరింత సున్నితమైన, కానీ


**ప్రభావవంతమైన ఆయుధాలతో చేసే దాడి :**

ఏలా ఉందంటే? వెనిజులా అధికారులపై,ఆ దేశపు రాష్ట్ర చమురు సంస్థ (పీడీవీఎస్ఏ) పై అమెరికా కఠినమైన ఆర్థిక పరిమితులు విధించింది. వెనిజులా వినియోగదార్ల పై చమురును కొనుగోలు, అమ్మకాలు చేయరాదని నిషేధ ఆజ్ఞలను జారీ చేసింది.ఆ విధంగా వెనిజులా ప్రధాన ఆదాయ మార్గాన్ని నాశనం చేయడమే లక్ష్యంగా కక్ష పెట్టుకొంది. వెనిజులా ఆయిల్ నిల్వల సంపదపై యుద్ధ విమానాలతో బాంబులు కురిపిస్తూ దహనం చేస్తుంది. అంతేకాదు వెనిజులా బంగారు నిల్వలను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తుంది.తన ప్రచార, ప్రసార సాధనాలతో వెనిజులా పని అయిపోయింది అంటూ విధ్వంసక ప్రచారం మొదలు పెట్టింది. ఆ దేశ ఆర్థిక పరిస్థితి బాగోలేదని అంతర్జాతీయ మార్కెట్లో గందరగోళ పరిస్థితిని తీసుకురావడానికి ప్రచార యుద్ధాన్ని పెద్ద ఎత్తున ప్రారంభించింది. ఈ దుష్ప్రచార చర్యల ఫలితంగా వెనిజులా కరెన్సీ విలువ పూర్తిగా పడిపోయింది. ఆహారం, మందులు, ప్రాథమిక వైద్య సామగ్రి ఉత్పత్తి చేయలేనంతగా పారిశ్రామిక ఉత్పత్తి నిలిచిపోయింది. ఇది కేవలం ప్రభుత్వ విధానాల వల్ల మాత్రమే కాదు, ఆర్థిక నిర్బంధాల వల్లనే సాధ్యమైంది. సామాన్య ప్రజలు ఈ బాధను భరిస్తున్నారు. వలసలు, ఆకలి, వ్యాధులు వారి నిత్యజీవితం అయ్యాయి. అంతర్జాతీయ విమర్శకుల ప్రకారం, ఇది ఒక దేశాన్ని నాశనం చేసి, తర్వాత దాని సహజ వనరులపై నియంత్రణ సంపాదించే సామ్రాజ్యత్వ వ్యూహం.

అయితే, ఇది నాణానికి ఒక వైపు మాత్రమే చూపుతుంది. ఈ చర్యలకు మద్దతు ఇచ్చేవారు వేరే కథనాన్ని మరో కోణంలో చెబుతున్నారు. వారి ప్రకారం, ఇది 'దోపిడీ' కాదు, 'మానవీయమైన జోక్యం మాత్రమే'. మాదురో ప్రభుత్వం వెనిజులా ను 'సాంఘికంగా-ఆర్థికంగా విధ్వంసం చేసాడనీ, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేశాడనీ, మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడిన నియంత' అని అమెరికా , దాని సమర్థ యూరప్ దేశాలు చిత్రీకరిస్తున్నారు.అమెరికా విధించే ఆర్థిక పరిమితులు, ఈ 'దుష్ట ప్రభుత్వాన్ని' అధికారం నుండి తొలగించి, జనాభాకు సహాయం చేయడానికి ఒత్తిడి తెస్తాయని వారు అంటున్నారు. వారి దృష్టిలో, ఇది సామ్రాజ్యత్వం కాదు, ప్రజాస్వామ్యానికి, మానవ హక్కులకు సహాయం చేయడం అని ప్రచారం జరుగుతోంది. కానీ ఇక్కడే ప్రాథమిక ప్రశ్నలు మొలకెత్తుతున్నాయి ఒక దేశ ప్రజల సంక్షోభాన్ని పరిష్కరించడానికి, మరొక దేశాన్ని ఆర్థికంగా యుక్తితో పాడు చేయడం సమర్థనీయమేనా? వెనిజులా ప్రజల ఆత్మనిర్ణయ హక్కు ఏమైంది? ఈ 'మానవీయ జోక్యం'లో, వెనిజులా చమురు మారకం కోసం అమెరికా డాలర్ స్వాధీనం చేసుకోవడంలోని ప్రయోజనం ఏమిటి?

**అమెరికా జోక్యం,దాడులు, ఆంక్షలపై విమర్శలు :**

ఈ చర్చలో భూగోళం మీద ఉన్న అనేక దేశాలు, ముఖ్యంగా రష్యా, చైనా, ఇరాన్ వంటి దేశాలు, అమెరికా చర్యలను స్పష్టమైన 'సామ్రాజ్యత్వ దాడి'గా ఖండిస్తున్నాయి. వారి వాదన ప్రకారం అమెరికా తన ప్రాబల్యాన్ని కాపాడుకోవడానికి, ప్రత్యామ్నాయ ఆర్థిక-రాజకీయ వ్యవస్థలు ఎదగకుండా చేయడానికి ఇలాంటి చర్యలు తీసుకుంటుంది. చివరిగా, వెనిజులా సంక్షోభం ఒక సంక్లిష్టమైన రాజకీయ-ఆర్థిక విషయం. దేశీయ విధానాల పాత్ర కూడా ఉన్నప్పటికీ, బాహ్య జోక్యం దాన్ని మరింత తీవ్రతరం చేసింది. ఈ జోక్యం, వెనిజులా ప్రజలకు స్వేచ్ఛను తీసుకురావడానికి వచ్చిన 'రక్షకుడి' చర్యా, లేక అనర్గళంగా లభించే సహజ వనరులపై నియంత్రణ సాధించే 'దోపిడీదారు' చర్యా? చరిత్ర తరువాత దీనికి న్యాయం చేస్తుంది. కానీ ప్రస్తుతం, ఈ దాడుల భారం మోస్తున్నది వెనిజులా యొక్క నిస్సహాయ ప్రజలు మాత్రమే. ఒక దేశాన్ని నాశనం చేయడం, దాని ప్రజలను బాధపెట్టడం ద్వారా, దాన్ని 'రక్షంచడం' సాధ్యమేనా? ఈ ప్రశ్నకు జవాబు ఉందా?, మనం ఏ రకమైన ప్రపంచాన్ని నిర్మించాలను కుంటున్నామో దానిపై ఆధారపడి ఉంటుంది. ఆధిపత్యం మరియు దోపిడీపై నిర్మించబడినదా, లేక సార్వభౌమత్వం, న్యాయంపై ఆధారపడినదా? అనే దానినిబట్టి భవిష్యత్తు నిర్ణయిస్తుంది.



**డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్**
**9849328496**

# మహిళలు శాసనాలు శాసించే స్థాయికి ఎదగాలి

● జాతీయ బీసీ సేన అధ్యక్షుడు బర్కా కృష్ణ



**షాద్‌నగర్, జనవరి 4 (జనంసాక్షి) :** షాద్‌నగర్ పరిదిలో మహిళా సర్పంచులు, వార్డు సభ్యులకు బీసీసేన ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. గ్రామ పాలనలో మహిళా నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో జాతీయ బీసీ సేన ఆధ్వర్యంలో షాద్‌నగర్ నియోజకవర్గానికి చెందిన మహిళా సర్పంచులు, వార్డు సభ్యులకు 148 మంది మహిళా సభ్యులను ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ బీసీ సేన నియోజకవర్గ ఇంచార్జి జయ శ్రీకాంత్ అధ్యక్షతరహాలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్కా కృష్ణ, బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు వరప్రసాద్ యాదవ్, మహబూబ్నగర్ జిల్లా బీసీ సేన అధ్యక్షులు సురీప్ప ప్రకాష్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీను, మహిళ ముఖ్య అతిథులు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నబియా సుల్తానా,మహిళా ప్రజాప్రతినిధులను సత్కరించారు.ఎన్నికల్లో విజయం సాధించిన మహిళా సర్పంచులు, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించి, వారి సేవలను అభినందించారు. జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్కా కృష్ణ మాట్లాడుతూ... మహిళలను రాజకీయంగా ఎదిగే దిశగా తీసుకెళ్లడమే బీసీ సేన ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించేందుకు బీసీ సేన నిరంతరం పోరాటం చేస్తోందని అన్నారు. శాసనసభలు, పార్లమెంటుల్లో మహిళల ప్రాతినిధ్యం మరింత పెరగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జయ శ్రీకాంత్ మాట్లాడుతూ...ప్రజల విశ్వాసంతో గెలిచిన మహిళా ప్రజాప్రతినిధులను సత్కరించడం ద్వారా వారిలో మరింత ఆత్మవిశ్వాసం, సేవాభావం పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు అందించిన తీర్పును గౌరవిస్తూ, గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పని చేయాలని సూచించారు. మహిళలు భవిష్యత్తులో ఎమ్మెల్యేలు, ఎంపీలు వంటి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షంచారు. బీసీ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీను మాట్లాడుతూ... బీసీ సేన ఎప్పటికీ అణగారిన వర్గాలకు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ప్రజలు అప్పగించిన అధికారాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని, మహిళలు రాజకీయ, సామాజిక రంగాల్లో తమ సత్తాను నిరూపించుకోవాలని పిలుపునిచ్చారు.ప్రతి గ్రామంలో బీసీ సేన కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని సూచించిన ఆయన, బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేకూర్చేలా సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో మహిళలు రాజ్యాధికారం సాధించే స్థాయికి ఎదగాలని, ఆ దిశగా బీసీ సేన తన శక్తిని చాటుతుందని స్పష్టం చేశారు.అదేవిధంగా షాద్‌నగర్ నియోజకవర్గంలో బీసీ సేనను పటిష్టంగా నిర్మించినందుకు నియోజకవర్గ ఇంచార్జి జయ శ్రీకాంత్ను అభినందించారు. బీసీ సేన బడుగు, బలహీన వర్గాలకు న్యాయం అందించేందుకు బలమైన పోరాటం చేస్తుందని, అన్ని వర్గాలకు సంపూర్ణ న్యాయం అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన షాద్ నగర్ సోషల్ మీడియా ఇన్చార్జ్ గిరిబాబు, అసెంబ్లీ యువజన అధ్యక్షుడు పాలది శీను , కోరు కమిటీ సభ్యులు చిన్న బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 19వ వార్డులో అక్రమంగా నమోదు చేసిన ఓటర్లను తొలగించండి

● ఓ వర్గానికి చెందిన ఓటర్ల సంఖ్య ఎక్కువగా నమోదు
● గతంలో 1650 ఓటర్లు ఇప్పుడు 2250 ఓటర్లు
● కర్ణాటక రాష్ట్ర ఓటర్లును చేర్చారు
● క్రమబద్ధీకరించాలని డిమాండ్
● వికారాబాద్ జిల్లా కార్యదర్శి జంటు పల్లి వెంకటేష్



**తాండూరు, జనవరి 4 (జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో అక్రమంగా పక్క రాష్ట్రంలో ఉన్న ఓటర్లను చేర్చారని, గతంలో ఉన్న ఓటర్ల సంఖ్య అంటే ఇప్పుడు ఎక్కువగా ఉందని వాటిని క్రమబద్ధీకరించి తొలగించాలని అవార్డు బిజెపి నేత జంటు పల్లి వెంకట్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ తాండూరు మున్సిపల్ పరిధిలో 19వ వార్డు లో రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కర్ణాటక లోని చిత్తాపూర్, చించొలి సెడం పట్టణాలకు చెందిన వ్యక్తుల ఓటర్లను తమ వార్డులో చేర్చాలని అన్నారు. గతంలో ఉన్న ఓటర్ల సంఖ్య 1650 ఉంటే ప్రస్తుతం 2250 చేరడంపై అనుమానాలకు తావిస్తుందని అన్నారు. ముఖ్యంగా ఓటర్లలో ఒక వర్గాన్ని చెందిన ఓటర్ల జాబితాలో ఎక్కువగా కనిపిస్తుందని వాటిని సరిచేయాలని డిమాండ్ చేశారు. అక్రమంగా అధికార పార్టీ నేతలపై ఈ ఓటర్ల జాబితా పొందుపై అనుమానం ఉన్నట్లుగా వెల్లడించారు. అంతేకాక పక్కలో ఉన్న వార్డులో ఉన్న ఓటర్లను కూడా తమ వార్డులో చేర్చారని అలాంటి వాటిని కూడా తొలగించాలని డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే ఓటర్ జాబితాను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు.

## శుభోదయ కాలనీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి




**హయత్‌నగర్, జనవరి 4 (జనంసాక్షి) :** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హాజరై, నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శుభోదయ కాలనీ అభివృద్ధిలో కాలనీ కార్యవర్గ సభ్యుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి, పరిష్కారానికి కృషి చేసే నాయకత్వమే కాలనీల అభివృద్ధికి బాట వేస్తుందని వారు తెలిపారు. కాలనీ అభివృద్ధి విషయంలో తమ పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, మౌలిక వసతుల కల్పన, పరిశుభ్రత, రోడ్లు, డ్రైనేజ్ తదితర అంశాల్లో కలిసి పనిచేద్దామని నూతన కార్యవర్గ సభ్యులను వారు కోరారు. శుభోదయ కాలనీని ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కార్యవర్గ సభ్యులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సేవాభావంతో పనిచేయాలని వారు ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, కాలనీ గౌరవ అధ్యక్షులు ఈటగోని నరసింహ, శ్రీనివాస్ గౌడ్, కాలనీ నూతన అధ్యక్షులు దొమ్మాటి గోపాల్, కోశాధికారి పున్న శ్రీనివాస్, కాలనీ సంక్షమ సంఘం సభ్యులు సతీష్, శ్రీనివాస్, బిజెపి నాయకులు సంఘీ అశోక్, శక్తి సింగ్, ఎర్ర శ్రీకాంత్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీ మహిళల సృజనాత్మకతకు గుర్తింపు



**హయత్‌నగర్, జనవరి 4 (జనం సాక్షి) :** మన్సూరాబాద్ డివిజన్ సహారా ఎస్టేట్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు అసోసియేషన్ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాల్గొన్నారు. ముగ్గుల పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారు మొదటి ప్రైజ్ శిరీష లావణ్య, రెండో ప్రైజ్ నిత్యా, మూడో ప్రైజ్ దివ్య లకు బహుమతులను, పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ముగ్గుల పోటీలలో కాలనీ మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. సంప్రదాయ పండుగ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా మహిళలు అందంగా ముగ్గులు వేసి, ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. తెలుగు సంప్రదాయం, సంస్కృతి, కుటుంబ విలువలను నిలబెట్టే ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, ఆనందాన్ని పెంపొందిస్తాయని అన్నారు. మహిళల సృజనాత్మకతకు వేదికగా నిలిచే ఈ తరహా కార్యక్రమాలు ప్రశంసనీయం, ఈ కార్యక్రమం వలన మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు, కాలనీ వాసుల మధ్య స్నేహభావం మరింత బలపడిందని వారు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సహారా ఎస్టేట్స్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులందరినీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మోరిశెట్టి సంతోష్ కుమార్,సహారా ఎస్టేట్స్ అసోసియేషన్ సభ్యులు సయ్యద్ జానీ, సుదర్శన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మంజుల, సరోజినీ, లక్ష్మి, సీనియర్ సిటిజన్ మెంబర్ యన్ ఆది నారాయణ రెడ్డి, ప్రసాద రావు, ప్రకాష్, వేంకటాద్రి, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఉపాధ్యాయుల హక్కుల రక్షణకు విద్యా శాఖ కృషి

● మేడిపల్లి మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి




**బోడుప్పల్, జనవరి 4 (జనంసాక్షి) :** ప్రయివేటు ఉపాధ్యాయుల హక్కల రక్షణకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని మేడిపల్లి మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బోడుప్పల్‌లోని నారాయణ ఒలింపియాడ్ స్కూల్ వద్ద జిల్లా స్థాయి టీచర్స్ సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన మేడిపల్లి బోడుప్పల్ ఏంఈవో శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ టీచర్ల సమస్యలను గుర్తిస్తుందని, వారికి కూడా హక్కులు ఉన్నాయని వాటి అమలుకు తప్పక ప్రయత్నిస్తున్నామని అన్నారు. రెండవ శనివారం సెలవు తప్పక ఇవ్వాలని, ఇవ్వని పాఠశాలల అంశం మా దృష్టికి తీసుకువస్తే ఆ స్కూల్స్‌పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యాసంస్థలు అన్ని ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించాలని ఒత్తిడి తెస్తున్నామని చెప్పారు. మరో ముఖ్య అతిథిగా హాజరైన అనురాగ్ యూనివర్సిటీ డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలు అనేకం ఉన్నాయని వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు.అలాగే టీచింగ్ ఫీల్డ్ చాలా బాధ్యతతో కూడుకున్నదని విద్యార్థులను బాగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. దేశ భవిష్యత్ విద్యారంగం మీదే ఆధారపడి ఉంటుందని ఉపాధ్యాయులు ముఖ్యం కాబట్టి సైంటిఫిక్‌గా వ్యవహరించాలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి ఏ. విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ టీచర్స్ విద్యారంగానికి చేస్తున్న సేవలు చాలా విలువైనది. అందుకే ప్రభుత్వం వీరి సమస్యలు తప్పక పరిష్కరించాలి. ఈఎస్ఐ, పి ఎఫ్, బీమాలు తప్పక ప్రతి పాఠశాల అమలు చేయాలి. ప్రైవేట్ టీచర్స్ కి ప్రభుత్వం ఒక కార్పొరేషన్, వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి దానికి ఫండ్స్ కేటాయించాలని, ప్రతి టీచర్ సర్వీస్ ను మొదటి రోజు నుంచి లెక్కకట్టాలి. అలాగే సావిత్రి బాయి స్ఫూర్తితో టీచర్స్ ఐక్యం అయ్యి పోరాడాలని పిలుపునిచ్చారు. సభ అనంతరం ఈ కార్యక్రమానికి సురేందర్ అధ్యక్షత వహించగా, అతిథులుగా టీఎల్పీఎల్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్, పి.విజయ్, నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ సత్యవాణి,డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్, హైద్రాబాద్ నాయకుడు జావేద్, రాజన్న లు హాజరుకాగా, స్కూల్ ప్రిన్సిపాల్స్ ప్రవీణ, శిరీష, సుభాషిణి, ఇంద్రారెడ్డి, లావణ్యలు, టీఎల్పీఎల్ఎఫ్ నాయకులు సుధాకర్, రవి, వేముల శ్రీనివాస్, ఇంకా ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ పాల్గొన్నారు.

## ఉప్పల్ ఆర్టీఓ కార్యాలయంలో వైద్య కంటి శిబిరం




**శామీర్‌పేట్, జనవరి 4 (జనంసాక్షి) :** రోడ్ భద్రత మాసోత్సవాల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆదేశాలు, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మార్గదర్శకత్వంలో నాలుగో రోజు ఉప్పల్ ఆర్టీఓ కార్యాలయంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో ఎంఎస్ రెడ్డి లైన్స్ ఐ హాస్పిటల్ సహకారంతో వైద్య మరియు కంటి శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై డీటీఓ రఘునందన్ గౌడ్ తో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. రోడ్ భద్రత అనేది కేవలం వాహన నిబంధనల పాటనతోనే కాకుండా డ్రైవర్ల ఆరోగ్యంతో కూడా ముడిపడి ఉందన్నారు. ముఖ్యంగా లారీలు, ఆటోలు,ప్రజారవాణా వాహనాలు నడిపే డ్రైవర్లు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండటం అత్యంత అవసరమని తెలిపారు.కంటి చూపు లోపాలు, రక్తపోటు,షుగర్ వంటి సమస్యలు రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయని పేర్కొంటూ, డ్రైవర్లు తప్పనిసరిగా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

అనంతరం డీటీఓ రఘునందన్ గౌడ్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలలో మానవ తప్పిదాలే ప్రధాన కారణమని,అందులో డ్రైవర్ల ఆరోగ్య సమస్యలు కూడా ఒక ముఖ్యమైన అంశమని అన్నారు. రోడ్ భద్రత మాసోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమాలతో పాటు ఆరోగ్య శిబిరాల నిర్వహణ ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.రవాణా శాఖ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ శిబిరంలో లారీలు,ఆటోలు నడిపే డ్రైవర్లకు సాధారణ వైద్య పరీక్షలు,రక్తపోటు,షుగర్ పరీక్షలతో పాటు కంటి పరీక్షలు నిర్వహించగా, అవసరమైన వారికిఉచిత వైద్య సలహాలు, మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు,సిబ్బంది,ఎంఎస్ రెడ్డి లైన్స్ ఐ హాస్పిటల్ ప్రతినిధులు,డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హయత్‌నగర్ డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధే లక్ష్యం

**హయత్‌నగర్, జనవరి 4 (జనం సాక్షి) :** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని తిరుమల హౌసింగ్ కాలనీలో సుమారు 31.40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తిరుమల హౌసింగ్ కాలనీ ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న సీసీ రోడ్ల నిర్మాణం నేడు పూర్తవడం ఎంతో సంతోషకరమని వారు తెలిపారు. నాణ్యత, ప్రమాణాలతో ఈ రోడ్లు నిర్మించామని, వీటివల్ల కాలనీవాసులకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారుతాయని అన్నారు. హయత్ నగర్ డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని వారు స్పష్టం చేశారు. తాను కార్పొరేటర్‌గా బాధ్యతలు స్వీకరించి దాదాపు ఐదు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా తిరుమల హౌసింగ్ కాలనీతో పాటు కట్ట మైసమ్మ కాలనీ, షిరిడి నగర్, పర్వత్ నగర్ తదితర పరిసర కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నానని వారు తెలియజేశారు. లోతట్టు ప్రాంతాలైన కట్ట మైసమ్మ కాలనీ, తిరుమల హౌసింగ్ కాలనీల్లో వరద నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు బాధ్యతలు స్వీకరించిన తొలి ఏడాదిలోనే వరద నీటి కాలువల నిర్మాణం చేపట్టామని వారు గుర్తు చేశారు. ప్రస్తుతం డీలిమిటేషన్ ప్రక్రియ కొనసాగుతున్న కారణంగా అభివృద్ధి పనులకు కొంత ఆలస్యం జరుగుతోందని, అయితే ఈ ప్రక్రియకు అసెంబ్లీ ఆమోదం లభించిన నేపథ్యంలో రాబోయే మూడు నుంచి నాలుగు నెలల్లో గ్రేటర్ ఎన్నికలు సమీపిస్తున్నాయని తెలిపారు. ఎన్నికలకు ముందే తిరుమల హౌసింగ్ కాలనీలో మిగిలి ఉన్న వీధులలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని వారు కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పర్వతం మల్లారెడ్డి , కాలనీ అధ్యక్షులు మాలవత్ దేవోజీ నాయక్, ప్రధాన కార్యదర్శి మాదగోని రమేష్ గౌడ్, కె.



వీరస్వామి, కోలా శ్రీనివాస్, జి. వీరభద్ర రెడ్డి, పర్వతం శ్రీనివాస చారి, బి. శ్రీనివాసులు, కె. శ్రీనివాస్ నాయక్, ఆర్ వెంకటేశం గౌడ్, బి. పుల్లారావు, జి. రాజశేఖర్ రెడ్డి, వి. వంశీ, బి. లింగం, బి. యాదగిరి, సిద్ధయ్య, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ చరిత్ర పుటల్లో నిలిచిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ

● సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి



**మొయినాబాద్, జనవరి 4 (జనంసాక్షి) :** భారతదేశ చరిత్ర పుటల్లో నిలిచిన పార్టీ ఏదైతే ఉందంటే అది భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి పేర్కొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ రెండవ రోజు ప్రచార జీపు యాత్ర మొయినాబాద్ మండలం వెంకటపూర్ గ్రామం నుంచి ప్రారంభమైంది. మండలంలోని అన్ని గ్రామాలు తిరుగుతూ మొయినాబాద్ మండల కేంద్రంలో మండల పార్టీ కార్యదర్శి శ్రీనివాస్ అధ్యక్షతన కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే.రామస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో 1925లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కాన్పూర్ పట్టణంలో డిసెంబర్ 26న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించిందని, నాటి స్వసంత్ర పోరాటంలో ముఖ్య భూమిక పోషించి సంపూర్ణ స్వతంత్రం కోసం పోరాటాలు నిర్వహించిన పార్టీ సిపిఐ అని కొనియాడారు. షాహిద్, భగత్ సింగ్, రాజ్ గురు లాంటి యువ కమ్యూనిస్టులు స్వతంత్ర పోరాటంలో ఉరికంబాలికిన ప్రాణాలర్పించిన వెనుతిరుగని పోరాటాలు నడిపి స్వతంత్రం వచ్చేవరకు పోరాడిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ నవాబు పాలనలో ఉన్న సందర్భంగా రజాకాలకు జాగిర్దాలకు జమీందారులకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటాన్ని నడిపి రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మఖ్దూమ్ మొహోదిన్, షేక్ బద్గగి, లాంటివారు ఎంతోమంది సాయుధ పోరాటని నాయకత్వం వహించారని సాకలి ఐలమ్మ దొడ్డి కొమరయ్య లాంటివారు ఎంతోమంది 4500 మంది సాయిధ పోరాటంలో అమరులయ్యారని తెలిపారు. చరిత్రలేని పార్టీలెన్నో భారతదేశంలో పుట్టాయి కాలగర్భంలో కలిసిపోయ్యయన్ని భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రం 100 సంవత్సరాల నుంచి పేద ప్రజల పక్షన బలహీనవర్గాల పక్షన నేటికీ పోరాడుతుందని అన్నారు. భారతదేశంలో కులతత్వ, మతతత్వ పార్టీలు రాజ మేలుతూ ప్రజలకు అనేక రకమైన ఇబ్బందులు కలిగిస్తున్నాయని ప్రజలందరూ ఐక్యమత్యంతో మతతత్వ పార్టీలపై తిరగబడి పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జనవరి 18 ఖమ్మం పట్టణంలో 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ ఉంటుందని, మొయినాబాద్ మండలం నుంచి కూడా పెద్ద ఎత్తున బహిరంగ సభకు హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం ప్రబులింగం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ, బికేఎంయు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య, ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుధాకర్ గౌడ్, ఎండి జలీల్, వెంకటయ్య, కళాకారుడు నరసింహ, రాములు, మల్లేష్, పాండు, నరసింహులు, వెంకటమ్మ, భాగ్యమ్మ, సుశీల, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



**ఊర్కొండ, జనవరి 4 (జనంసాక్షి) :** మహబూబ్నగర్ పార్లమెంట్ బిజెపి సభ్యురాలు డి.కె. అరుణని రాశీరెడ్డి పల్లి సర్పంచ్ ఓర్సు అలివేల ఆంజనేయులు ఆదివారం ఎంపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామ్ రెడ్డి పల్లి గ్రామంలోని పలు సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఎంపీ సానుకూలంగా స్పందించినట్టు సర్పంచ్ ఓర్సు అలివేల ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఓర్సు అలివేల ఆంజనేయులు మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు పునరుద్ధరణ గతంలో నడిచిన విధంగా కల్వకుర్తి –రామ్ రెడ్డి పల్లి – తలకొండపల్లి రూట్లో బస్సును తిరిగి నడపాలని ఈ సమస్య పరిష్కారానికి తక్షణమే స్పందించిన ఎంపీ,సంబంధిత ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కి లేఖ ద్వారా ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. రామ్ రెడ్డి పల్లి గ్రామంలో ఉన్న ఇతర మౌలిక వసతుల సమస్యలను కూడా ఈ సందర్భంగా చర్చించగా ఎంపీ అరుణమ్మ సానుకూలంగా స్పందించారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి,సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఎగరడం ఖాయం

**వనపర్తి బ్యూరో, జనవరి 4 (జనం సాక్షి) :** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని వనపర్తి మున్సిపల్ బిజెపి ఎలక్షన్ కన్వీనర్ రాకాసి లోక్నాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహకా సమావేశం ను లోకనాథ్ రెడ్డి స్వగృహంలో వనపర్తి పట్టణ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో రానున్న మున్సిపాలిటీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పార్టీ అధిష్ఠానం నిర్ణయించిన ప్రకారం,వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ మాట్లాడుతూ వనపర్తి మున్సిపాలిటీ ఎలక్షన్ కన్వీనర్‌గా రాకాసి లోకనాథ్ రెడ్డి,కో-కన్వీనర్‌గా శ్రీశైలం బచ్చు రాములు నియమితులైనట్లు అధికారికంగా ప్రకటించారు. సమావేశంలో పాల్గొన్న పార్టీ నాయకులు మాట్లాడుతూ, కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షమ పథకాలను ప్రజలందరికీ వివరించి, మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీని ఘన విజయం దిశగా నడిపించేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని



పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రతి వార్డు స్థాయిలో బూత్ కమిటీల బలోపేతం, ఇంటింటి ప్రచారం, యువత-మహిళల భాగస్వామ్యం పెంచడంపై ప్రత్యేకంగా చర్చించారు. వనపర్తి మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగరేయడమే లక్ష్యంగా సమిష్టిగా పనిచేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి, బాసెట్టి శ్రీనివాసులు, బండారు కుమారస్వామి, సీతారాములు, మాజీ పట్టణ అధ్యక్షులు,సుమిత్రమ్మ, జిల్లా కార్యదర్శి జంగం సురేందర్, ఆగు పోగు కుమార్, సరోజ కాటమొని కృష్ణ గౌడ్, బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్,వెంకటేష్ నాయుడు,ఎసి మోర్చా జిల్లా అధ్యక్షుడు గంధం ప్రవీన్,పట్టణ ప్రధాన కార్యదర్శి సుగూరు లక్ష్మ, రాములు, కవిత, రాయన్న సాగర్, పియం రాము, పికిల్లి రాములు, కేశవాచారి, మంజుల గోపాల్ యాదవ్, రాఘవేంద్ర నాయుడు, కొమ్ము శ్రీనివాసులు, మహేష్ గౌడ్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు దంతోజు నవీన్, నల్లవతుల అరవింద్, ఉందే కోటి అంజి, కడమంచి శివ, గగనం శివ, కోన శ్రీకాంత్, చిన్న రాయుడు, పవన్, యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు మండల రాజు, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షుడు ఎన్. రవికుమార్, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు చాణక్య తదితరులు బూత్ స్థాయి అధ్యక్షులు కార్యకర్తలు బీజేపీ పట్టణ శాఖ నాయకులు, సీనియర్ కార్యకర్తలు, యువ మోర్చా, మహిళా మోర్చా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రొయ్య చేప పిల్లలను విడుదల చేసిన నాగర్‌దొడ్డి సర్పంచ్



**మల్దకల్, జనవరి 4 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం నాగర్ దొడ్డి గ్రామంలో ఉన్న రిజర్వాయర్‌లో ఒక లక్ష 50 వేల రొయ్య, చేప పిల్లలను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ కె.వెంకటేశ్వరమ్మ సత్యన్న,ఉప సర్పంచ్ జార్జి, జిల్లా మత్స్యశాఖ అధికారిని షకీలా భాను,గ్రామకార్యదర్శి తిరుమలయ్య, నాయకులు మహేష్, రాముడు, ఏసేపు,గ్రామ వార్డు సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్స్యకారులు పెంపకం వల్ల కులవృత్తిని నమ్ముకొని జీవనోపాధి పొందాలని, ప్రభుత్వం రిజర్వాయర్లోని విడుదల చేస్తుందన్నారు. దీనివల్ల అనేక కుటుంబాలు జీవనాధారం పొందుతున్నారని అన్నారు.

## అప్పుల బాధతో పురుగుల మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య

**కోహెడ, జనవరి 4 (జనం సాక్షి) :** మండలంలోని గుండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పిల్లి నాగమల్లు 45 సంవత్సరాలు తండ్రి రాజయ్య అను అతడు గ్రామంలో వ్యవసాయము చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. అదే క్రమంలో వ్యవసాయము చేసేందుకు బోర్లు వేయించాడు. బోర్లు వేయించిన క్రమంలో అప్పులు అయినాయి. అలాగే ట్రాక్టర్ కూడా ఫైనాన్స్ లో ఉండడంతో ఫైనాన్షియర్ల వేధింపులు సైతం తోడవడంతో తీవ్ర మానసికంగా కృంగిపోయిన అతను మద్యం మత్తులో శుక్రవారం రాత్రి 9:30 గంటల సమయంలో పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేశాడు. పురుగుల మందు సేవించిన విషయం భార్యకు ఫోన్లో తెలుపగా ఇరుగు పొరుగు వారి సహాయంతో అతనిని సిద్దిపేట ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్ లోని గాంధీ హాస్పిటల్ కు తరలించారు. వైద్యం అందిస్తుండగా శనివారం రాత్రి 9:30 గంటల ప్రాంతంలో అతడు చనిపోయినాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కోహెడ ఎస్సై పుల్లా అభిలాష్ తెలిపారు.

## ఎస్‌టియుటిఎస్ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**మల్దకల్, జనవరి 4 (జనంసాక్షి) :** జోగులాంబగద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా జోగులాంబ గద్వాల జిల్లా స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ 2026 సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ మొట్టమొదటి ఉపాధ్యాయ సంఘం అయిన ఎస్టీయూటీఎస్ సంఘ క్యాలెండర్‌ను తన చేతుల మీదుగా ఆవిష్కరించడం సంతోషాన్నిస్తుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయ సంఘాలు చొరవ చూపాలని చెప్పారు. భవిష్యత్తు తరాన్ని నిర్మించే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉన్నదని, ఉపాధ్యాయులు నైతిక విలువలతో కూడిన విద్యను, క్రమశిక్షణను విద్యార్థులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు యం.డి.యూనుస్ పాషా, జిల్లా ప్రధానకార్యదర్శి పులిపాటి లక్ష్మణ్,జిల్లా మండలాల బాధ్యులు నాయకులు సురేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపురంలో ఐమాక్స్ లైట్లు ప్రారంభించిన సర్పంచ్ కేశమల్ల అనూష కృష్ణ



**వెల్దండ, జనవరి 4 (జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి ఎంపీ మల్లు రవి నిధుల ద్వారా మంజూరైన ఐమాక్స్ లైట్లను గ్రామ సర్పంచ్ కేశ మల్ల అనూష కృష్ణ గ్రామంలోని పదవ వార్డులో ఆదివారం ఐమాక్స్ లైట్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ చెన్నోజు ప్రసాద్ చారి, మరియు వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# హార్ట్ ఫుల్‌నెస్ ఆధ్వర్యంలో పరుగు పందెం పోటీలు

**ఖిల్లా ఘనపురం, జనవరి 4 (జనం సాక్షి) :** ఖిల్లా ఘనపురం మండల కేంద్రం లోని హార్ట్ ఫుల్నెస్ ఆధ్వర్యంలో పరుగు పందెం పోటీలను దీర్ఘయువు ఆధ్వర్యంలో లో ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ పరుగు పందెం స్థానిక యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, 500 మీటర్స్ బాలికల విభాగంలో లో మొదటి బహుమతి ఎస్. నందు, కాగా రెండవ బహుమతి ఆర్. స్రవంతి, మూడవ బహుమతి ఎం. నవ్య,500 మీటర్స్ పురుషుల విభాగంలో మెదటి స్థానం ఎం. రమేష్, రెండొవ బహుమతి కార్తీక్, మూడోవా బహుమతి జి. జగన్ వన్ కె. ఎం. పరుగు పందెం లో బాలికల విభాగం లో మొదటి బహుమతి చందన, రెండొవ బహుమతి శిరీష, మూడోవా బహుమతి నందిని, పురుషుల విభాగం లో మొదటి బహుమతి ఎం. శివ రెండొవ బహుమతి వి. ప్రవీణ్,మూడోవా బహుమతి జి. శ్రీరామ్, రెండు కిలోమీటర్స్ పరుగు పందెం లో ఎం. శివ రెండొవ బహుమతి రాజేష్, మూడోవా బహుమతి ఎస్. శ్రీను నాయక్, లకు ఈ సమావేశం ముఖ్య అతిధి గా హార్ట్ ఫుల్నెస్ జోనల్ కోఆర్డినేటర్ కృష్ణ రావు, లలిత పాల్గొని వారి చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం ఇటీవలే జరిగిన స్థానం సంస్థల సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులకు కూడా ఈ సందర్భంగా వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆగారం పద్మమ్మ, ఉప సర్పంచ్ గోనెలా మంజుల, నాయకులు క్యామా రాజు, దేవేందర్, ప్రకాష్, దీర్ఘయువు, రవి



నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు వాలీబాల్ కిట్ అందజేత

**వెల్దండ, జనవరి 4 (జనంసాక్షి) :** గ్రామంలోని యువకులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని వార్డు సభ్యులు లస్కర్ అఖిల వెంకటేష్ తన సొంత డబ్బుతో క్రీడాకారులకు వాలీబాల్ కిట్ ను గ్రామ సర్పంచ్ సత్తూరి ప్రసాద్ గౌడ్, మాజీ ఎంపీటీసీ చల్ల వెంకట్ రెడ్డిల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఉప సర్పంచ్ చొప్పరి రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసోజు బ్రహ్మచారి, వెల్దండ వాసవి క్లబ్ అధ్యక్షులు ఆలంపల్లి కృష్ణ, వార్డు సభ్యులు అందోజు శిరీష శ్రీనివాస్ చారి, బుడ్డం వెంకటయ్య, పోలే అర్జున్ మరియు కాంగ్రెస్ పార్టీ



నాయకులు ,కార్యకర్తలు, గ్రామ యువకులు ,క్రీడాకారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆకాంక్షలు నెరవేర్చుదాం

**బోడుప్పల్, జనవరి 4 (జనంసాక్షి) :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ముని మనుమడు భీమ్ రావు యశ్వంత్ అంబేద్కర్ హైదరాబాద్ నగరానికి వచ్చిన సందర్భంగా బోడుప్పల్ ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ రాపోలు రాములు, అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య తదితరులు భీమ్ రావు యశ్వంత్ అంబేద్కర్ ను బోడుప్పల్ కు ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బోడుప్పల్ సర్కిల్లోని అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా భీమ్ రావు యశ్వంత్ అంబేద్కర్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో వాడవాడల అంబేద్కర్ విగ్రహాలు ఉండడం చాలా సంతోషకరమని, అంబేద్కర్ ఆశయాల కోసం ఆకాంక్షల కోసం చాలామంది మేధావులు, సంఘసంస్కర్తలు, నాయకులు కృషి చేస్తున్నారని, నేటి రాజకీయ పార్టీలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగ



ఫలితంగా వచ్చిన ఓటు ద్వారానే మనుగడ కొనసాగిస్తూ, ఆయన ఆకాంక్షలు నెరవేర్చకుండా మరిస్తున్నారని అన్నారు. అదేవిధంగా 359 వారాలుగా విజయవంతంగా ప్రతి ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పిస్తున్న అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్యను, ఆయన బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, బోడుప్పల్ ఫెడరేషన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల గోడపత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**ఊర్కొండ, జనవరి 4 (జనం సాక్షి) :** మండలంలోని ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల గోడపత్రికను జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదివారం రోజు ఆవిష్కరించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనవరి 17 నుండి 24 వరకు జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని, బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని, అన్ని శాఖల అధికారులతో సమన్వయంగా పనిచేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పాలకమండలి, ఆలయ అధికారులకు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయకమిటీ చైర్మన్ నారెడ్డి సత్యనారాయణ రెడ్డి, పాలక మండలి సభ్యులు, కార్య నిర్వహణ అధికారి సత్య చంద్రారెడ్డి, అర్చకులు, అధికారులు, గ్రామ సర్పంచ్ ,వార్డ్ నెంబర్లు మాజీ సర్పంచులు ,తదితరులు పాల్గొన్నారు.

## వెనిజులాపై అమెరికా దురాక్రమణను ఆపండి



**బొంరాస్‌పేట, జనవరి 4 (జనంసాక్షి) :** దుద్యాల మండల కేంద్రంలో ఆదివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు బుస్స చంద్రయ్య మాట్లాడారు. వెనిజులాలోని వివిధ ప్రదేశాలపై అమెరికా బాంబు దాడి చేయడం ద్వారా చేపట్టిన దురాక్రమణ చర్యను పార్టీ పరంగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అమెరికా దురాక్రమణాలను ఖండిస్తూ ఐక్యరాజ్యసమితి భద్రత మండలి ఒక తీర్మానాన్ని ఆమోదించాలని, వెనిజులాపై తన దురాక్రమణాన్ని వెంటనే ఆపాలని, అమెరికాపై అంతర్జాతీయ ఒత్తిడి పెంచాలని సిపిఎం పార్టీ పరంగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మల్లయ్య,వెంకటయ్య,అంజయ్య,నర్సింలు, కిషన్ నాయక్, రాములు,తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

- **సిపిఐ పార్టీ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి**
- **సిపిఐ జిల్లా కార్యదర్శి తాజుద్దీన్**

**సంగారెడ్డి, జనవరి 4 (జనం సాక్షి) :** సిపిఐ పార్టీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభిస్తుందని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి తాజుద్దీన్ పేర్కొన్నారు. ఆదివారం సదాశివపేట పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాజుద్దీన్ మాట్లాడుతూ... ఆదివారం నిర్వహించిన పార్టీ సభ్యత్వానికి విశేష స్పందన లభించిందన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి కావడంతో 2026 నూతన సభ్యత నమోదు సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం తాజుద్దీన్ మాట్లాడుతూ ఈ దేశంలో సిపిఐ పుట్టి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ సభ్యత్వానికి ప్రజలు ఆసక్తి చూపుతున్నారన్నారు. సదాశివపేట మండల ప్రాంతంలో గతం కంటే ఎక్కువ సభ్యత్వం నమోదు చేపట్టాలని కార్యకర్తలకు దిషా నిర్దేశం సూచించడం జరిగిందన్నారు. పార్టీ ఆవిర్భావించిన 100 సంవత్సరాలలో అనేక ఉద్యమాలు చేపట్టి ప్రజా ప్రజా సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం సిపిఐ పార్టీ పోరాడుతూనే ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం సిపిఐ పార్టీ సభ్యత్వం అందజేశారు.కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎం గంగమ్మ, పూలమ్మ , సరస్వతీ, ముస్తఫా, శివాలిల,



రహీమా, వహీదా తదితరులు పాల్గొన్నారు.

# శంకుస్థాపనలకే పరిమితమైన అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలి

**హుస్నాబాద్, జనవరి 4 (జనంసాక్షి) :** హుస్నాబాద్ పట్టణంలో అభివృద్ధి పనుల పేరిట వార్డులలో చేపట్టాల్సిన సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణాలు శంకుస్థాపనలకే పరిమితమై ఉన్నాయని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 7, 11, 14వ వార్డుల్లో శంకుస్థాపన శిలాఫలకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే, గౌరవ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు పట్టణంలోని 20 వార్డుల్లో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణాల కోసం ఆర్భాటంగా శంకుస్థాపనలు చేసినప్పటికీ, సంవత్సరం గడిచినా కొన్ని వార్డుల్లో పనులు పూర్తి కాలేదని, మరికొన్ని వార్డుల్లో ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదని విమర్శించారు. మంత్రి హుస్నాబాద్‌కు వచ్చిన ప్రతిసారి ప్రజల దృష్టి మళ్లించేందుకు ఆర్భాటాలు చేయడం తప్ప, పెండింగ్ అభివృద్ధి పనులపై ఎలాంటి పట్టింపు చూపడం లేదని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని మినహాయిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హుస్నాబాద్ పట్టణంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి ఏదీ జరగలేదన్నారు. హుస్నాబాద్ పట్టణం రోజురోజుకు విస్తరిస్తూ జనాభా పెరుగుతున్న నేపథ్యంలో, దానికి తగ్గట్టుగా మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచినా, హుస్నాబాద్ పట్టణ అభివృద్ధికి ఎంత నిధులు తీసుకువచ్చిందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కనీసం పట్టణంలో కొనసాగుతున్న జాతీయ రహదారి (ఎన్‌హెచ్) పనులను కూడా పూర్తి చేయించలేని పరిస్థితి ఉందన్నారు. అభివృద్ధి పనుల పేరిట శంకుస్థాపన చేసిన పనులను వెంటనే



ప్రారంభించాలని, లేకపోతే బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షన ఉద్యమాలు చేపడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మల్కి రెడ్డి మోహన్ రెడ్డి, యాస శ్రీనివాస్, మేకల వికాస్ యాదవ్, పూదరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ క్యాలండర్ ఆవిష్కరణ



**చిన్న శంకరంపేట్, జనవరి 4 (జనం సాక్షి) :** ముదిరాజ్ క్యాలండర్ ఆవిష్కరణ మెదక్ జిల్లా ముదిరాజు జేఏసీ కమిటి ఆధ్వర్యంలో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జిల్లా జేఏసీ కమిటీ అధ్యక్షుడు బండి గోపాలకృష్ణ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ఎల్లా బోయిన ఆంజనేయులుముదిరాజ్, నిర్మల దేవి మహిళా అధ్యక్షరాలు, శెట్టి నరసింహులు జిల్లా కార్యదర్శి, చింతల దశరథ్ రాష్ట్ర కార్యదర్శి, భాదన లక్ష్మయ్య, కర్ణం రవీందర్ గౌరవ అధ్యక్షులు, మెదక్ జిల్లా ఎరిసాలమ్మ మహిళా ప్రధాన కార్యదర్శి, ముదిరాజ్ పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి అహర్నిశలు కృషి

- అంచెలంచెలుగా నిధులు మంజూరు
- భవిష్యత్ అవసరాలకనుగుణంగా పనులు
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి) : భూపాలపల్లి పట్టణ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ కాలనీ, మంజూరునగర్లో రూ. 10కోట్లతో ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ బ్యాలెన్స్ పనులు, ఆడిటోరియం బ్యాలెన్స్ పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. భవిషత్తు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. సదరు కాంట్రాక్టర్లు పనులను సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణ అభివృద్ధికి అంచెలంచెలుగా నిధులు మంజూరు చేయిస్తూ, భవిష్యత్ అవసరాల కోసం పనులు చేపట్టి, సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో మరిన్ని నిధులతో పట్టణాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ లీడర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం రేగొండ మండలం కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి ఆలయ అభివృద్ధి పనుల పురోగతి, స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సమీక్షా సమావేశం నిర్వహించి, తగు సూచనలు చేశారు.

# హృతిక్ రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘన్ పూర్, జనవరి 04 ( జనం సాక్షి ) : చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన తోకల హృతిక్ రెడ్డి (25) ఇటీవల జర్మనీ లో ప్రమాదవశాత్తు మరణించగా వారి కుటుంబ సభ్యులను మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘన పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించారు. ఈ సందర్భంగా కడియం శ్రీవారి మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యశించడానికి వెళ్లిన హృతిక్ రెడ్డి జర్మనీలో తను నివాసం ఉంటున్న అపార్ట్మెం ట్ లో సంభవించిన అగ్ని ప్రమాదం కారణంగా మరణించడం అత్యంత బాధాకరమని అన్నారు. మంచి భవిష్యత్ ఉన్న హృతిక్ రెడ్డి ఆకస్మిక మర ణం తీవ్రంగా కలిచివేసిందని తెలిపారు. ఇలాంటి కష్ట సమయంలోనే ధైర్యాన్ని కోల్పోకూడదని హృతిక్ రెడ్డి తల్లిదండ్రులను ఓదార్చారు. భారత రాయబార కార్యాలయంతో ఎంపీ డాక్టర్ కడియం కావ్య సంప్రదింపులు చేస్తున్నారని తెలిపారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. హృతిక్ రెడ్డి మరణం పట్ల సంతాపం తెలిపిన ఎమ్మెల్యే వారికుటుంబ సభ్య లకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్యే తో పాటు చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, స్థానిక సర్పంచ్ లావణ్య మల్లారెడ్డి, నాయకులు బొమ్మిశెట్టి బాల రాజు, గడ్డమీది సురేష్, పోలపల్లి రంజిత్ రెడ్డి, మాదిరెడ్డి యశ్వంత్ రెడ్డి, మండల నాయకులు, ఇతర ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు భవనాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

- హైకోర్టు న్యాయమూర్తులు



నిర్మల్ బ్యూరో, జనవరి 4 (జనంసాక్షి) : నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం చించోలి.బి గ్రామ సమీపంలో నూతన కోర్టు భవనాల నిర్మాణానికి హైకోర్టు న్యాయమూర్తులు సుజన, లక్ష్మణ్, నర్సింగ్ రావు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ, కోర్టు భవనాల నిర్మాణాలను నిర్ణిత గడువులో పూర్తి చేసి ప్రజలకు త్వరిత న్యాయ సేవలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆధునిక మౌలిక సదుపాయాలతో కోర్టులు బలోపేతం అవుతాయని తెలిపారు. జిల్లాలో ప్రధాన న్యాయస్థానం సహా సివిల్, సెషన్స్, పోక్సో, ఎస్సీ, ఎస్టీ, ఫ్యామిలీ కోర్టులతో కలిపి మొత్తం 12 న్యాయస్థానాల భవనాలు నిర్మించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్పీ జానకి షర్మిల, అదనపు ఎస్పీలు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులు, న్యాయమూర్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంను కలిసిన ఆడే గజేందర్

- నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి



నెరడిగొండ, జనవరి4 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయంలో ఆదివారం రోజున బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు,అలాగే పెండింగ్లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాల పరిష్కారంపై చర్చించి సీఎం దృష్టికి తీసుకెళ్లారు..

# కళాకారుల ఐక్యతతోనే హక్కులు సాధించుకుందాం



నిర్మల్ బ్యూరో, జనవరి04 (జనంసాక్షి) : నిర్మల్ పట్టణ ఆర్టిస్ట్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యుల సన్మాన కార్యక్రమం తెలంగాణ ఆర్టిస్టు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ ఆర్టీసీ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు తాడేపల్లి రాజేష్ కళాకారులు ఐక్యంగా నిలబడి తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు గాజుల రాము కళాకారుల ఉపాధి, ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని తెలిపారు. జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ రాజేందర్ గౌడ్ జిల్లాలోని కళాకారుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివాసీ బీజాల సుందర శిల్పాలతో సమ్మక్క సారలమ్మ ఆలయ ప్రాంగణం

- గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు శాశ్వత చిరునామా
- చరిత్రలో కని విని ఎరుగని రీతిలో మేడారం జాతర నిర్వహణ
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి





ములుగు బ్యూరో, జనవరి 4 (జనంసాక్షి) : ఆదివాసీ బీజాల సుందర శిల్పాలతో మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ ప్రాంగణం గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు శాశ్వత చిరునామాగా నిలుస్తుందని,చరిత్రలో కనీ విని ఎరుగని రీతిలో ప్రజా ప్రభుత్వం మేడారం జాతరను నిర్వహించడానికి సంకల్పించుకుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం నకు హెలికాప్టర్ లో చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,మహబూబాబాద్ ఎస్పీ శబరిష్, భూపాలపల్లి ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా,పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ లతో కలిసి ఆలయ ప్రాంగణ ల్యాండ్ స్కేపింగ్ పనులను,ప్రధాన ఆర్చి నిర్మాణ పనులు, హరిత హోటల్ జంక్షన్ సుందరీకరణ, రహదారి నిర్మాణ పనులను, జంపన్న వాగు స్నాన ఘట్టాలను, లెవెలింగ్ పనులను, నీటి నిల్వ కోసం ఏర్పాటు చేస్తున్నా ఆనకట్టల నిర్మాణ పనులను పరిశీలించారు. జంపన్న వాగు వద్ద ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి బ్యాంబు చికెన్ క్యాంటీన్ ను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి,మంత్రి దనసరి అనసూయ సీతక్క, కలెక్టర్ దివాకర టి.ఎస్ లతో కలిసి ప్రారంభించారు. అనంతరం మంత్రులు ఎం పి బలరాం నాయక్ తో కలిసి మేడారంలోని హరిత హోటల్ లో సంబంధిత శాఖల ఉన్నత స్థాయి అధికారులతో గుత్తేదారులతో మేడారం జాతర అభివృద్ధి పనుల పురోగతి పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ ప్రాకారం పిటి బీమ్స్ అమరికా పనులను,గద్దెల రాతి స్తంభాలపై బ్రాకెట్ లను త్వరిత గతిన ఏర్పాటు చేయాలని, ఆలయ ప్రాంగణ, జాతర సివిల్ వర్క్స్, క్యూ లైన్స్ షేడ్స్ నిర్మాణం మొత్తం జనవరి 12వ తేది వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. నూతనంగా నిర్మించిన రహదారులకు ఇరువైపులా సైడ్ బర్మలను ఏర్పాటు చేయాలని పబ్లిక్ స్థలాలను ప్రైవేట్ వ్యక్తులు దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి చూస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మేడారం జాతర చుట్టూ ప్రక్కల ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య రాకుండా బోర్ వెల్స్ చేతి పంపులు ఏర్పాటు చేయాలని, మేడారం ప్రాంతం సంక్రాంతి పండుగ ముందు నుంచి జనవరి 31 వరకు విద్యుత్ కాంతుల వెలుగులతో భక్తులకు కనిపించాలని వాటికోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబధిత అధికారులకు సూచించారు. జాతర పరిసరాలను జోన్స్, సెక్టార్స్ వారిగా సిబ్బందిని ఏర్పాటు చేసుకొని పారిశుధ్య పనులను చేపట్టాలని , పనుల విషయం లో నిర్లక్ష్యం వహిస్తే అధికారులు ఐనా గుత్తేదారులకు ఐనా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అనంతరం మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, ఎంపి బలరాం నాయక్‌లు శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకొని, ఆలయ అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ దేశ చరిత్రలోనే కాదు ప్రపంచ చరిత్రలో గిరిజనులు సాంప్రదాయ బద్ధంగా, కోట్లాదిమంది గిరిజనేతరులు ఆరాధ్య దైవంగా పూజించే సమ్మక్క సారలమ్మ ఆలయ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. అనుకున్న గడువులోగా ఆలయ పునరుద్ధరణ పనులు సాగుతున్నాయి. ఈనెల 20వ తేదీలోగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకరోజు ముందే ఇక్కడికి వచ్చి రాత్రి బస చేసి తెల్లవారి ఉదయం ఆలయ పునరుద్ధరణ పనులు పూర్తయిన సందర్భంగా ప్రారంభించుకునే కార్యక్రమం చేపట్టబోతున్నామని తెలిపారు. సమ్మక్క సారలమ్మ భక్తులు సంతోషపడే విధంగా శుభవార్తగా ఈ విషయాన్ని తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం జాతరను పురస్కరించుకొని ప్రతి జాతరకు వచ్చే దాని కంటే కూడా తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశంలోని రాష్ట్రాలకు చెందిన కోట్లాదిమంది భక్తులు సమ్మక్క సారలమ్మ జాతరకు విచ్చేస్తున్నారని,దానికి తగ్గట్టుగా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. సమ్మక్క సారలమ్మ జాతరలో మౌలిక వసతులతో పాటు అన్ని ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని పేర్కొన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఇక్కడే ఉండి పునరుద్ధరణ పనులను పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. ఆలయ పునరుద్ధరణ పనులు అనుకున్న సమయానికి పూర్తి చేసే విధంగా కృషి చేస్తున్నారు. అమ్మవార్ల దయతో ఆలయ పునరుద్ధరణ పనుల కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఛాలెంజ్ గా తీసుకొని చేపట్టిందని, తక్కువ సమయంలో రాతితో 200 సంవత్సరాల వరకు చెక్కుచెదరకుండా ఉండే విధంగా ఆలయ పునరుద్ధరణ పనులు చేపట్టాం అని స్పష్టం చేశారు. ఆలయ పునరుద్ధరణ పనులు ప్రారంభించుకున్నది మొదలుకుని అధికారులు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, మీడియా మిత్రులు ఎంతో సహకరిస్తున్నారని అన్నారు. ఆలయ పునరుద్ధరణ పనులు వేగవంతంగా సాగే విధంగా సహకరిస్తున్న, సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్న అని అన్నారు. అనంతరం హెలిప్యాడ్ లో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క,ఎంపి బలరాం నాయక్ లు హైదరాబాద్ కు బయలు దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా,మహబూబాబాద్ ఎస్పీ శబరిష్, భూపాలపల్లి ఎస్పీ శిరీషెట్టి సంకీర్త్,ఏఎస్పీ మనన్ భట్,అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) సిహెచ్ మహేందర్ జి,(స్థానిక సంస్థలు) సంపత్ రావు, ఓఎస్డి శివ ఉపాధ్యాయ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ అండ్ బిఈ ఎన్సి, ఆర్డీఓ వెంకటేష్, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, జిల్లా అధికారులు, ఆర్కిటెక్చర్, గుత్తేదారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మృతి



మరిపెడ జనవరి 4 (జనంసాక్షి) : మరిపెడ మండలంలోని బురాన్పురం గ్రామం వద్ద రోడ్డు సైడ్ ఉన్న సిగ్నల్ స్తంభానికి ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది పోలీసులు తెలిపిన కథనం ప్రకారం ఖమ్మం జిల్లా తిరుమల పాలెం మండలం బచ్చోడు గ్రామంలో తండ కు చెందిన ధారావత్ రవీందర్ అనే వ్యక్తి నేషనల్ హైవే 365 పై మరిపెడ నుండి కాకరవాయి వెళ్లే క్రమంలో బురహాన్ పురం మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి సిగ్నల్ స్తంభాన్ని ఢీకొట్టడంతో రవీందర్తలకు తీవ్రంగా గాయాలయి అక్కడికక్కడే మృతి చెందాడని ఎస్ఐ ఈ. వీరభద్రరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ హైవేపై అతివేగం హెల్మెట్ లేని ప్రయాణం మద్యం సేవించిన ప్రయాణం ప్రాణాంతకం అని మనం చేసే పొరపాటు వల్ల ఇతరులకు కూడా బలవుతారని తప్పనిసరిగా వాహన చోదకులు హెల్మెట్ ధరించి సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపాలని మూలమలుపులు రోడ్డు క్రాసింగ్లు వద్ద తమ వాహన వేగాన్ని తగ్గించుకొని గమనిస్తూ వెళ్లాలని సూచించారు అదేవిధంగా హైవే పై అతివేగంగా వస్తున్న వాహనాలను గ్రామాల నుంచి హైవేకు అనుసంధానమైన రోడ్లలో జాగ్రత్తగా గమనించి రోడ్డు దాటాలని వారు అన్నారు

# కలహాలతో భర్త ఆత్మహత్య



మరిపెడ జనవరి 4 (జనంసాక్షి) : మరిపెడ మండలం లోని తాళ్ల ఊకల్ గ్రామానికి చెందిన కలంచర్ల నవీన్ కు తన మేన కూతురుతో సంవత్సరం క్రితం వివాహం జరిగింది పెళ్లయిన కొద్ది రోజుల నుండి వారిద్దరి మధ్యలో కలహాలు రావడంతో పెద్ద మనుషుల మధ్య పలుమార్లు మాట్లాడి చేసిన కూడా ప్రయోజనాలు లేకుండా పోయిందని ఎంతకు భార్య కాపురానికి రాకపోవడంతో మనస్థాపంతో కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# స్త్రీ విద్య ద్వారానే సమాజంలో మార్పు

- గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్



మహబూబాబాద్ బ్యూరో, జనవరి 04(జనం సాక్షి): మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో హెచ్ డబ్ల్యు ఓ సుజాత అధ్యక్షతన మహిళ చైతన్య మూర్తి క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే జయంతిని గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిషన్ నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో అనేక సంవత్సరాలు అభివృద్ధికి దూరంగా విద్యకు దూరంగా అణిచివేతకు దూరంగా ఉన్న మహిళల కోసం విద్యనందించిన దీరవనిత భారతదేశంలో మొట్ట మొదటి మహిళా టీచర్ గా ఉంటూ మహిళ హక్కుల కోసం, స్వేచ్ఛ కోసం సమానత్వం కోసం కృషిచేసిన త్యాగశీలి సావిత్రిబాయి పూలే. రాజ్యాంగంలో మహిళలకు అట్టడుగు వర్గాలకు పీడత శ్రామిక వర్గాలకు హక్కులు కాపాడుకోవడం కోసం విద్య ద్వారానే మార్పు వస్తుందని సమాజంలో మహిళా విలువల కోసం పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏఎస్డబ్ల్యూ శివప్రసాద్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దొడ్డెల రామ్మూర్తి, కళాశాల వసతి గృహ బాలికలు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ లో లూయిస్ బ్రెయిల్ జయంతి

- పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య




హనుమకొండ ప్రతినిధి జనవరి 4 (జనం సాక్షి) : హనుమకొండ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో తెలంగాణ అంధ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన లూయిస్ బ్రెయిల్ 217వ జయంతి వేడుకలకు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ,. అంధుల కోసం ప్రత్యేక లిపిని రూపొందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిల్ అని కొనియాడారు. అంధులు కూడా సామాన్యులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుకు సాగాలనే దృఢ సంకల్పంతో, ఆరు చుక్కలతో కూడిన బ్రెయిల్ లిపిని ఆయన రూపొందించారని తెలిపారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా క్యాలెండర్‌ను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి అంధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ కంటి ఆసుపత్రి సూపర్డెంట్ భరత్ కుమార్, సంఘ రాష్ట్ర అధ్యక్షులు లింగయ్య ఇతర నాయకులు, అంధ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి మనస్తాపంతో గృహిణి ఆత్మహత్య



పర్వతగిరి, జనవరి 4 (జనంసాక్షి) : పురుగుల మందు తాగి మనస్థాపంతో గృహిణి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని దౌలత్‌నగర్‌లో జరిగింది. ఆదివారం రోజు కత్తుల శిరీష(25), భర్త శివకుమార్ దౌలత్ నగర్ వాస్తావ్యులు. తన తల్లి అయిన మృతురాలు చీమల పద్మ,భర్త కుమారస్వామి వ్యవసాయం దౌలత్ నగర్ తరచూ తన భర్త తో గొడవపడుతుండగా ఇట్టి విషయాన్ని మనసులో పెట్టుకొని మానసికంగా కృంగిపోయి 7.12.2025 రోజు సాయంత్రం నాలుగు గంటలకు ఇంట్లో ఎవరు లేని సమయంలో గడ్డి మందు తాగగా ఇది గమనించిన ఫిర్యాదు రాలీ తండ్రి ఆమెను 108 అంబులెన్స్ లో నెక్కొండలోని హాస్పిటల్కు తర్వాత మెరుగైన చికిత్స కోసం ఎంజిఎం హాస్పిటల్ కు తీసుకువెళ్లి,అక్కడి నుండి హనుమకొండ చక్రవర్తి హాస్పిటల్కు తీసుకెళ్లినారు. తేదీ 15.12.2025 రోజు హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయి ఇంటికి తీసుకు పోగా, వాంతులు చేసుకోగా మళ్లీ ఎంజీఎం హాస్పిటల్కు తీసుకురాగా చికిత్స పొందుతూ ఆదివారం రోజు ఉదయం చనిపోయిందని దరఖాస్తు పై పర్వతగిరి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
05 డిసెంబర్ 2026

# నియోజకవర్గంలో ఏ ఇంట్లో కంటి సమస్యతో బాధపడే వాళ్ళు ఉండొద్దు



**మర్రిగూడ, జనవరి 4 (జనం సాక్షి) :** మునుగోడు నియోజకవర్గంలోని ప్రజలు ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడొద్దని తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టారు మునుగోడు ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి జనవరి 19, 2025 న మొదలైన ఈ ఉచిత కంటి వైద్య శిబిరాల నిర్వహణ నిర్విరామంగా నియోజకవర్గంలో కొనసాగుతోంది. మొదటి విడత రెండో విడత ఉచిత కంటి వైద్య శిబిరాలను మునుగోడు మండల కేంద్రంలో నిర్వహించగా, మూడవ ఉచిత కంటి వైద్య శిబిరం చండూరు మున్సిపాలిటీలో నాలుగవ కంటి వైద్య శిబిరం నాంపల్లి మండల కేంద్రంలో ఐదవ కంటి వైద్య శిబిరం మర్రిగూడ మండల కేంద్రంలో ఆరవ ఉచిత కంటి వైద్య శిబిరం చండూరు మండలంలోని బంగారుగడ్డ గ్రామంలో, ఏడవ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గట్టుపల్ మండల కేంద్రంలో, ఎనిమిదవ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నారాయణపూర్ మండల కేంద్రంలో, తొమ్మిదవ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చౌటుప్పల్ మున్సిపాలిటీలో, పదవ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చౌటుప్పల్ మండలం లక్కారం లో నిర్వహించారు... ఈ 10 ఉచిత కంటి వైద్య శిబిరాలలో 7506 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 1490 మందికి సక్సెస్ ఫుల్ గా కంటి ఆపరేషన్లు పూర్తి చేయించారు. ఆదివారం 11 విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మునుగోడు నియోజకవర్గ కేంద్రాల్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో జ్యోతి ప్రజ్వలన చేసి తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి ప్రారంభించారు...ఐదు కౌంటర్లలో కంటి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించి కంటి సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు నేనున్నానని భరోసా ఇచ్చారు... అనంతరం కంటి పరీక్షలకు చేయించుకోవడానికి వచ్చినవారికి స్వయంగా భోజనం వడ్డించారు..కండ్లు చూయించుకోడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన వసతి కూడా కల్పించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలను ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ నిర్వహిస్తోంది... ఈ 11వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సక్సెస్ఫుల్గా నిర్వహించడానికి స్థానిక నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి అభిమానులు గత వారం రోజులుగా గ్రామాలలో ప్రచారం చేస్తూ కంటి సమస్యతో బాధపడుతున్న వారిని గుర్తించి ఉచిత వైద్య శిబిరానికి తీసుకువచ్చి కంటి పరీక్షలు చేయించి ఆపరేషన్కు సెలెక్ట్ అయిన వారిని హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రికి పంపించడానికి పక్కా ప్రణాళికతో కార్యక్రమాన్ని నిర్వహించారు.

## మాదాయపల్లి గ్రామంలో ఎల్ఈడీ వెలుగులు



**తలకొండపల్లి, జనవరి 4 (జనంసాక్షి) :** గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని సర్పంచ్ గూళ్ల సుధాకర్ అన్నారు.తలకొండపల్లి మండలం మాదాయపల్లి గ్రామంలో వచ్చే సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వీధి స్తంభాలకు 105 ఎల్ఈడి లైట్లను అమర్చారు.దీంతో గ్రామంలో ఎల్ఈడి వెలుగులతో నిండి పోయింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..గ్రామంలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా గుర్తించి ప్రజలందరి సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంజనేయులు, పర్వతాలు, చిన్న రాములు, శేఖర్, మాధవులు, వెంకటేష్, ప్రవీణ్,సందీప్,మధు,తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్ హోస్ట్ శిక్షణ పొందుతున్న విద్యార్థినికి ఆర్థికసాయం



తలకొండపల్లి, జనవరి 4 (జనంసాక్షి) : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలని లింగారావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆదివారం తలకొండపల్లి మండలంలోని లింగారావుపల్లి గ్రామానికి చెందిన బండగల్ల అంజయ్య మల్లమ్మ,ల కూతురు బండగల్ల కీర్తి ఎయిర్ లైన్స్ లో ఉద్యోగం సంపాదించాలనే లక్ష్యంతో ఎయిర్ హోస్ట్ జాబ్ కోరకై ట్రైనింగ్ పొందుతున్నారు.మధ్యతరగతి కుటుంబానికి చెందిన కీర్తి,తను అనుకున్న లక్ష్యానికి పేదరికం అడ్డు కాకూడదనే తపనతో సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి తన వంతు సాయంగా రూ,20 వేలు,మాజీ సర్పంచ్ జినుకుంట్ల శ్రీనివాస్ గౌడ్ రూ,5 వేలను గ్రామ నాయకులతో కలిసి విద్యార్థినికి అందించారు.ఈ కార్యక్రమంలో లింగారావు పల్లి నాయకులు జగన్ మోహన్ రెడ్డి,సింగిరెడ్డి యలమంద రెడ్డి,ఓరుగంటి ప్రతాపరెడ్డి,అంజయ్య,రబ్బానీ,తదితరులు ఉన్నారు.

## మాజీ మంత్రివర్యులు మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కలిసిన మోమిన్ పేట సర్పంచులు



**మోమిన్‌పేట, జనవరి 4 (జనం సాక్షి) :** మోమిన్ పేట మండల నూతనంగా ఎన్నికైన సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. మోమిన్ పేట మండల పరిధిలో నూతనంగా ఎన్నికైన టేకులపల్లి గ్రామ సర్పంచ్ బండ విష్ణువర్ధన్ రెడ్డి, ఎన్కతల గ్రామ సర్పంచ్ పటేల్ శ్రీకాంత్ గౌడ్ లను వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మోమినిపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకట్ ఆధ్వర్యంలో ఆదివారం మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సవిత ఇంద్రారెడ్డి నివాసంలో వారు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాల్సిన అవసరం ప్రతి నాయకుని పై కార్యకర్తపై ఉందని ఆమె అన్నారు. ఎందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో సైనికుల పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రాజేష్ మృతి పట్ల స్పందించాలి

- **రాజేష్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి**
- **జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



**కోదాడ, జనవరి 4 (జనం సాక్షి) :** లక్ష రూపాయల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం దయ లేకుండా వ్యవహరించి దళిత కుటుంబానికి చెందిన కర్ల రాజేశ్ ను పొట్టన పెట్టుకుందని జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని గాంధీ నగర్ లో ఇటీవల లాకప్ డెత్ కు గురైన కర్ల రాజేష్ కుటుంబాన్ని పరామర్శించి మాట్లాడారు. రాజేష్ ను రిమాండ్ చేసి నాలుగు రోజులపాటు హింసించడం దారుణం అన్నారు. దేశంలో మానవ హక్కులు లేనట్లుగా పోలీసులు అధికారులు వ్యవహరించారని విమర్శించారు. కేసు విషయంలో బీసీ వర్గానికి చెందిన సిఐని మాత్రమే సస్పెండ్ చేసి అగ్రవర్ణానికి చెందిన ఎస్సైని కాపాడటంలో ఆంతర్యం ఏమిటోనని ప్రశ్నించారు. రాజేశ్ కేసు విషయంలో మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతిలు స్పందించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే పద్మావతి ఎక్కడికి వెళ్లినా నాకు పిల్లలు లేరు నియోజకవర్గ ప్రజలే మా పిల్లలు అని చెప్పడం తమకు ఎంతో నచ్చిందని కానీ కర్ల రాజేష్ లాక్ అప్ డేత్ విషయంలో ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. రాజేష్ దళితుడు కాబట్టి మాట్లాడడం లేదా అని ప్రశ్నించారు. తక్షణమే రాజేష్ మరణానికి కారకులైన వారిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దళితులపై దాడులు జరుగుతున్న దళితుల పక్షన డిజిపితో మాట్లాడేందుకు అపాయింట్మెంట్ కోరిన ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దళితులు, బీసీలు, బడుగు బలహీన వర్గాలపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోరాడుతానన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర కార్యదర్శి కందుల మధు, రాష్ట్ర నాయకులు సంజీవ్ నాయక్, జితేందర్, హరి ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, వడ్డేపల్లి కోటేష్ మాదిగ, కొండపల్లి ఆంజనేయులు మాదిగ, కార్ల శివ, కర్ల కమల్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు

- **వివిధ రాష్ట్రాల నుండి హాజరైన 250 మంది క్రీడాకారులు**
- **పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్‌చెరు, జనవరి 4 (జనంసాక్షి) :** క్రమశిక్షణ, వ్యాయామం, శారీరక ధారుఢ్యం ద్వారానే ఉన్నత విజయాలు సాధించవచ్చని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన జిఎంఆర్ ఆల్ ఇండియా బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ పోటీలను స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన బాడీ బిల్డర్స్ తమ ప్రదర్శనలు నిర్వహించారు. అత్యుత్తమ ప్రదర్శన నిర్వహించిన బాడీ బిల్డర్లకు నగదు బహుమతి, ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. స్థానిక యువతకు శారీరక ధారుఢ్యం, క్రమశిక్షణ, బాడీ బిల్డింగ్ పైన ఆసక్తి పెంపొందించడమే లక్ష్యంగా పోటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వచ్చే నెలలో జాతీయ స్థాయి మహిళా కబడ్డీ పోటీలను నిర్వహించబోతున్నట్లు తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గంలో మొట్టమొదటిసారి జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రభాకర్, గూడెం మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు, బాయ్ కాడి విజయ్ కుమార్, ప్రభాకర్ మాజీ ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు, నిర్వాహకులు షకీల్, ఒమర్, తదితరులు పాల్గొన్నారు.




# వేద విద్య భారతదేశ పుట్టినిల్లు

- **వేదాలు జ్ఞానానికి పునాది**
- **ఘనంగా విద్యారణ్యం 8వ వార్షికోత్సవం**




**మహేశ్వరం, జనవరి 4 (జనంసాక్షి) :** భారతదేశంలో వేద విద్య పుట్టినిల్లు లాంటిదని, పూర్వకాలంలో గురుకులాల ద్వారా విద్యను అభ్యసించేవారన్ని పలువురు వక్తలు అన్నారు. ఆదివారం విద్యారణ్యం వ్యవస్థాపకులు మాడుగుల శశిభూషణం సోమయాజి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం చిప్పలపల్లి గ్రామంలోని వేద పాఠశాలలో విద్యారణ్యం 8వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యారణ్యం వ్యవస్థాపకులు శ్రీ మాడుగుల శశిభూషణం సోమయాజి,వేద విద్యార్థుల బృందం ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ....భారత దేశంలో వేద పాఠశాల పురాతనమైనదన్నారు. వేదాలు జ్ఞానానికి పునాది అన్నారు.బ్రిటీష్ వారు ప్రవేశ పెట్టిన మోకాలే విద్యను తొలగించాలన్నారు.నేటికి భారత దేశంలో మోకాలే విద్యను కొనసాగడం బాధాకరమన్నారు.సనాతన ధర్మంలో గురుకులాల ద్వారా విద్యను అభ్యసించేవారన్నారు.నేటి వేగవంతమైన జీవనశైలిలో మన సంస్కృతీ మూలాలు దూరమవుతున్నాయన్నారు. విద్యారణ్యం వేద పాఠశాల ద్వారా నిర్వహిస్తున్న ధర్మసేతు అనే 9 నిమిషాల చైతన్యవంతమైన కార్యక్రమం మన సంస్కృతి, సమాజాన్ని మళ్లీ అనుసంధానించేలా ఉంటుందన్నారు.విద్యారణ్యం సంస్థ ద్వారా దానాలు, అన్నదానం, గోదానం, గోరక్షణ,గోపూజ,అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సేవల ద్వారా సమాజంలో ధార్మిక చైతన్యం పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు, స్థానికులు,భక్తులు,విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులకు సొంతింటి కల నిజం చేస్తాం..

- **ఏప్రిల్ లో రెండో విడత ఇందిరమ్మ ఇల్లు**
- **బొమ్మలు చూపి మోసం చేసిన గత పాలకులకు గుణపాఠం తప్పదు.**
- **ఏదులాపురంలో రూ. 1.07 కోట్ల పనులకు**
- **మంత్రి పొంగులేటి శంకుస్థాపన**

**ఖమ్మం రూరల్, జనవరి 4 (జనం సాక్షి) :** గడిచిన పదేళ్లలో పేదవాడికి ఒక ఇల్లు ఇవ్వాలనే జ్ఞానం గత ప్రభుత్వానికి లేదు. ఆత్మగౌరవంతో పేదవాడు తలదాచుకునే నీడ ఇవ్వకుండా పదేళ్లూ బొమ్మలు చూపి కాలక్షపం చేశారు. కానీ మన ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదే రూ. 22,500 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇళ్లకు శ్రీకారం చుట్టిందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీలో ఆదివారం పర్యటించి సుమారు రూ. 1.07 కోట్ల వ్యయంతో పలు అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి గత ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శలు చేశారు.

-మాట ఇస్తే వెనక్కి తగ్గేది లేదు.

గత ప్రభుత్వంలాగా అబద్ధపు హామీలతో ప్రజలను వంచించే రకం ఈ ప్రజా ప్రభుత్వనిది కాదని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇప్పటికే ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 560 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. ఏప్రిల్‌లో రెండో విడత ఇస్తాం. మొత్తం ఇంకా మూడు విడతలుగా అర్హులైన ప్రతి పేదవాడికీ పక్కా ఇల్లు కట్టించి తీరుతాం. ఇది మీ శీనన్న మాట అని భరోసా ఇచ్చారు. ఏదులాపురం అభివృద్ధికి గడిచిన రెండేళ్లలోనే సుమారు రూ. 70 కోట్లు ఖర్చు చేశామని మిగిలిన సమస్యలను కూడా మీ ఇంటి పెద్ద కొడుకుగా నేనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.



### సంక్షేమంలో సరికొత్త అధ్యాయం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అభివృద్ధి, సంక్షమాన్ని రెండు కళ్లలా చూస్తోందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో హాస్టల్ విద్యార్థులకు చాలీచాలని బువ్వ పెట్టి ఇబ్బంది పెడితే, మన ప్రభుత్వం మెస్ ఛార్జీలు 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలు 200 శాతం పెంచిందని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ ద్వారా ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు, పాత కార్డుల్లో కొత్త పేర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేశామని వివరించారు.

### అభివృద్ధికి చిరునామా ఏదులాపురం..

టెంపుల్ సిటీలో రూ. 35 లక్షలు, చిన్నతండాలో రూ. 22 లక్షలు, సూర్యనగర్‌లో రూ. 25 లక్షలు, 4వ తరగతి ఉద్యోగుల కాలనీలో రూ. 25 లక్షలతో సీసీ రోడ్ల పనులకు శ్రీకారం చుట్టారు. కాలనీల్లో పర్యటిస్తున్న సమయంలో మహిళలు తనను ఆపి సమస్యలు వివరించారని వారి కోరిక మేరకు మిగిలిపోయిన ప్రతి రోడ్డును, డ్రైన్‌ను పూర్తి చేసే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. హైటెన్షన్ లైన్ల తొలగింపు వంటి సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామన్నారు.

### ప్రజల దీవెనలే మా బలం..

ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఈ ఇందిరమ్మ ప్రభుత్వానికి ప్రజల దీవెనలు ఎప్పుడూ ఉండాలని మంత్రి కోరారు. రాబోయే ఏ ఎన్నికలు వచ్చినా ఇందిరమ్మ ప్రభుత్వం అభ్యర్థుల పట్ల ఇదే ప్రేమ, అభిమానాలు చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, హరినాథ్ బాబు, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వెడల్పును 50 ఫీట్ల వరకు తగ్గించాలని బాధితుల ఆవేదన



**బొంరాస్‌పేట, జనవరి 4 (జనం సాక్షి) :** హైదరాబాద్ బీజాపూర్ 163వ జాతీయ రహదారి నుండి మండల కేంద్రం వరకు రెండు కిలోమీటర్ల ఆర్ అండ్ బి అధికారులు రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించేందుకు పనులను ప్రారంభించారు. రూ.10 కోట్ల వ్యయంతో మంజూరైన నిధులతో ఇరువైపులా మురుగు కాలువలు,సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నారు.దీంతో రోడ్డుకు ఇరువైపులా ఆయకట్టు కింద ఉన్న తరి భూమి కలిగిన రైతులు భూములు కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు భూలక్ష్మమ్మ చౌరస్తా విస్తరిస్తున్న నేపథ్యంలో వ్యాపార, దుకాణ సముదాయాలు కలిగిన వ్యాపారస్తులు ఆందోళన చెందుతున్నారు.నిబంధనల ప్రకారం రోడ్డు మధ్యలో నుండి 50 అడుగుల మేరకు రహదారి విస్తరణకు అభివృద్ధి పనులు అధికారులు చేపట్టనున్నారు.వ్యాపార,దుకాణ సముదాయాలకు నష్టం కలిగించకుండా 25 ఫీట్ల మేరకు రహదారిని విస్తరించాలని ఇటీవల కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి,ఎంపీడీవో వెంకన్ గౌడ్, తహసిల్దారు పద్మావతి,పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య, సర్పంచు వీరేశలింగంకు వినతి పత్రం అందజేశారు.ఇప్పటికే రోడ్డు వెడల్పు ఎత్తుగా ఉండడంతో ఇబ్బందులు పడుతున్నామని,పాత రోడ్డును తవ్వి కొత్త రోడ్డు వేయాలని,భూలక్ష్మమ్మ దేవి ఆలయానికి ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని బాధితులు డిమాండ్ చేశారు.




# బీఎస్ఎన్ఎల్ కొత్త రీఛార్జ్ ప్లాన్..

## ఏడాదంతా అన్‌లిమిటెడ్ కాల్స్

**న్యూఢిల్లీ:**రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్-ఐడియా వంటి టెలికామ్ కంపెనీలు ఎప్పటికప్పుడు తమ కస్టమర్ల కోసం లేటెస్ట్ రీఛార్జ్ ప్లాన్స్ ప్రవేశపెడుతున్న సమయంలో..బీఎస్ఎన్ఎల్ (భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్) కూడా అదే బాటలో అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగానే ఉప్పుడు తాజాగా 365 రోజుల ప్లాన్ ప్రకటించింది.బీఎస్ఎన్ఎల్ ప్రకటించిన 365 రోజుల ప్లాన్ కోసం.. యూజర్లు 2799 రూపాయలు రీఛార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది. న్యూ ఇయర్ సందర్భంగా కంపెనీ ఈ లేటెస్ట్ ప్లాన్ తీసుకొచ్చింది. ఇతర టెలికామ్ కంపెనీల వార్షిక ప్లాన్లతో పోలిస్తే.. బీఎస్ఎన్ఎల్ అందిస్తున్న ప్లాన్ చాలా తక్కువే.బీఎస్ఎన్ఎల్ యూజర్లు ఈ ప్లాన్ రీఛార్జ్ చేసుకుంటే.. రోజుకు 3జీబీ డేటా, అపరిమిత కాల్స్, రోజులు 100 ఎస్ఎమ్ఎస్‌లను పొందవచ్చు. అంటే రూ. 2799తో రీఛార్జ్ చేసుకుంటే.. ఏడాది మొత్తం అపరిమిత కాల్స్ మాట్లాడుకోవచ్చున్నమాట.

# మదురో అరెస్టుతో పసడి ప్రియమేనా..?



**న్యూఢిల్లీ:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని యూఎస్ సైన్యం వెనెజువెలా రాజధాని కారకాస్‌పై భారీ దాడులు చేసి, అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్యను బంధించిన సంఘటన ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ భౌగోళిక ఉద్రిక్తతల నేపథ్యంలో బంగారం, వెండి వంటి సేఫ్ హెవెన్ ఆస్తుల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.భౌగోళిక ఉద్రిక్తతలు పెరిగినప్పుడు పెట్టుబడిదారులు బంగారం, వెండి వైపు మళ్లుతారు. ఈ దాడి కారణంగా అనిశ్చితి పెరిగి, సేఫ్ హెవెన్ డిమాండ్ పెరుగుతుందని నిపుణులు అంటున్నారు.ప్రస్తుత ధరలు (జనవరి 4 నాటికి భారత మార్కెట్‌లో) 24 క్యారెట్ బంగారం 10 గ్రాములకు సుమారు రూ.1,35,800 నుంచి రూ.1,37,000 వరకు (ఓఅఛీ ఫ్యూచర్స్ ప్రకారం) ఉంది. అలాగే 22 క్యారెట్ బంగారం 10 గ్రాముల ధర సుమారు రూ.1,24,500. ఇక వెండి కిలోకు సుమారు రూ.2,40,000 నుంచి రూ.2,46,000 వరకు ఉంది.నిపుణుల అంచనా ప్రకారం.. ఈ ఉద్రిక్తతలు కొనసాగితే బంగారం ధరలు అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్‌కు 4,380 నుంచి 4,500 డాలర్లకు చేరవచ్చు. భారత్‌లో 10 గ్రాముల ధర రూ.1,40,000 స్థాయిని తాకే అవకాశం ఉంది.వెండి ధరలు మరింత గణనీయంగా పెరిగి, అంతర్జాతీయంగా ఔన్స్‌కు 75-78 డాలర్లకు చేరవచ్చని అంచనా. ఇది సప్లై చైన్ డిస్టర్బెన్స్ (వెనెజువెలా ప్రాంత షిప్పింగ్ రూట్లు ప్రభావితం) కారణంగా కూడా జరుగవచ్చు. అయితే, ఈ పెరుగుదల తాత్కాలికమే కావచ్చు. ఉద్రిక్తతలు తగ్గితే ధరలు స్థిరపడవచ్చు లేదా కొద్దిగా పడిపోవచ్చు. 2026లో మొత్తంగా బంగారం ధరలు ఔన్స్‌కు 5,000 డాలర్లకు చేరే అవకాశం ఉందని కొందరు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.



## ఇన్నోవా క్రిస్టా నిలిపివేతా?

భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన ఇన్నోవా క్రిస్టా కారును టయోటా కంపెనీ నిలిపివేయడానికి సన్నద్ధమవు తున్నట్లు సమాచారం. సంస్థ దీనిని 2027 నాటికి దశలవారీగా తొలగించనున్నట్లు కొన్ని వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.టయోటా కంపెనీ 2025లో మొదటిసారిగా.. తన ఇన్నోవా క్రిస్టా కారును దశలవారీగా తొలగించాలని ప్రణాళిక వేసింది

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 6.10 | ₹ 6.12 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹ 1,24,500 | ₹ 1,35,820 |
|---|---|
| (22 క్యారెట్లు) | (24 క్యారెట్లు) |

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 2,57,000



# డబ్బేకాదు.. చదువులోనూ మిన్నే..

**ఎవరెంత చదువుకున్నారంటే..**

భారతదేశంలో అత్యంత సంపన్నులైన అంబానీ ఫ్యామిలీ గురించి దాదాపు అందరికీ తెలుసు. అయితే ఈ కుటుంబంలో ఎవరు ఎంత చదువుకున్నారు?, అనే విషయం బహుశా చాలామందికి తెలిసి ఉండకపోవచ్చు. ఆ వివరాలను ఈ కథనంలో తెలుసుకుందాం. ధీరూభాయ్ అంబానీ:రిలయన్స్ గ్రూప్ వ్యవస్థాపకుడు ధీరూభాయ్ అంబానీ, 1933 డిసెంబర్ 28న గుజరాత్‌లోని జునాగఢ్ జిల్లాలో జన్మించారు. ఆయన పూర్తి పేరు ధీరూభాయ్ హీరాచంద్ అంబానీ. ధీరూభాయ్ ఉన్నత పాఠశాల వరకు మాత్రమే చదువుకున్నారు. ఆ తరువాత డబ్బు సంపాదించడానికి.. యెమెన్‌కు వెళ్లారు. ఇక్కడ పెట్రోల్ పంప్‌లో పనిచేశారు. రిలయన్స్ గ్రూప్‌కు పునాది వేసిన ధీరూభాయ్‌కు అంతకు ముందు పూర్వీకుల నుంచి వచ్చిన సంపద లేదు.

**ముఖేష్ అంబానీ:**రిలయన్స్ గ్రూప్ అధినేత ముఖేష్ అంబానీ ముంబైలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ నుంచి కెమికల్ ఇంజనీరింగ్‌లో పట్టభద్రుడయ్యాడు. ఆ తరువాత ఎంబీఏ కోసం స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో చేరారు. కానీ ఎంబీఏ పూర్తి చేయకుండానే.. తన చదువును మధ్యలో వదిలివేసి 1980లో రిలయన్స్‌లో చేరడానికి భారతదేశానికి తిరిగి వచ్చారు.

అనిల్ అంబానీ:ముఖేష్ అంబానీ తమ్ముడు అనిల్ అంబానీ ముంబైలోని హిల్ గార్డెన్ స్కూల్ నుంచి పాఠశాల విద్య, ఆ తరువాత, కిషన్ చంద్ చెల్లారం కళాశాల నుంచి సైన్స్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. తరువాత 1983లో, పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం నుంచి ఎంబీఏ పట్టా పొందారు.

**నీతా అంబానీ:** ముఖేష్ అంబానీ భార్య.. నీతా అంబానీ ముంబైలోని నర్సీ మోంజీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ ఎకనామిక్స్ డిగ్రీ పూర్తి చేశారు. ఈమెకు నృత్యం, బోధన అంటే చాలా ఇష్టం. ఈ కారణంగానే నీతా అంబానీ.. ధీరూ భాయ్ అంబానీ ఇంటర్నేషనల్ స్కూల్ స్థాపించారు.

టీనా అంబానీ: అనిల్ అంబానీ భార్య.. నటి టీనా అంబానీ ముంబైలోని జై హింద్ కళాశాల నుంచి ఆర్ట్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు. అంతే కాకుండా ఈమె లాస్ ఏంజిల్స్ నుంచి ఇంటీరియర్ డిజైనింగ్ అండ్ కంప్యూటర్ సైన్స్‌లో డిగ్రీ పూర్తి చేయారు.

**ఆకాష్ అంబానీ:** ఆకాష్ అంబానీ ముంబైలోని ధీరూభాయ్ అంబానీ ఇంటర్నేషనల్ స్కూల్ నుంచి పాఠశాల విద్యను.. ఆ తర్వాత, 2013లో అమెరికాలోని బ్రౌన్ యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఆకాష్ ఇప్పుడు తన తండ్రికి తన వ్యాపారంలో సహాయం చేస్తున్నాడు.

**శ్లోకా మెహతా అంబానీ:** ముఖేష్ అంబానీ పెద్ద కోడలు శ్లోకా మెహతా.. న్యూజెర్సీలోని ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ నుంచి ఆంత్రోపాలజీలో పట్టభద్రురాలైంది. అంతే కాకుండా ఈమె లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుంచి న్యాయశాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు.

ఇషా అంబానీ: ముఖేష్ అంబానీ కుమార్తె ఇషా అంబానీ.. 2014లో అమెరికాలోని యేల్ విశ్వవిద్యాలయం నుంచి సైకాలజీ.. ఆ తరువాత కాలిఫోర్నియాలోని స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఎంబీఏ పట్టా పొందారు.


**అనంత్ అంబానీ:** అనంత్ అంబానీ కూడా ధీరూభాయ్ అంబానీ ఇంటర్నేషనల్ స్కూల్ నుంచి పాఠశాల విద్యను, తరువాత బ్రౌన్ విశ్వవిద్యాలయం నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఇప్పుడు అనంత్ అంబానీ జియో ప్లాట్‌ఫామ్స్ బోర్డులో అదనపు డైరెక్టర్‌గా ఉన్నారు.

**రాధిక మర్చంట్ అంబానీ:** ముఖేష్ అంబానీ చిన్న కోడలు రాధిక మర్చంట్ ముంబైలోని ఎకోల్ మోండియేల్ వరల్డ్ స్కూల్, బీడీ సోమానీ ఇంటర్నేషనల్ స్కూల్ నుంచి పాఠశాల విద్య.. తరువాత 2017లో న్యూయార్క్ విశ్వవిద్యాలయం నుంచి రాజకీయాలు & ఆర్థిక శాస్త్రంలో పట్టభద్రురాలు య్యారు.

**అన్మోల్ అంబానీ:** అనిల్ అంబానీ పెద్ద కుమారుడు జై అన్మోల్ ముంబైలోని కేథడ్రల్ అండ్ జాన్ కానన్ స్కూల్ నుంచి పాఠశాల విద్యను, ఆ తరువాత యూకేలోని వార్విక్ బిజినెస్ స్కూల్ నుంచి పట్టభద్రుడయ్యారు.

**క్రిషా షా అంబానీ:** జై అన్మోల్ భార్య.. అనిల్ అంబానీ కోడలు క్రిషా షా కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం నుంచి రాజకీయ ఆర్థిక శాస్త్రంలో పట్టభద్రురాలయ్యారు. దీనితో పాటు, ఆమె లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుంచి డిగ్రీ కూడా పొందారు.

**జై అన్షుల్ అంబానీ:** అనిల్ అంబానీ చిన్న కుమారుడు జై అన్షుల్ అంబానీ ముంబైలోని కేథడ్రల్ అండ్ జాన్ కానన్ స్కూల్ నుంచి పాఠశాల విద్యను పూర్తి చేశారు. ఆ తరువాత, అతను బొంబాయి స్కూల్ ఆఫ్ బిజినెస్ నుంచి బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో డిగ్రీ పొందారు.



# ఇండియా.. ఇటలీ

- భారత్‌లో పేరొందిన హిల్ స్టేషన్..!
- పూణే సమీపంలో కొలువుదీరిన సుందర ప్రాంతం 'లావాసా'

రోమ్‌లో ఉంటే రోమన్‌లాగా ఉండాలి అని విన్నాం కానీ మనం ఇప్పు డొటునే రోమ్‌లాగా తీర్చిదిద్దుకోవాలి అనే మాట విన్నామా? చుట్టూ కొండల నడుమ, మధ్యలో సరస్సు దాని చుట్టూ ఇళ్లు, రాతి రహదారులు... అచ్చం ఇటలీని పోలినట్లు తీర్చిదిద్దబడిన ఆ సిటీని చూస్తే కళ్లు అప్పగించాల్సిందే. భారతదేశంలోనే ఏ హిల్ స్టేషన్‌కూ లేని ప్రత్యేకతలెన్నో ఉన్న ఆ పర్వత పట్టణం పేరు లావాసా. పూణే సమీపంలో కొలువుదీరిన లావాసాను 'ఇటలీ ఆఫ్ ఇండియా' అని పిలుస్తారు. దాని పాస్టెల్-రంగు భవనాల, సరస్సు సమీపంలో విహారయాత్రలు ఇరుకైన వీధుల నడుమ నడవగలిగే బౌలేవార్డ్‌లు సందర్శకులకు యూరోపియన్ అనుభూతిని అందిస్తాయి ఇదే ఇతర భారతీయ హిల్ స్టేషన్ల నుంచి ఈ ప్రాంతాన్ని ప్రత్యేకంగా నిలబెడతోంది.అన్నింటికంటే విశేషం ఏమిటంటే... క్రమక్రమంగా విస్తరించిన ఊటీ లేదా సిమ్లా వంటి సాంప్రదాయ హిల్ స్టేషన్ ల మాదిరిగా కాకుండా, ఈ నగరాన్ని ప్రణాళికాబద్ధంగా రూపొందించడం,భారతీయ కొండ వాతావరణంలో యూరోపియన్ అనుభూతిని పునఃసృష్టించడం, ప్రణాళికాబద్ధమైన కృషితో ప్రపంచ ఆకర్షణను మిళితం చేయడం అనే లక్ష్యాలతో ఇది రూపొందించింది. పర్యాటకం, నివాస జీవితం విశ్రాంతి మూడింటిని కలగలిపి ఓ సుందరమైన ప్రదేశంలో మిళితం చేసి లావాసాను పునాదుల స్థాయి నుంచే నిర్మించారు.ఈ సిటీ లే అవుట్, డిజైన్ ఇటలీలోని తీరప్రాంత పట్టణం అయిన పోర్టోఫినో నుంచి ప్రేరణ పొందింది, ఇది పాదచారులకు అనుకూలమైన వీధులు, టెర్రకోట పైకప్పులు రాళ్లతో చేసిన దారులతో ఉంటుంది. భవనాలు పీచ్, ఆలివ్ వంటి లేలికపాటి పాస్టెల్‌లతో పెయింట్ చేశారు, తోరణాలు టెర్రస్‌లు యూరోపియన్ ఆకర్షణను అందిస్తాయి. ఫోటోగ్రాఫర్‌లు, ప్రయాణికులు, వారాంతపు సందర్శకులను ఆకర్షించే విశ్రాంతి, సెలవుదినం లాంటి వాతావరణాన్ని సృష్టించడానికి రూపకర్తలు బహిరంగ ప్రదేశాలు, నడవగలిగే వీధులు సరస్సు వీక్షణలపై దృష్టి సారించారు. దాస్వే సరస్సు చుట్టూ ఉన్న విహార ప్రదేశం.కేఫ్‌లు, బోటిక్‌లు బహిరంగ సీటింగ్ ప్రాంతాలతో ఇటాలియన్ ఓడరేవు పట్టణాల తరహాలో రిలాక్స్డ్ వాటర్ ఫ్రంట్ జీవితాన్ని ఆస్వాదిస్తున్న అనుభూతిని ఇస్తుంది. సూర్యాస్తమయ సమయంలో ఈ విహార ప్రదేశంలో నడవడం లేదా సైక్లింగ్ చేయడం వల్ల చాలా మంది సందర్శకులు యూరోపియన్ హాలిడే పట్టణంలో ఉన్నట్లు స్పష్టమైన అనుభూతిని పొందుతారు. పర్యావరణపరంగా సున్నితమైన పశ్చిమ కనుమలలో ఉండటం వల్ల, లావాసా రూపకల్పన సమయంలో పర్యావరణ అడ్డంకులు ఎదుర్కొంది.నీటి వినియోగం, కొండ-వాలు స్థిరత్వం అటవీ సంరక్షణపై దృష్టి సారించింది, హరిత చట్టాలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అని సమీక్షించడానికి క్రమంలో అధికారులు పలు దశలలు నిర్మాణాన్ని నిలిపివేయాల్సి వచ్చింది. తరువాత షరతులతో కూడిన అనుమతులు మంజూరు చేశారు. అది పర్యావరణ ప్రమాదాలను తగ్గించుకుంటూ పట్టణం అభివృద్ధి చెందడానికి వీలు కల్పించింది. వారాంతపు విహారయాత్రలకు లావాసా సరైన ప్రదేశం. ముఖ్యంగా వర్షాకాలం పూర్తయిన తర్వాత పచ్చని కొండలు స్పష్టమైన సరస్సు కళ్లు విప్పార్చుకునేలా చేస్తాయి. అనువైన నెలలు.

లావాసా ప్రత్యేకతలు

**భారతదేశంలోని మొట్టమొదటి ప్రణాళికతో కూడిన కొండ నగరం**

ఈ పట్టణంలో బోటింగ్ విశ్రాంతి కార్యకలాపాల కోసం రూపొందించిన మానవ నిర్మిత సరస్సు ఉంది. వీధులకు కోమో జెనీవా వంటి ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన సరస్సుల పేర్లు ఉంటాయి.మిగిలిన హిల్ స్టేషన్‌లకు భిన్నంగా ఈ సిటీలో సాంస్కృతిక ఉత్సవాలు సంగీత కార్యక్రమాలు జరుగుతుంటాయి.సాహస కార్యకలాపాలలో ఉన్నవారి కోసం కొండలపై ట్రెక్కింగ్, విహార ప్రదేశాలలో సైక్లింగ్ సరస్సులో జల క్రీడలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ఈ ఇండియన్ ఇటలీకి చేరుకోవాలంటే పూణే లేదా ముంబై మీదుగా వెళ్లవలసి ఉంటుంది. పూణే నుంచి దూరం దాదాపు 60కి.మీ కాగా, ప్రయాణ సమయం 2 గంటల వరకూ పడుతుంది ముంబై నుంచి 190 కి.మీ దూరంలో ఉంది, ప్రయాణ సమయం దాదాపు 5 గంటలు పడుతుంది.



# నికోలస్ మదురో సత్యసాయి భక్తుడు

**కరాకస్:** అత్యంత సాదాసీదా నేపథ్యం. పుట్టింది ఓ సామాన్య కార్మికుని కుటుంబంలో పనిచేసింది బస్సు డ్రైవర్‌గా. అలాంటి స్థాయి నుంచి ఏకంగా దేశాధ్యక్ష పీఠం దాకా!వివరీత నియంతగా ఆరోపిస్తూ మూటగట్టుకుని ఓ పెద్ద దేశం అధ్యక్షునికే జరగని రీతిలో పరాయి దేశ బందీగా మారిన దైన్యం. వెనెజువెలా తాజా మాజీ అధ్యక్షుడు నికోలస్ మదురో ప్రస్థానం అద్భుతం అనూహ్యం. నికోలస్ మదురో 1962లో వెనెజువెలా రాజధాని కరాకస్‌లో అతి సామాన్య కుటుంబంలో పుట్టారు. ఆయన బాల్యం సాధారణంగానే గడిచింది. చదువు హైస్కూల్‌కు స్థాయి దాటలేదు. క్యూబాలో ఏదో పాటు వామపక్ష సిద్ధాంతాల్లో శిక్షణ పొంది వచ్చారు. కార్మిక సంఘం నేత అయిన తండ్రి నుంచి నాయకత్వ వాసనలను మదురో బాగా వంటబట్టించుకున్నారు. 1992లో మాజీ అధ్యక్షుడు హ్యూగో చావెజ్ అధికార కైవసానికి విఫలయత్నం చేసిన రోజుల్లో ఆయన బస్సు డ్రైవర్‌గా పని చేస్తున్నారు. జైలుపాలైన చావెజ్ విడుదల కోసం జరిగిన ఉద్యమంలో ముందుండి నడిచారు. మదురో జీవితంలో అదే కీలక మలుపు. చూస్తుండగానే చావెజ్ వామపక్ష ఎజెండాకు గట్టి మద్దతుదారుగా మారారు. ఆ క్రమంలో తండ్రిలా తానూ కార్మిక సంఘ నేత అయ్యారు. అనంతరం చావెజ్ సారథ్యంలోని యునైటెడ్ సోషలిస్టు పార్టీ ఆఫ్ వెనెజువెలాలో చేరి చకచకా కీలక స్థానానికి ఎదిగారు.మదురోకు భారత్‌తో ఒక ప్రత్యేక అనుబంధం ఉంది. ఆయన పుట్టపర్తి సత్యసాయి బాబా భక్తుడు. సత్యసాయి బాబా బోధనలు, ఆధ్యాత్మికత ఆయనపై ప్రభావం చూపాయి. మదురో తరచూగా బాబా ఆశ్రమాన్ని సందర్శించేవారని, ఆయన బోధనలను తన జీవితంలో అనుసరించేవారని చెబుతారు.

**వెనెజువెలాకు స్వేచ్ఛ తిరిగొచ్చింది: మచాడో**

నికోలస్ మదురోను అమెరికా నిర్బంధించిన తర్వాత వెనెజువెలా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాడో తొలిసారిగా స్పందించారు. అమెరికా హామీని నిలబెట్టుకుందన్న మచాడో..ఆ దేశాధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్యను అమెరికా సైన్యం బందీగా తీసుకెళ్లడంతో వెనెజువెలాకు స్వేచ్ఛ తిరిగి వచ్చిందంటూ ప్రకటించారు.వెనెజువెలా ప్రజలను ఉద్దేశిస్తూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టిన మచాడో.. వెనెజువెలా ప్రజలు, ఇతర దేశాల పౌరులపై జరిగిన దారుణమైన నేరాలకు నికోలస్ మదురో ఇప్పుడు శిక్ష అనుభవిస్తున్నారని. "మదురోపై మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నార్కో-టెర్రరిజం ఆరోపణలు ఉన్నాయి. చర్చలతో సమస్య పరిష్కారానికి ఆయన నిరాకరించారు. దీంతో అమెరికా తన హామీని నిలబెట్టుకుంది' అని మచాడో ట్వీట్ చేశారు.ప్రజాస్వామ్యం కోసం కొన్నేళ్లుగా తాను చేసిన పోరాటం ఫలించిందన్న మచాడో.. శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా అధికార మార్పిడికి ప్రజలు సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. కాగా, వెనెజులా తాత్కాలిక అధ్యక్షురాలిగా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్‌ను వెనెజులా తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టారు. వెనెజువెలా అధ్యక్షుడు మదురోను బందీగా పట్టుకెళ్లాక ఆ దేశ పరిపాలన బాధ్యతలను తామే చూసుకుంటామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే."అధ్యక్షుడిని ఇప్పటికే బంధించాం. ఇక పరిపాలనా బాధ్యతలను మేమే చూసుకుంటామన్నారు.

# థాయ్ మసాజ్‌కు వెళ్లాడు.. తన్నులు తిన్నాడు

**జనంసాక్షి:**థాయిలాండ్‌లో దారుణం జరిగింది. డబ్బులు ఇవ్వడానికి నిరాకరించిన ఓ భారత పర్యాటకున్ని అక్కడి ట్రాన్స్‌జెండర్లు తీవ్రంగా కొట్టారు. దీంతో అక్కడి భద్రతా సిబ్బంది అక్కడికి చేరుకొని వారిని అదుపుచేశారు.ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. థాయిలాండ్‌లోని పట్టాయాలో 52 ఏళ్ల రాజ్ జసూజా అనే భారత పర్యాటకుడిపై అక్కడ ట్రాన్స్ జెండర్లు తీవ్రంగా దాడిచేశారు. డిసెంబర్ 27న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం.. రాజ్ జసూజా అక్కడి ట్రాన్స్ జెండర్ల సర్వీసుకు వారు అడిగిన డబ్బులు ఇవ్వడానికి నిరాకరించి కారు ఎక్కి అక్కడి నుంచి వెళ్లడానికి ప్రయత్నించాడు. దీంతో ఆగ్రహం చెందిన సెక్స్ వర్కర్స్ కారు లోంచి అతనిని లాగి పడేశారు. అనంతరం అతని తలపై దాడి చేసి తీవ్రంగా కొట్టారు. దీంతో ఆ దాడిని గమనించిన అక్కడే ఉన్న ఓ వ్యక్తి అక్కడి భద్రతా సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు వెంటనే స్పందించి వారిని అదుపుచేశారు.అయితే థాయిలాండ్‌లోని పట్టాయాలో ఇటువంటి ఘటనలు ఈ మధ్య తరచూగా జరుగుతున్నాయి. సెప్టెంబర్‌లో ఇండియన్ టూరిస్ట్‌పై అక్కడి సెక్స్ వర్కర్ దాడి చేశారు. అక్టోబర్‌లో ముగ్గురు ట్రాన్స్ మహిళలు హోటల్‌లో ఉన్న ఇద్దరు భారతీయులపై దాడి చేసి వారి వద్ద నుంచి డబ్బు దోచుకెళ్లారు.



# బంగాలో హిందువుల సంచలన నిర్ణయం..

**దాడులకు నిరసనగా ఎన్నికలు బహిష్కరిస్తున్నట్లు ప్రకటన**

**ఢాకా:** బంగ్లాదేశ్‌లో 2026, ఫిబ్రవరి 12న జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ముందుగా అక్కడి హిందూ మైనారిటీలు సంచలన నిర్ణయం తీసుకున్నారు. దేశంలోని హిందువులపై దాడులు అంతకంతకూ పెరిగిపోతున్న నేపథ్యంలో వారి నుంచి ఈ నిర్ణయం వెలువడింది.బంగ్లాదేశ్‌లోని శరీఅత్‌పూర్‌కు చెందిన ఔషధ దుకాణదారుడు ఖోకాన్ చంద్ర దాస్ ఉదంతం అక్కడి హిందువుల దుస్థితికి అద్దం పడుతోంది. డిసెంబర్ 31 రాత్రి దుండగులు ఖోకాన్‌పై పెట్రోల్ పోసి నిప్పంటించగా, ఆ మంటల్లో కాలిపోతున్న వ్యక్తి తన తండ్రి అని తెలియక అతని 13 ఏళ్ల కుమారుడు మొబైల్‌లో చిత్రీకరించడం అందరినీ కలచివేసింది. తీవ్ర గాయాలతో ఢాకా మెడికల్ కాలేజీలో చికిత్స పొందుతూ, జనవరి 3న ఆయన మృతిచెందారు. ఈ ఘటన అక్కడి హిందువులలో తీవ్ర భయాందోళనలను నింపింది.1971 జనాభా లెక్కల ప్రకారం బంగ్లాదేశ్‌లో హిందువుల జనాభా సుమారు 30 శాతంగా ఉండేది. కానీ నేడు అది కేవలం 9 శాతానికి పడిపోవడం గమనార్హం. ఇటీవలే దీపు చంద్ర దాస్, అమృత్ మండల్ తదితర హిందువులు మూక దాడులకు బలయ్యారు. 'గతంలో దాడులు జరిగేవి.. కానీ మనుషులను సజీవ దహనం చేయడం అనేది ఇప్పుడు కనిపిస్తున్న భయంకరమైన కొత్త పోకడ' అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రక్షణ కరువైన తరుణంలో పలు మైనారిటీ సంస్థలు రాబోయే ఎన్నికలను బహిష్కరించి, ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేయాలని యోచిస్తున్నాయి.

# 20 ఏళ్ల తర్వాత శివసేన భవన్‌లోకి..

జ్ఞాపకాలు ఉన్నాయి. వాటిని చెప్పడానికి రోజులు పడుతుంది" అని రాజ్ ఠాక్రే పేర్కొన్నారు. 1977లో భవన నిర్మాణం జరుగుతున్న వేళ జనతా పార్టీ ఊరేగింపు జరుగుతోందని, ఆ సమయంలో భవనంపైకి కొందరు రాళ్లు రువ్వారని అన్నారు. ట్యూబ్‌లైట్లు విసిరి శివసైనికులు వారికి దీటుగా బదులిచ్చారని గుర్తు చేసుకున్నారు. స్థానిక ఎన్నికల్లో భాగంగా.. 68 వార్డుల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన 'మహాయుతి' అభ్యర్థుల ఫలితాలను రద్దు చేయాలని ఉద్ధవ్ ఠాక్రే రాష్ట్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు. పోటీ చేయకుండానే విజయాలు సాధించడం అనేది జెన్ జడ్‌తోపాటు తొలిసారిగా ఓటు హక్కు వినియోగించుకునేవారు తమ హక్కును కోల్పోతారని అన్నారు. అధికారంలో ఉన్న మహాయుతి కూటమిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డ ఆయన.. ఏక్‌నాథ్ శిందే ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి బీఎంసీ సంపదను కాంట్రాక్టర్లకు ధారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు.

# ముగ్గుల పండుగ అద్భుతమైన సంస్కృతి

**45వ డివిజన్‌లో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులను ప్రధానం చేసిన "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి**



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జనవరి 04(జనంసాక్షి) :** సంక్రాంతి పండుగ ముగ్గుల పండుగగా, సాంప్రదాయక కళారూపాలను ముగ్గులుగా పిలుస్తారని తద్వారా ఇంటికి సంపదను - శ్రేయస్సును తెస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అల్ఫోర్స్ డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక 45 డివిజన్లో గల ఒక ప్రైవేట్ పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి రంగవల్లికల పోటిల ముగింపు సమావేశానికి, బహుమతులు ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ పండుగ శ్రేయస్సును తెస్తుందని దుష్టశక్తులను నివారిస్తుందని వారు చెప్పారు. అద్భుతమైన ముగ్గులు వేసినటువంటి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. సమాజహితమైన కార్యక్రమాలు చేస్తున్న 45వ డివిజన్ కాంటెస్ట్ అభ్యర్థి అజీమ్ ని అభినందిస్తూ.. భవిష్యత్తులో మరిన్ని చైతన్యవంతమైన కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన ప్రముఖ విద్యావేత్త సింగమరాజు మాట్లాడుతూ... మహిళలకు ప్రత్యేకమైనటువంటి పండగ సంక్రాంతి పండుగ అని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరు సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షిస్తూ సమాజ హితమైన కార్యక్రమాలకు చేయూతనివ్వాలని సూచించారు. కరీంనగర్ సిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత రెడ్డి మాట్లాడుతూ... చాలా చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన అజీమ్ కి ధన్యవాదాలు తెలిపారు. మొదటి బహుమతి జే. సరిత రూ. 5,000 నగదు బహుమతి, ద్వితీయ బహుమతి అరుణ రూ. 3,000 నగదు బహుమతి, తృతీయ బహుమతి మమత రూ. 2,000 నగదు బహుమతి, పాల్గొన్న 250 మహిళలందరికీ ప్రోత్సాహకంగా చీరలను బహుకరించారు. ఈ కార్యక్రమం లో విశ్వశాంతి పాఠశాల కరస్పాండెంట్ ఆంజనేయులు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకురాలు గందె కల్పన, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# అక్రమార్కులపై అధికారులు నిఘా పెట్టాలి

- గొండ్వాన సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్
- మండల కేంద్రంలో అక్రమ నిర్మాణాలు తొలగించాలి
- లక్షల రూపాయలతో ఏజెన్సీ భూములు క్రయ విక్రయాలు



**నూగూర్ వెంకటాపురం జనవరి 4(జనంసాక్షి):-** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘన చేస్తూ,అక్రమ కట్టడాలు యధేచ్ఛగా జరుగుతున్న అధికారులు నమ్మకు నేరెత్తినట్లుగా వ్యవహరించడం సరికాదని, గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ విమర్శించారు.ఆదివారం ఆదివాసి గ్రామాలు పర్యటించి వారి యొక్క సమస్యలు తెలుసుకోవడం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ మీడియా ముఖంగా మాట్లాడుతూ. వెంకటాపురం మండల కేంద్రంగా గిరిజనేతరులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్న, అధికారులు మాత్రం బెల్లం కొట్టే రాయి వలె ,ఇటు పంచాయతీ అట రెవెన్యూ అధికారుల వ్యవహార శైలి కొనసాగుతుందని ఆయన విమర్శించారు. భారత రాజ్యాంగం (244) ప్రకారంగా 5 వ షెడ్యూల్ ప్రాంతంలో పొందుపరిచిన,ల్యాండ్ ట్రాన్స్ఫర్ రెగ్యులేషన్ 1939 (ఎల్టిఆర్ )లేదా దాని అనుబంధ చట్టాలైన 1/59 1/70 వంటి పటిష్టమైన చట్టాలు ఉన్నప్పటికీ గిరిజన నేతలు ఆ చట్టాలని ఉల్లంఘిస్తూ,యధేచ్ఛగా దేచ్ఛగా భూములను క్రయవిక్రయాలు చేస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆయన అధికారుల పై మండిపడ్డారు.అక్రమార్కులు ఎల్ టీ ఆర్ చట్టానికి తూట్లు పొడుస్తూ చట్టాల యొక్క లోసుగులను ఉపయోగించుకొని గిరిజనేతరులు భూములు పొందడం లేదా అని అధికారా యంత్రాంగాన్ని సూటిగా ప్రశ్నించారు. ఇది ఇలాగే కొనసాగితే ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులు తప్ప ఆదివాసులు ఉండరని,మళ్ళీ అడవులకి వెళ్లె నివసించే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే వెంకటాపురం మండల కేంద్రంలో జరుగుతున్న గిరిజనేతరుల భూముల క్రయవిక్రయాలు,కొత్త నిర్మాణాలు ఆపాలని అధికారులని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పర్శిక్ అనిల్, నవీన్, ఆదివాసులు ఉన్నారు.


## తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్ష 2026కు దరఖాస్తులకు ఆహ్వానం

- దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ జనవరి 21 ప్రవేశ పరీక్ష 2026 ఫిబ్రవరి 22
- ములుగు జిల్లా డిసివో డాక్టర్ ఏ. వెంకటేశ్వర్లు..



**ములుగు,జనవరి 04 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ గురుకులాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష 2026 ద్వారా 2026 27 విద్యా సంవత్సరానికి 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించనున్నట్లు ములుగు జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు గారు ఒక ప్రకటనలో తెలిపారు ఈ ప్రవేశ పరీక్ష ద్వారా తెలంగాణ సోషల్ వెల్ఫేర్ ట్రైబల్ వెల్ఫేర్ బీసీ వెల్ఫేర్ మైనారిటీ రెసిడెన్షియల్ సంస్థల ఆధ్వర్యంలోని గురుకుల పాఠశాలలో ప్రవేశాలు కల్పించబడతాయని తెలిపారు ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 22 2026 ఆదివారం ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తారని తెలిపారు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ జనవరి 21 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ఈ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్య నాణ్యమైన భోజనం వసతి పుస్తకాలు యూనిఫాంలో క్రీడ సామాగ్రితో పాటు ఐఐటి నీట్ సి యుఈటీ వంటి జాతీయస్థాయి పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందించబడుతుందని జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు తెలిపారు దరఖాస్తులు పూర్తిగా ఆన్లైన్ విధానంలో స్వీకరించ బడతాయని అర్హత కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు అధికారిక వెబ్సైట్లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ప్రవేశాలు మెరిట్ రిజర్వేషన్ నిబంధనల ప్రకారం ఇవ్వబడతాయని తెలిపారు ములుగు జిల్లా పరిధిలోని అర్హత కలిగిన విద్యార్థులు విద్యార్థినిలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని ములుగు జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు కోరారు.

## స్టేట్ లెవల్ కుంపు అండ్ కరాటేలో మంచిర్యాల విద్యార్థులకు బహుమతులు




**నస్పూర్(జనంసాక్షి):** చెన్నూరులో నిర్వహించిన ఆరోవ స్టేట్ లెవెల్ కుంపు అండ్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో మంచిర్యాల టైక్వాండో విద్యార్థులు బి.సహస్రక్షి గోల్డ్ మెడల్,బి.శ్రీ శాంత్ గోల్డ్ మెడల్,వి.విఖ్యాతన్ బ్రాంజ్ మెడల్ గెల్చుకున్నారని మంచిర్యాల్ డిస్ట్రిక్ట్ సీనియర్ టైక్వాండో మాస్టర్ హరికృష్ణ,కోచులు సారీష్,నాగలక్ష్మి, రాజేశ్వర్, వెంకటేష్ జెట్టి కృష్ణ,అనిత ఒక ప్రకటనలో తెలిపారు.

# జిల్లాలోనే అత్యధిక స్థానాల్లో తాండూర్‌లో బీసీ సర్పంచుల విజయం

- వారిని సన్మానించడం చాలా గర్వంగా ఉంది
- తాండూర్ నియోజకవర్గ బీసీ సంఘం కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్
- ప్రతి సర్పంచ్ రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలుసుకోవాలి
- అడిషనల్ ఎస్పీ జి. మధుసూదన్ రావు
- తాండూర్‌లో 67 మంది బీసీ సర్పంచులకు ఘన సన్మానం







**తాండూరు జనవరి 4(జనంసాక్షి):** తాండూర్ నియోజకవర్గం బీసీ సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన బీసీ సర్పంచులకు ఘన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు, తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ అధ్యక్షత నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తాండూర్, యాలాల్, బషీరాబాద్, పెద్దేముల్ మండలాల నుండి ఎన్నికైన బీసీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ జి. మధుసూదన్ రావు హాజరయ్యారు. అలాగే ప్రముఖ వైద్యులు డాక్టర్ జయప్రసాద్, విద్యావేత్త పర్వద రామకృష్ణ తదితరులు అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, రాజకీయాలకు అతీతంగా వివిధ కులాల వారీగా ఉన్న బీసీలను ఒక్క తాటిపైకి తీసుకువచ్చి ఇంత పెద్ద కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన బీసీ సంఘం నాయకులను అభినందించారు. రాబోయే రోజుల్లో సర్పంచ్‌లకే కాకుండా జడ్పిటిసి, ఎంపిటిసి, మున్సిపల్ కౌన్సిలర్ స్థానాల్లో కూడా బీసీలు పోటీ చేసి, జనరల్ వార్డుల్లో గెలుపు సాధించాలని ఆకాంక్షించారు.కందుకూరి రాజ్ కుమార్ మాట్లాడుతూ, తాండూర్ నియోజకవర్గంలో కేవలం 20 శాతం సర్పంచ్ స్థానాలు మాత్రమే బీసీలకు రిజర్వ్ అయినప్పటికీ, అదనంగా 26 శాతం బీసీ అభ్యర్థులు జనరల్ స్థానాల్లో గెలవడం వికారాబాద్ జిల్లా మాత్రమే కాకుండా తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ఒక ఘనతగా నిలిచిందన్నారు.ముఖ్య అతిథి రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ జి. మధుసూదన్ రావు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ద్వారా సర్పంచులకు ప్రత్యేకమైన హక్కులు కల్పించబడ్డాయని, ప్రతి సర్పంచ్ ఆ హక్కులను పూర్తిగా తెలుసుకుని, గ్రామాభివృద్ధి కోసం సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. తాండూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాలను కలిపి మొత్తం 67 మంది బీసీ సర్పంచులు విజయం సాధించారని, వారందరినీ శాలువాలు, మొమెంటోలతో ముఖ్య అతిథులు మరియు బీసీ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు సయ్యద్ సుకుర్ గడ్డం వెంకటేష్ విజయేందర్ కేఎన్ రాజు అనిత మంజుల న్యాయవాదులు గోపాల్ దిలీప్ సింగ్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచులు పండరి రాజ్ కుమార్ భార్గవి బీసీ సంఘం మండలాల అధ్యక్షులు నరేందర్ లక్ష్మణ చారి శ్రవణ్ కుమార్ బసంత్ కుమార్ బీసీ సంఘం యువ నాయకులు బసవరాజ్ రాము ముదిరాజ్ పరమేష్ దుబాయ్ వెంకట్ హరి ప్రసాద్ పండు గౌడ్ మహిళా ప్రతినిధులు అనిత మంజుల నరసమ్మ జగదీశ్వరి మధులత శ్రీనివాస్ చారి శివ లీల విజయలక్ష్మి కుల సంఘాల ప్రతినిధులు రాజు యాదవ్ పరమేష్ నాయి రజక కృష్ణ కమలాకర్ అరుణ్ రాజ్ ఏలేటి శ్రీనివాస్ నవీన్ టేలర్ రమేష్ గోపాల్ డాక్టరేట్ నర్సింలు దవులయ్య తదితరులు పాల్గొని సర్పంచ్లను ఘనంగా సన్మానించారు.

## పారమిత పాఠశాల"విజ్ కిడ్ 2025 - 26 కాంటెస్ట్"కి విశేష స్పందన





- విద్యార్థులకు నగదు పురస్కారం రూ. 4 లక్షలు
- పారమిత పాఠశాలల చైర్మన్ డా. ఇ.ప్రసాదరావు

**కరీంనగర్, జనవరి 04 (జనంసాక్షి) :** స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాల ఆధ్వర్యంలో ఆదివారం రోజు నిర్వహించిన విజ్ కిడ్ కాంటెస్ట్‌కి విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుండి విశేష స్పందన లభించిందని పారమిత పాఠశాలల చైర్మన్ డా. ఇ.ప్రసాదరావు తెలిపారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు మాట్లాడుతూ... ఈ కాంటెస్ట్ ని 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న పారమితేతర విద్యార్థులకు నిర్వహించడం జరిగిందని, ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పాఠశాలల నుండి 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు దాదాపు 3500 కి పైగా విద్యార్థులు ఈ పరీక్ష ని రాసారని తెలిపారు. ఈ విజ్ కిడ్ కాంటెస్ట్ ముఖ్య ఉద్దేశ్యము పిల్లలను మ్యాథ్స్ , సైన్స్ విభాగాలలో ప్రోత్సాహించడానికి వారిలోని ప్రతిభను వెలికి తీయడానికి దోహదపడుతుందని ఈ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రతీ తరగతి నుండి పదిమంది విద్యార్థులకు నగదు బహుమతి, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేయబడుతాయని, అన్ని తరగతులకు కలిపి మొత్తం నగదు పురస్కారం 4 లక్షల రూపాయలను అందజేస్తామని పారమిత పాఠశాలల చైర్మన్ డా. ఇ.ప్రసాదరావు తెలిపారు. విద్యార్థులలో సమగ్ర అభివృద్ధిని, నేర్చుకోవాలనే ఆసక్తిని, ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందించడానికి ఈ పరీక్ష ను ప్రతీ సంవత్సరం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, రష్మిత, అనుకర్ రావు, వినోద్ రావు, వి.యు.యం. ప్రసాద్, హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పి.టి.ఐ.లకు మినిమం బేసిక్ పే చెల్లించాలి



**వరంగల్ ఈస్ట్, జనవరి 4 (జనంసాక్షి):** వరంగల్ నగరంలోని మట్టేవాడలో జరిగిన పార్ట్ టైం బోధకుల సంఘ నాయకుల సమావేశానికి, తెలంగాణ ఆర్ట్, ఫిజికల్ అండ్ వర్క్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కమలాకర్ రావు హాజరై మాట్లాడుతూ, గత 13 సంవత్సరాల నుండి అతి తక్కువ చాలీచాలని వేతనాలతో ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ పాఠశాలలో పార్ట్ టైం పేరుతో ఫుల్ టైం విధులు నిర్వర్తిస్తున్నటువంటి ఆర్ట్ ఫిజికల్ వర్క్ ఎడ్యుకేషన్ టీచర్స్ యొక్క వేతనాలను వెంటనే పెంపుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈక్వల్ వర్క్ ఈక్వల్ పేలో భాగంగా విద్యాశాఖలో వీరి ఉద్యోగులకు సమానమైన ఆర్ట్ క్రాఫ్ట్ టీచర్ల మినిమం బేసిక్ పేను వీరికి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్తు కార్యాచరణలో భాగంగా త్వరలో మినిమం బేసిక్ సాధించుటకు పోరాటంలో భాగంగా రాష్ట్ర ఉన్నత న్యాయస్థానానికి వెళ్లడానికి ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భముగా అనిత, పావని, కరుణ కుమారి, రమాదేవి, రమణి తదితర మహిళా ఉపాధ్యాయురాళ్లను గౌరవించుకున్నారు. ఈ కార్యక్రమంలో పి టి ఐ సంఘ నాయకులు రమేష్, హరి గోపాల్, వనమాచారి, బిక్షపతి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం

- రేగడిమద్దికుంట పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్
- రూ.2.43 లక్షల ప్రజాధనం అనుమతి లేకుండా వినియోగం

**పెద్దపల్లి,జనవరి 04(జనంసాక్షి) :** గ్రామ పంచాయతీ నిధుల నిర్వహణలో తీవ్ర అవకతవకలకు పాల్పడ్డారన్న ఆరోపణలతో సుల్తానాబాద్ మండలం రేగడిమద్దికుంట గ్రామ పంచాయతీ కార్యదర్శి కే. శ్రీనివాస్‌ను సస్పెన్షన్‌కు లోబరుస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజల నుంచి వసూలు చేసిన పన్ను మొత్తాలను ప్రభుత్వ ఖాతాలకు జమ చేయకుండా స్వంత అవసరాలకు వినియోగించారని అధికారుల విచారణలో తేలింది .2024?25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రేగడిమద్దికుంట గ్రామంలో మొత్తం రూ.6,31,057 ఇంటి పన్ను వసూలు కాగా, అందులో కేవలం రూ.3,87,382 మాత్రమే ప్రభుత్వ ఖజానాకు జమ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. మిగిలిన రూ.2,43,675ను నిబంధనలకు విరుద్ధంగా వినియోగించినట్లు గుర్తించారు. ఇదే వ్యవహారంపై నవంబర్ 6న జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో విచారణ జరగగా, పది రోజుల్లో పెండింగ్ మొత్తాన్ని చెల్లిస్తానని కార్యదర్శి హామీ ఇచ్చినా, ఆచరణలో అమలు జరగలేదని అధికారులు తెలిపారు. అనంతరం మండల పంచాయతీ అధికారి చేపట్టిన విచారణలో బహుళ విధుల కార్మికుల జీతాల కోసం వసూలు చేసిన రూ.2,56,500లో రూ.2,18,000 మాత్రమే చెల్లించి, మిగిలిన రూ.38,500ను దుర్వినియోగం చేసినట్లు వెల్లడైంది.అలాగే టీఎస్ బీపాస్ ఖాతా నుంచి మరో రూ.1,35,000ను అనుమతులు లేకుండా వినియోగిం చినట్లు తేలడంతో, మొత్తం రూ.4,17,175 ప్రజాధనం నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు చేసినట్లు జిల్లా యంత్రాంగం నిర్ధారించింది.ఈ నేపథ్యంలో సంబంధిత కార్యదర్శిని తక్షణమే సస్పెన్షన్‌కు లోబరుస్తూ, క్రమశిక్షణా విచారణ పూర్తయ్యే వరకు గ్రామ పంచాయతీనే కేంద్ర కార్యాలయంగా కొనసాగించాలని, అనుమతి లేకుండా కేంద్ర కార్యాలయాన్ని విడిచిపెట్టరాదని కలెక్టర్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ప్రజాధనంపై చిన్న నిర్లక్ష్యానికైనా చోటులేదన్న స్పష్టమైన సందేశాన్ని ఈ చర్యలు ప్రతిబింబిస్తున్నాయి.

# రామగుండం - మణుగూరు రైల్వే లైన్ డీపీఆర్ పూర్తి




- మారుపేర్ల సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తా
- పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**గోదావరిఖని, (జనంసాక్షి) :** రామగుండం-మణుగూరు రైల్వే లైన్ డిపిఆర్ పూర్తయిందని పెద్దపెల్లి పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీకృష్ణ తెలిపారు. రైల్వే లైన్ పనులకు సంబంధించి నాలుగు వేల కోట్ల రూపాయలు మంజూరైనట్టు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం గోదావరిఖని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడారు.సింగరేణి బొగ్గు సంస్థలో దశాబ్దాల పాటు కార్మికుల సమస్యల పరిష్కారం పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడుతానని చెప్పారు. మారుపేర్ల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రామగుండం లో 2400 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ వస్తుందని, త్వరలోనే పనులు మొదలవుతాయని పేర్కొన్నారు. అంతర్గంలో హెయిర్ పోర్ట్ నిర్మాణానికి సంబంధించి సర్వే జరుగుతుందన్నారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్పు పై ఎంపీ మండిపడ్డారు. వందరోజుల పని విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తగ్గించే కుట్రలు చేస్తుందని ఆరోపించారు. పెద్దపెల్లి జిల్లాలోని కుందనపల్లి-కన్నాల గ్రామాలకు సంబంధించి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు అతి త్వరలో ప్రారంభం అవుతాయని ఎంపీ తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అదాని..అంబానీల కోసం మాత్రమే పనిచేస్తుందని ఎంపీ వంశీకృష్ణ అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ను అప్గ్రేడ్ చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. అదేవిధంగా అంతర్గాం మండలంలోని లింగాపూర్ ప్రాంతంలో లేదర్ పార్క్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు ఎంపీ వంశీకృష్ణ పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో మినిమం వేజ్ బోర్డ్ మాజీ చైర్మన్ బాబర్ సలీం పాషా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుమ్మడి కుమార్ స్వామి, పి. మల్లికార్జున్, విజయ్ , రాచకొండ కోటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ల లబ్ధి కోసమే ప్రాజెక్టులు

- శాస్త్రీయత లేని డిజైన్లతో నిధుల దుర్వినియోగం
- ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్



**హుజురాబాద్, జనవరి 4 (జనంసాక్షి) :** కాంట్రాక్టర్ల కోసమే గత బీఆర్ఎస్ ప్రభుత్వనీ ప్రాజెక్టులు నిర్మించిందని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ ఆరోపించారు. గత ప్రభుత్వం తెలంగాణ ప్రజల ప్రయోజనాలను పక్కనపెట్టి, కేవలం కాంట్రాక్టర్ల లబ్ధి కోసమే ప్రాజెక్టులను నిర్మించిందని విమర్శించారు. ఆదివారం హుజూరాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ హాల్ లో నిర్వహించిన డీటీఎఫ్ జిల్లా విద్యా సదస్సు, డీటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ పలకల ఈశ్వర్ రెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ... ప్రాజెక్టుల నిర్మాణం, డిజైన్ విషయంలో కనీస జాగ్రత్తలు పాటించలేదని ఆయన మండి పడ్డారు. కాంట్రాక్టర్లకు ప్రయోజనం చేకూర్చాలనే తొందరలో శాస్త్రీయత లేని డిజైన్లతో నిధులను దుర్వినియోగం చేశారని అన్నారు. ఒకవేళ నిధులను సక్రమంగా వినియో గించి ఉంటే తెలంగాణ అవసరాలు ఎప్పుడో తీరేవని ఆయన అభిప్రాయపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇప్పటికే విజిలెన్స్ విచారణ, కాగ్ నివేదిక, ఘోష్ కమిటీ నివేదికలు వచ్చాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీటిపై వేగంగా స్పందించాలని, తప్పు చేసిన కఠిన చర్యలు తీసుకోకపోతే వారిపై భవిష్యత్తులో ఇలాంటి పొరపాటు పునరావృతమయ్యే ప్రమాదం ఉంది అని కోదండరామ్ హెచ్చరించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల రాష్ట్రానికి భారీ నష్టం వాటిల్లిందని ఆయన పేర్కొన్నారు. జూరాల దగ్గర నిర్మించాల్సిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును శ్రీశైలంకు మార్చడం వల్ల తెలంగాణ తన వాటా కోసం పోరాడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ కార్యక్రమంలో వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్, జన సమితి నాయకులు ముక్కెర రాజు, డిటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రతినిధులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## అల్ప సంఖ్యాకుల గురుకులంలో ..

# వసతులు, పరిశుభ్రత అల్పం

- ముగ్గురు మంత్రుల జిల్లాలో దుస్థితి
- నిద్రావస్థలో మైనారిటీ సంక్షేమం
- రోగాల పుట్టగా, అపరిశుభ్రత నిలయాలుగా గురుకులాలు
- కలెక్టర్లు సీరియస్‌గా తీసుకోవాలి








**ఖమ్మం టౌన్ (జనంసాక్షి) :** ఖమ్మం నగరంలోని మైనారిటీ గురుకులం స్కూల్, కాలేజీ ల్లో కనీస సౌకర్యాలు, వసతులు, పరిశుభ్రత పాటించడం లేదు. వేలాది మంది విద్యార్థులు చదువుతున్న గురుకులా ల్లో పరిశుభ్రత లేకపోవడం పై ఆందోళన నెలకొంది. నేటి బాలలు రేపటి పౌరులు అనే విషయాన్ని మరిచి చదువుకునే పరిసరాలను అపరిశుభ్రంగా ఉంచుతున్నారు. వేలాది మంది పిల్లల జీవితాలతో చెలగాటం ఆడుతు న్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ కేవలం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోనే తమ విధులు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. దాంతో స్థానిక అధికారులు తాము చెప్పిందే వేదంగా భావిస్తున్నారు. ఆవరణలోనే చెత్త నింపి ఉంచుతున్నారు. ప్రహరి గోడకు ఆనుకొని మురుగు నీటి స్టోరేజ్ ఉండటంతో విపరీతమైన దోమలు , ఈగలు వస్తున్నాయి. దుర్వాసన వెదజల్లుతుంది. చుట్టు ప్రక్కల ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది. బయట నిలబడే పరిస్థితి లేకుండా పోయిందింది. మైనారిటీ సంక్షేమ శాఖ పూర్తి స్థాయి లో నిద్రావస్థలో ఉం టుంది. కనీసం గురుకులాలకు వెళ్లి పరిశీలించే పరిస్థితి లేదు. లక్షల్లో జీతాలు తీసుకోవడం తప్పా విద్యార్థుల గురించి పట్టించుకోవడం లేదని గురుకులాల పరిసరాలు సాక్ష్యం చెబుతు న్నాయి. మైనారిటీ గురుకులాల్లో అనేక మంది పేద విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేట్ స్కూల్ లో చదివించలేని ఆర్థిక బలహీన పరిస్థితులు ఉన్న ప్రజలు అధికం గా గురుకులాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆ విద్యార్థులు ఉంటేనే అనేక మంది ఉద్యోగాల ద్వారా జీవనోపాధి పొందు తున్నారు అనే విషయాన్ని స్థానిక సంక్షేమశాఖ మరిచింది. ఇన్ని రోజుల నుంచి సమస్య వెంటాడుతూనే వుంది. అయినప్పటికీ వాటి పరిష్కార మార్గాలు కానరావడం లేదు. ఖమ్మం అల్లీపురం రోడ్డులో ఉన్న గర్ల్స్ హాస్టల్ దుస్థితిని ఇంత వరకు చక్క పెట్టలేకపోతున్నారు. మొక్కుబ డిగా చదువులు చెప్పి లక్షలు, వేల జీతాలు తీసుకుంటున్నారు. పరిసరాల్లో అపరిశుభ్రత వాతవరణం పై ఉన్నతాధికారులకు నివేదికలు పంపించడం లేదు. గదుల్లోకి దోమలు వస్తున్నాయి. పక్కనే మురుగు నీరు నిల్వ ఉండడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. తినే సమయంలో మురుగు వాసనకు పిల్లలు వాంతి చేసుకునే పరిస్థితి ఉంది. ఎన్నిసార్లు చెప్పిన స్టాఫ్ పట్టించుకునే పరిస్థితి లేదు. ఫిర్యాదు చేసిన విద్యార్థులపై పగబట్టి వారిని నిరంతరం వేధింపులకు గురిచేస్తున్నారు. దాంతో ఫిర్యాదు చేసే పిల్లలు భయపడిపోతున్నారు. 24 గంటలు ఉండి చదువుకునే చోటు కాబట్టి అనుక్షణం సూటిపోటి మాటలతో విద్యార్థులను వేధిస్తారని ఎలాంటి దుస్థితి ఉన్న చెప్పుకోవడంలో సంకోచిస్తున్నారు. క్రీడల కోసం ఏర్పాటు చేసి ఊయల రాడ్లు వంగిపోయి, కొన్ని విరిగిపోయి ఉన్నాయి. వాటిని కనీసం మరమ్మతు చేయకుండా వదిలేస్తున్నారు. అధిక బరువుతో ఉండే రాడ్లు కింద పునాదిలో పట్టుకోకపోవడంతో అవి మీద పడే అవకాశం ఉన్నప్పటికి ఎవరూ పట్టించుకోవడం లేదు. ప్రమాదం జరిగితే తప్పా స్పందించని మనస్తత్వం మైనారిటీ గురుకులంలో కనిపిస్తుంది. ఎక్కడివాళ్లు అక్కడే గప్‌చిప్‌ఖమ్మం నగరాన్ని దాటి బదిలిపై వెళ్లే పరిస్థితి లేదు. ఇక్కడిక్కడే బదిలి కోరుకుంటున్నారు. అందరు సిండికేట్ అవ్వడంపై అధికారులకు, నాయకులకు తప్పుడు నివేదికలు ఇవ్వడం పరిపాటిగా మారింది. ఎంత తప్పు జరిగినా.. ఎంత నిర్లక్ష్యంగా ఉన్న కింది నుంచి పైవరకు అందరు సిండికేట్ అయ్యారు. దాంతో గురుకులాల్లోని దుస్థితి బయటకు రాకుండా పోయింది. ఎన్ని వార్తలు రాసిన ఉన్నత అధికారులు తప్పు చేసిన కింది స్థాయి అధికారులకు లీకులు ఇచ్చి పరిస్థితి చక్కదిద్దుకోమని ఫలానా సార్, మేడమ్ వస్తున్నారని సకలసౌకర్యాలు సిద్ధం చేయమని సలహా ఇస్తున్నారు. దాంతో వాటికి పడిపోయిన ఉన్నతాధికారులు ఆల్ రైట్ ఆల్ గుడ్ అనే నివేదిక పంపి తప్పు చేసిన వారిని కాపాడుతున్నారు. మైనారిటీ గురుకులాల్లోకి విద్యార్థి సంఘాలను రానివ్వకుండా హక్కులను తుంగలో తొక్కి వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇప్పటికైనా మంత్రులు, జిల్లా కలెక్టర్లు మైనారిటీ గురుకులాల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇక్కడే తిష్టవేసి ఉన్న వారిని వివిధ ప్రాంతాలకు బదిలి చేసి క్రమశిక్షణ చర్యలు తీసుకో వాలని తల్లిదండ్రులు, పిల్లలు కోరుతున్నారు.

## కంటిచూపుకై సహకరించరూ...!



**ఖమ్మం టౌన్ (జనంసాక్షి):** పెయింటింగ్ పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకునే ఓ యువకుడికి ఆ పెయింటింగ్ కెమికల్స్ ప్రభావానికి రెండు కళ్ళు పోయిన ఘటన ఖమ్మం జిల్లా పాండురంగాపురం లో చోటు చేసుకుంది. ఖమ్మం నగరానికి ఆనుకుని ఉన్న పాండురంగాపురానికి చెందిన ఏర్పుల శ్రీకాంత్ అనే యువకుడు పెయింటింగ్ పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకునే వాడు. గత 20 ఏళ్లుగా ఆ వృతి మీదనే ఆధారపడి జీవిస్తున్నాడు. ఈ క్రమంలో గత మూడున్నర సంవత్సరాల క్రితం నుంచి కంటి చూపు మందగిస్తూ వస్తుందని, క్రమ క్రమంగా తగ్గిపోయి మూడు సంవత్సరాల క్రితం పూర్తిగా కంటి చూపు పోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు. తల్లిదండ్రి లేకుండా అనాధగా పెరిగిన శ్రీకాంత్ వివాహం చేసుకున్న కొద్ది సంవత్సరాలకే కంటి చూపు కూడా పోవడంతో కుటుంబం వీధిన పడిందని స్థానికులు అంటూ అంటున్నారు. రెక్కాడితేగాని డొక్కాడని పేదింటి పెయింటర్ కు 36 ఏళ్లకే కొండంత కష్టం వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ ప్రైవేట్ ఆసుపత్రుల్లో 5 లక్షల వరకు ఖర్చు చేశామని, కేరళా వైద్యంతో కంటి చూపువచ్చే అవకాశం ఉన్నదని, దానికి 5 లక్షలకు పైన ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపినట్లు చెప్పాడు. మానవతా వాదులు, దాతలు వైద్యం చేయించడానికి ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నాడు. సహాయం చేయాలనుకునే దాతలు 8019222023 నెంబర్ ను సంప్రదించాలని వేడుకున్నాడు.

## రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మరోసారి గులాబీ జెండా ఎగరాలి

### పట్లోళ్ల కార్తీక్ రెడ్డి



**శంకర్ పల్లి, జనవరి 04(జనంసాక్షి):** శంకర్పల్లి పట్టణం లోని వైభవ్ బాంకెట్ హాల్ లో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మాజీ సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో శంకర్పల్లి పట్టణంలో మరోసారి గులాబీ జెండా ఎగరవేయాలని పేర్కొన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల వైఫల్యాలను మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. మున్సిపాలిటీలో అనేక సమస్యలు నెలకొన్నాయని, వాటి పరిష్కారంలో ప్రభుత్వం ఎలాంటి చొరవ చూపడం లేదని అన్నారు. వార్డుల వారిగా బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గండిచర్ల గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీలు గోవర్ధన్ రెడ్డి, నర్సింలు, మాజీ మార్కెట్ చైర్మన్ మాణిక్ రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ బిస్లోల్లా శ్రీధర్, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, పార్సి బాలకృష్ణ, మల్లారెడ్డి, శ్రీకాంత్ గౌడ్, ప్రభు గౌడ్, ఎజాస్, వేణుగోపాల్ రెడ్డి, పోచయ్య, శంకర్, జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలు సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలు



- నూతన సేవాలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణానికి ప్రతిష్టాపన
- స్లాబ్ నిర్మాణానికి సుమారు రూ.8 లక్షలు విరాళం ప్రకటించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**తలకొండపల్లి జనవరి 04(జనంసాక్షి):** దేవాలయాలు మన సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలని ఐక్యత పౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం తలకొండపల్లి మండలంలోని బల్గులపల్లి తండాలో నూతనంగా నిర్మిస్తున్న సేవలాల్ మహారాజ్, హనుమాన్, తుల్జా భవాని, మరియు లింగబసవేశ్వరస్వామి వార్ల గడప ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరైనరు. ఈ సందర్భంగా ఆయనకు గిరిజన నాయకులు ఘన స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న సేవాలాల్ మహారాజ్, హనుమాన్, లింగబసవేశ్వర స్వామి మరియు తల్జాభవాని మాత ఆలయ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బల్గులపల్లి తండాలో ఇంత పెద్ద ఎత్తున నిర్మిస్తున్న ఆలయాలు నిర్మించడం మంచి పరిణామం అన్నారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారంగా స్లాబ్ నిర్మాణానికి అవసరమైన రూ. 8 లక్షల స్టీల్ ను విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. దేవాలయాలు కేవలం ప్రార్థన స్థలాలే కాకుండా మన ఆధ్యాత్మిక సంపద అని, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబాలైన దేవాలయాలు, కొత్త నిర్మాణాలతో మన భవిష్యత్ తరాలకు గొప్ప ప్రయత్నాలని తెలిపారు. ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లపుడు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాత్లవత్ విజయదాస్ నాయక్, మాజీ సర్పంచ్ దశరథ్ నాయక్, ఆలయ కమిటీ చైర్మన్ దాస్ నాయక్, ప్రెసిడెంట్ కిషన్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ నాయక్, వస్య నాయక్, జనరల్ సెక్రటర్ యాదగిరి, జాయింట్ సెక్రటరీ రమేష్, బాలకృష్ణ, ట్రెజరర్ రవి, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ బాలు నాయక్, బధ్య నాయక్, అడ్వైసర్ దేవ్యా నాయక్, రాజేష్ నాయక్ లతో పాటు గిరిజన మహిళలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- విద్యా, వైద్యం, ఉపాధి పై ప్రభుత్వం దృష్టి
- గత ప్రభుత్వంలో 3 నుంచి 5 వేల కోట్లు ఇసుక స్కామ్ కు పాల్పడ్డ బాల్క సుమన్
- పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ



**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 4 (జనంసాక్షి):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ం ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తోందని ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ పేర్కొన్నారు. ఆదివారం నాడు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎంపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు కనీస అవసరాలైన విద్యా వైద్యం ఉపాధిపై ప్రభుత్వం దృష్టి పెట్టి ఆర్థికంగా ఇబ్బందులున్న వాటిని అమలుచేస్తూ ప్రజల అవసరాలను తీరుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను విజయవంతంగా అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మంచిర్యాల పెద్దపల్లి నియోజకవర్గాలు ఇండస్ట్రీలను తీసుకురావడానికి పార్లమెంట్‌లో ప్రస్తావించానని ఆయన గుర్తు చేశారు. అయిదు వందల నుండి 1000 కోట్లతో కండక్టర్స్ సెమి ఇండస్ట్రీస్ తెలంగాణకు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాయని పేర్కొన్నారు. మంచిర్యాలలో వందే భారత్ స్టాప్ తీసుకురావడం తో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోయాయని ,అలాగే మంచిర్యాలలో వందే భారత్ హాల్టింగ్ తో రైల్వేకు ఆదాయం సమకూరుతుందని తెలిపారు .హమాలీవాడ ఫుట్ ఓవర్ బ్రిడ్జి 10 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని అన్నారు .సింగరేణి రైటైర్డ్ కార్మికుల పెన్షన్ 10 వేలకు పెంచాలని పార్లమెంట్ లో డిమాండ్ చేశానని తెలిపారు . మందమర్రి లేదర్ పార్క్ ఏర్పాటు, మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో బాల్క సుమన్ 3 వేల నుంచి 5 వేల కోట్లు ఇసుక స్కామ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ పై బాల్క సుమన్ బురదజల్లడం మానుకోవాలని హితువు పలికారు బెల్లంపల్లిలో జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగ యువతీ యువకులకు రెండు వేల జాబ్ లు ఇవ్వడం జరిగిందని, నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాదే లక్ష్యంగా కార్యాచరణ చేస్తున్నాం.

## వెనిజులాపై అమెరికా సైనిక దాడి అప్రజాస్వామికం

### వెనిజులా అధ్యక్షుడు మధురో అరెస్టుకు ఏఐవైఎఫ్ ఖండన




**హైదరాబాద్ (జనంసాక్షి):** బొలివేరియన్ రిపబ్లిక్ ఆఫ్ వెనిజులా దేశం పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నీచంగా సార్వభౌమాధికార నియమా లను ఘోరంగా ఉల్లంగిస్తూ వైమానిక దురాక్రమణ దాడులకు పాల్పడి వెనిజులా దేశ అధ్యక్షుడు నికోలాస్ మధురో, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌లను అత్యంత దుర్మార్గ, చట్టవిరుద్ధ పద్ధతుల్లో అరెస్టు చేయదడా న్ని నిరసిస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో మల్లాపూర్ ఎలీఫెంటా కూడలి వద్ద ప్లకార్డుల ం చేతబూని ట్రంప్ కు వ్యతిరేకంగా నిరసన ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్. మాట్లాడుతూ మూడో ప్రపంచ దేశమైన వెనుజులాపై అమెరికా సామ్రాజ్యవాద కుట్రలను వారు తీవ్రంగా ఖండించారు. ఆ దేశ ప్రజలచే ప్రజాస్వామ్యంగా ఎన్నికైన దేశాధ్యక్షుడిపై, ఆయన కుటుంబంపై ఇలాంటి బెదిరింపులు, అరెస్టులు చేయడం అంతర్జాతీయ చట్టాలకు, మానవ హక్కులకు, ఐక్యరాజ్య సమితి నియమ, నిబంధనలకు దేశాల సార్వభౌమత్వాలను ఉల్లంగించడమని వారు అన్నారు. వెనిజులా ప్రజల తీర్పుతో ఏర్పడిన ప్రభుత్వాన్ని కూల్చివేయాలనే లక్ష్యంతో అమెరికా సామ్రాజ్యవాదం రాజకీయ, న్యాయ, సైనిక మార్గాల్లో సాగిస్తున్న దాడులేనని వారు విమర్శించారు. ప్రపంచంలో అత్యధిక చమురు నిక్షేపాలు కలిగిన దేశం వెనిజులా అని, ఆ నిల్వలను దోచుకోవాలనే నీచ కుట్రలతో, సహజ వనరులపై ఆధిపత్యం కోసం ఒక దేశ నాయకత్వాన్ని నేరస్తులుగా ముద్రవేసి అరెస్టు చేయాలనుకోవడం ఆధునిక వలసవాద దురహంకారానికి ప్రతిరూపమని తెలిపారు.. ఇవి అధ్యక్షుడు మధురోపై జరిగిన వ్యక్తిగత దాడులు మాత్రమే కాదనీ, ఇవి మొత్తం వెనిజులా ప్రజలపై, వారి స్వాతంత్రంపై హక్కులపై జరిగిన దాడులని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు వెనిజులా ప్రజల పోరాట సంకల్పాన్ని బలహీనపరచలేవనీ, అంతర్జాతీయ సమాజం ఈ దుర్మార్గమైన అరెస్టు లను వెంటనే ఖండించాలన్నారు. వెనిజులా అంతర్గత వ్యవహారాల్లో జోక్యాన్ని తక్షణమే ఆపాలనీ, ఆ దేశ సార్వభౌమత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని, భారత ప్రభుత్వం కూడా సామ్రాజ్యవాద ఒత్తిళ్లకు లోనుకాకుండా స్వతంత్ర విదేశాంగ విధానాన్ని పాటించాలని డిమాండ్ చేశారు. సామ్రాజ్యవాద దౌర్జన్యానికి వ్యతిరేకంగా నిలిచే వెనిజులా ప్రజల పోరాటానికి ఏఐవైఎఫ్ సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తుందన్నారు. ప్రజల ఐక్యతతోనే ఈ దుర్మార్గ కుట్రలు ఓడిపోతాయని, అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ ప్రజల పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గిరిబాబు, శేఖర్, సురేందర్, మధు, పవన్, చందు ఏఐఎస్ఎఫ్ నేతలు మహేష్, ఆతీఫ్, దీపక్, వుదీప్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ పూల్‌లో పడి మూడేళ్ల బాలుడు మృతి



**నిజాంపేట జనవరి 04(జనంసాక్షి):** హైదరాబాద్‌లోని నిజాంపేటలో విషాదం నెలకొంది. ప్రమాదవశాత్తూ స్విమ్మింగ్ పూల్‌లో పడి మూడేళ్ల బాలుడు అర్జున్ దుర్మరణం చెందాడు. బాలుడి తల్లిదండ్రులు చింతల్‌లో నివసిస్తుం టారు. అయితే వరుస సెలవులు ఉండటంతో బాలుడిని హైదర్‌నగర్‌లోని వెర్టెక్స్ ప్రైమ్ గేటెడ్ కమ్యూనిటీలో ఉంటున్న అమ్మమ్మ ఇంట్లో వదిలి వెళ్లారు. ఈ క్రమంలో అపార్ట్‌మెంట్ ప్రాంగణ ంలో ఆడుకుంటుండగా.. స్విమ్మింగ్ పూల్‌లో పడిపోయాడు. అది ఎవరూ గమనించక పోవడంతో నీటిలో మునిగి మరణించాడు. అయితే కొద్దిసేపటికి బాలుడు నీటిపై తేలుతూ గమనించాడు. చాలాసేపటి వరకు బాలుడు కనబడకపోవడంతో వెతుక్కుంటూ అక్కడకు వచ్చిన కుటుంబసభ్యులకు నీటిలో తేలుతూ కనిపించాడు. వెంటనే అర్జున్‌ను నిజాంపేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. కానీ అప్పటికే బాలుడు మృతిచెందాడు. బాలుడి మృతిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలిని చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కనీసం వీకెండ్‌లో అయినా స్విమ్మింగ్ పూల్ వద్ద కేర్ టేకర్స్ లేకపోవడం, సీసీ కెమెరాల వద్ద పర్యవేక్షకులు లేకపోవడం వల్లే తన కుమారుడిని కోల్పోవాల్సి వచ్చిందని బాలుడి తల్లిదండ్రులు వాపోయారు. బాలుడి మృతి పై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలిని చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కనీసం వీకెండ్‌లో అయినా స్విమ్మింగ్ పూల్ వద్ద కేర్ టేకర్స్ లేకపోవడం, సీసీ కెమెరాల వద్ద పర్యవే క్షకులు లేకపోవడం వల్లే తన కుమారుడిని కోల్పో వాల్సి వచ్చిందని బాలుడి తల్లిదండ్రులు వాపోయారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

### స్పాట్‌లో ఒకరు, చికిత్సపొందుతూ ఇద్దరు మృతి




**అమరావతి (జనంసాక్షి) :** శ్రీకాకుళం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ, కారు ఢీకొన్న ఘటనలో ముగ్గురు మృతిచెందారు. సోంపేట మండలం బారువ జంక్షన్ వద్ద జాతీయ రహ దారిపై ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఎదురుగా వస్తున్న బైక్‌ను తప్పించే క్రమంలో లారీ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టింది. దీంతో ఘటనాస్థలంలోనే ఒకరు ప్రాణాలు కోల్పోగా ఇద్దరు తీవ్రంగా గాయ పడ్డారు. మృతులు ఒడిశా వాసులుగా అను మానిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
5 జనవరి 2026

# అతిగా యూరియా వాడకం

- యూరియాతోనే అధిక దిగుబడులనే అపోహ
- వాడకం తగ్గించాలి
- వ్యవసాయ వర్సిటీ ఉపకులపతి జానయ్య




హైదరాబాద్ (జనంసాక్షి) : ఇటీవల వివిధ జిల్లాల్లో తాము సేకరించిన ప్రాథమిక సమాచారం ప్రకారం రాష్ట్రంలోని అధిక శాతం రైతాంగం వివిధ పంటల్లో శాస్త్రీయ అవసరానికి మించి 50 నుంచి 100 శాతం అధికంగా యూరియా వాడుతున్నట్లు తెలుస్తున్నదని అగ్రికల్చర్ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు. యూరియా ఎక్కువగా వాడితే అధిక దిగుబడులు వస్తాయని రైతాంగం లో అపోహ ఉందని, అది సరికాదన్నారు. ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొంటూ అధికంగా యూరియా వాడడంతో అధిక దిగుబడులు రాకపోగా ఆయా పంట ఉత్పత్తులలో రసాయన అవశేషాలు నిండిపోయి తద్వారా మానవ అనారోగ్యానికి దారి తీస్తుందని వివిధ శాస్త్రీయ ప్రయోగాలు నిరూపించాయని పేర్కొన్నారు. అంతే కాకుండా నేలలో కూడా రసాయన అవశేషాలు పేరుకుపోయే ప్రమాదం ఉంటుందని తద్వారా నేలలోని పోషకాల లభ్యత, నాణ్యత తగ్గిపోతుందన్నారు. అధిక యూరియా వాడకంతో మొక్కల్లో నిరోధక శక్తి తగ్గుతుందని, చీడ పీడల బెడద పెరుగుతుందనీ వాటి నివారణకు అధికంగా క్రిమిసంహారకాలు వాడాల్సి వస్తుందని గుర్తు చేశారు. మొక్కలకు నత్రజని అవసరమే కానీ అందుకు ఎక్కువగా యూరియా వాడాల్సిన అవసరం లేదని రైతులకు సూచించారు. ఇతర ఎరువుల కంటే చౌకగా యూరియా దొరుకుతుందని రైతులు యూరియాను ఎక్కువగా వాడవద్దని కోరారు. అవసరాల మేరకే యూరియా వాడి నేల, నీళ్ళ లభ్యత, నాణ్యత లని కాపాడుతూ భవిష్యత్ తరాల ప్రయోజనాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన వివిధ ప్రాథమిక ప్రయోగ ఫలితాల ఆధారంగా అధిక యూరియా తో పండించిన ఆహార పంటల వినియోగం కారణంగా వివిధ జంతువులలో సంతానోత్పత్తి తగ్గుతుందని తెలిపారు. యూరియా అధిక వాడకంతో పండిన ఆహార ఉత్పత్తుల వినియోగంతో క్యాన్సర్, కిడ్నీ సంబంధిత ప్రమాదకర వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, యువత లోనూ సంతానోత్పత్తి శక్తి తగ్గే ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. 2022 లో యునైటెడ్ నేషన్ ఎనిర్వాల్మెంట్ అసెంబ్లీ విడుదల చేసిన కెమికల్ ఫెర్టిలైజర్, హెల్త్ అనే నివేదిక ఈ అంశాన్ని పేర్కొందని తెలిపారు. ఈ అంశంపై వ్యవసాయ వర్సిటీలోని ఆహార, పోషణ పదార్థాల విభాగం ద్వారా మరింత లోతుగా పరిశోధనలు నిర్వహిస్తామని ప్రకటించారు.

# కృష్ణానది నీళ్ల అంశంపై చర్చించాలి

- కృష్ణానది నీళ్ల అంశంపై చర్చించాలి
- ఆల్మట్టి ఎత్తు పెంపు, అప్పర్ భద్రకు జాతీయ హోదాను వ్యతిరేకిస్తూ తీర్మానాలు చేయాలి
- బీఆర్ఎస్ బాయ్ కాట్ హరీష్ రావు నిర్ణయమా...?
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): పాలమూరు-రంగారెడ్డిపై అసెంబ్లీలో ప్రభుత్వం అబద్ధాలు చెప్పిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. జాగృతి జనంబాటలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రం సమీపంలోని దురాజ్ పల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కృష్ణా నది నీళ్ల మీద చర్చ అని చెప్పారని, కృష్ణా నది నీటిని వాడుకునే మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఏపీ గురించి మాట్లాడాలి కానీ అపెక్స్ కౌన్సిల్ లో మాట్లాడి వచ్చిన దాని మీద మాత్రమే చర్చ చేశారని దాంతో ప్రజలకు ఏం లాభమని ప్రశ్నించారు. కృష్ణా వాటర్ రివర్ మేనేజ్ మెంట్ బోర్డులో రెండు రాష్ట్రాలను మాత్రమే ఉంచి మనకు అన్యాయం చేశారన్నారు. కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తును ఐదు మీటర్లకు పెంపు కారణంగా వంద టీఎంసీల నీళ్లను మనం నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆల్మట్టి పెంపుపై, కృష్ణానది నీళ్లపై ఎందుకు చర్చించలేదన్నారు. బీఆర్ఎస్ ను తిట్టి పొలిటికల్ గా ప్రయోజనం కోసమే చర్చ జరిగినట్లు ఉందన్నారు. భవిష్యత్తులో మహారాష్ట్రతో కూడా ఇబ్బంది వస్తే ఎలా అనే అంశంపై కూడా చర్చించాలి కదా అన్నారు. ఆల్మట్టి ఎత్తు పెంపు, అప్పర్ భద్ర కు జాతీయ హోదాను వ్యతిరేకిస్తూ తీర్మానాలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే కృష్ణా నది నీళ్ల అంశంపై చర్చించాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి, నారాయణ్ పేట్ - కొడంగల్ కు 77.5 టీఎంసీలు కేటాయిస్తే తక్కువ టీఎంసీలకే ఎందుకు అంగీకరించారని ప్రశ్నించారు. కేవలం హరీష్ రావును అంటే బాయ్ కట్ చేస్తారా ,అసెంబ్లీలో బీఆర్ఎస్ బాయ్ కాట్ హరీష్ రావు నిర్ణయమా లేక బీఆర్ఎస్ పెద్దల నిర్ణయమా చెప్పాలన్నారు. కేసీఆర్, కేటీఆర్ నిర్ణయమైతే తప్పు చేసినట్లే అని అన్నారు. అసెంబ్లీ మాట్లాడే అవకాశం వదిలి బయట సభలు పెట్టి ప్రజలకు వివరిస్తారా అని అడిగారు. ఏదైనా అంశంపై వ్యతిరేకత ఉంటే ఆ అంశంపై మాత్రమే బాయ్ కాట్ చేయాలన్నారు. తెలంగాణకు మూడు శాతం నీళ్ల వాటా తగ్గించే ఒప్పందంపై హరీష్ రావు సంతకం చేశారా లేదా తెలుపాలన్నారు. జూరాల నుంచి శ్రీశైలం కు ఇన్ టేక్ పాయింట్ ను ఎందుకు మార్చారో సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ పట్ల బిజెపికి చిత్తశుద్ధి లేదన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో అలాగే వ్యవహరించిందన్నారు. సూర్యాపేట జిల్లా అంటే తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. గొల్లగట్టు జాతరను ఘనంగా జరిపించాలని తాము పోరాడామని, ఎందరో మహనీయులు పుట్టిన గడ్డ సూర్యాపేట అన్నారు. బియన్ రెడ్డి పేరును ఏదైనా ప్రాజెక్టుకు పెట్టాలని, మల్లు స్వరాజ్యం కాంస్య విగ్రహాన్ని ప్రభుత్వ ఖర్చుతో ఏర్పాటు చేయాలని, ఉప్పల మల్సూర్ పేరును ఏదైనా మంచి కార్యక్రమానికి పెట్టాలని అన్నారు. అర్వపల్లి కేజీబీవీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. రుద్రమదేవి చెరువును ఐదు టీఎంసీల రిజర్వాయర్ గా మార్చాలని, తుంగతుర్తిలో వంద పడకల హాస్పిటల్ ను పూర్తి చేయాలని అన్నారు. గుండ్లసింగారం బ్రిడ్జిని నూతనంగా నిర్మించాలని కోరారు. తుంగతుర్తిని మున్సిపాలిటీగా ఎందుకు చేయలేదని, ప్రజలు అడుగుతున్నారని వారికి సమాధానం చెప్పాలన్నారు.

# గుప్త నిధుల కోసం బాలుడ్ని బలిచ్చే యత్నం

కాపాడిన అధికారులు



బెంగళూరు (జనంసాక్షి) : గుప్త నిధుల కోసం పసి బాలుడ్ని బలి ఇచ్చేందుకు ప్రయత్నించారు. సమాచారం తెలుసుకున్న అధికారులు ఆ ఇంటికి చేరుకున్నారు. సకాలంలో బాలుడ్ని రక్షించారు. శిశు సంక్షేమ కేంద్రానికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. (ఘుఎతీఅటఅఎవ ఖీశీతీ ౧తీమ్ఘుంబతీవ) కర్ణాటకలోని బెంగళూరు రూరల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జనవరి 3న సయ్యద్ ఇమ్రాన్ ఇంట్లో గుప్త నిధుల కోసం పూజలు నిర్వహించారు. ఇంట్లోని ఒక చోట గొయ్యి తవ్వారు. ఏడాదిన్నర వయస్సున్న బాలుడ్ని నర బలి ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. కాగా, గుర్తు తెలియని వ్యక్తులు బాలల సంరక్షణ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఆ విభాగం అధికారులు, పోలీసులు ఆ ఇంటికి చేరుకున్నారు. గదిలో ఒక చోట గొయ్యి తవ్వి పూజలు చేయడాన్ని పరిశీలించారు. ఆ క్రతువును నిలిపివేశారు. నర బలి ఇస్తున్నట్లుగా అనుమానించిన ఏడాదిన్నర బాలుడ్ని స్వాధీనం చేసుకున్నారు. శిశు సంరక్షణ కేంద్రానికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రైల్వేస్టేషన్‌లో భారీ అగ్నిప్రమాదం

200కు పైగా వాహనాలు దగ్ధం



తిరువనంతపురం (జనంసాక్షి) : రైల్వే స్టేషన్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. పార్కింగ్ స్థలంలో ఉన్న 200కు పైగా ద్విచక్ర వాహనాలు దగ్ధమయ్యాయి. మంటలు, దట్టమైన పొగలు చూసి రైల్వే అధికారులు, ప్రయాణికులు, సమీపంలోని నివాసితులు భయాందోళన చెందారు. ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను ఆర్పివేశారు. కేరళలోని త్రిస్సూర్ రైల్వే స్టేషన్‌లో ఈ సంఘటన జరిగింది. ఆదివారం ఉదయం 6.30 గంటల సమయంలో ప్లాట్‌ఫామ్ నంబర్ 2 సమీపంలోని ద్విచక్ర వాహనాల పార్కింగ్ ప్రాంతంలో మంటలు వ్యాపించాయి. ద్విచక్ర వాహనాల్లో పెట్రోల్ ఉండటంతో మంటలు మరింతగా ఎగసిపడ్డాయి. దట్టంగా పొగలు కమ్ముకున్నాయి. దీంతో రైలు ప్రయాణికులు, అధికారులు, సమీపంలోని నివాసితులు ఈ మంటలు చూసి భయాందోళన చెందారు అగ్నిప్రమాదం గురించి తెలిసిన వెంటనే అగ్నిమాపక వాహనాలతో ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. అర గంట పాటు శ్రమించి మంటలను ఆర్పివేశారు. రైల్వే స్టేషన్ పార్కింగ్ ప్రాంతంలో ఉన్న సుమారు 200కు పైగా ద్విచక్ర వాహనాలు కాలిపోయినట్లు గుర్తించారు. మరోవైపు ఈ అగ్ని ప్రమాదానికి కారణంపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. ఈ సంఘటన వల్ల రైలు సేవలు ప్రభావితం కాలేదని రైల్వే అధికారులు తెలిపారు. కాగా, రైల్వే స్టేషన్ పార్కింగ్ ప్రాంతంలో జరిగిన అగ్నిప్రమాదం వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# అన్వేష్‌పై మరో సెక్షన్!

- పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు కరాటే కళ్యాణి

హైదరాబాద్ (జనంసాక్షి) : మరోసారి యూట్యూబర్ అన్వేష్‌పై ఫిర్యాదు చేయాడానికి సినీనటి, బీజేపీ నాయకురాలు కరాటే కళ్యాణి ఆదివారం పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కి వచ్చారు. 'నా అన్వేషణ' పేరుతో యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్న యూట్యూబర్ అన్వేష్‌పై ఇప్పటికే నమోదు చేసిన ఐటీ యాక్ట్ 67 సెక్షన్‌తో పాటు 69ఏ సెక్షన్‌ను కూడా ఎఫ్ఐఆర్‌లో చేర్చాలని కరాటే కళ్యాణి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అవసరమైన డాక్యుమెంట్లను ఆమె పోలీసులకు అందజేశారు. యూట్యూబర్ అన్వేష్ హిందూ దేవతలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని కరాటే కళ్యాణి కోరారు. 'నా అన్వేషణ' పేరుతో ఉన్న యూట్యూబ్ ఛానల్‌ను మూసివేయాలని, అలాగే అన్వేష్‌కు సంబంధించిన బ్యాంక్ అకౌంట్లను ఫ్రీజ్ చేయాలని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, అన్వేష్ వివాదాస్పద వ్యాఖ్యలపై ఇప్పటికే పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా అన్వేష్‌పై ఫిర్యాదులు నమోదు అయ్యాయి. మరోవైపు హిందూ సంఘాలు అన్వేష్‌ను భారత్‌కు రప్పించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించిన అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని చట్టపరంగా చర్యలు చేపడతామని పోలీసులు చెబుతున్నారు.

# రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు

దాసోజు శ్రవణ్



హైదరాబాద్ (జనంసాక్షి) : రిజర్వేషన్ల నిబంధనలపై సుప్రీంకోర్టు కీలకమైన, చారిత్రాత్మక తీర్పు వెలువరించిన నేపథ్యంలో చర్చనీయాంశంగా మారింది. రిజర్వుడ్ కేటగిరీ అభ్యర్థులు ఓపెన్ కటాఫ్ మార్కులకంటే ఎక్కువ సాధిస్తే, వారికి ఓపెన్ కేటగిరీ పోస్టులు ఇవ్వాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పుపై స్పందించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ఆదివారం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన జీవో 29 రాజ్యాంగానికి మోసమని, ఈ జీవో ద్వారా గ్రూప్-1 పరీక్ష రాసిన అణగారిన వర్గాల యువత రాజ్యాంగ ఆశలను ప్రభుత్వం చంపిందని తీవ్ర విమర్శలు గుప్పించారు. జీవో 29ను రద్దు చేసి..నిరుద్యోగుల ఆవేదనను ప్రభుత్వం, టీజీపీఎస్సీ పెడచెవిన పెడుతోందని ఆరోపించిన ఆయన, సుప్రీంకోర్టు తీర్పుతో ఇక చట్టాన్ని విస్మరించే అవకాశం లేదన్నారు. జీవో 29ను రద్దు చేసి, జీవో 55ను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. నియంతృత్వానికి తెరదించాల్సిన సమయం ఆసన్నమైందని, టీజీపీఎస్సీ అభ్యర్థులకు తక్షణమే న్యాయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# కేటీఆర్, హరీష్ తల్లడిల్లుతున్నరు

- రేవంత్ స్పీచ్‌కు జంకుతున్నరు
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



హైదరాబాద్ (జనంసాక్షి) : అసెంబ్లీలో సీఎం రేవంత్ స్పీచ్‌కు కల్వకుంట్ల కుటుంబం అల్లాడిపోతుందని, పదేళ్ల తప్పులను అసెంబ్లీ వేదికగా తూర్పార పట్టడంతో కేటీఆర్, హరీష్ రావు తల్లడిల్లిపోతున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. తెలంగాణ చాంపియన్స్‌గా చెప్పుకొని తిరుగుతున్న కల్వకుంట్ల కుటుంబం అవినీతి చరిత్రను అసెంబ్లీలో ఎండగట్టడంతో ఆగం ఆగం అవుతున్నారని, కేటీఆర్ అసహనం పీక్స్‌కు పోయిందని మండిపడ్డారు. ఆదివారం ఆది శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీని ఉరి తీయాలని పిచ్చి పట్టినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ కుమారుడిని ఉరి తీయాలని కేటీఆర్ అనడం కరెక్ట్ కాదని అన్నారు. కేసీఆర్ చావును సీఎం రేవంత్ రెడ్డి ఎప్పుడూ కోరుకోలేదు.. కోరుకోడు కూడా.. తెలంగాణ సంపదను దోచుకున్న వాళ్లను ఉరి తీసినా తప్పు లేదని మాత్రమే అన్నారు. ఆ తీవ్రతను చెప్పే ప్రయత్నం చేశారు తప్ప చావు గురించి మాట్లాడలేదని ఆది శ్రీనివాస్ వివరించారు. కేసీఆర్ కిందపడినప్పుడు మొదట పరామర్శించింది సీఎం రేవంత్ రెడ్డి అన్నది కేటీఆర్ గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు.

# భద్రత, రక్షణపై వన్‌మినిట్ ఫిల్మ్ ఫెస్టివల్

- టీజీ ఉమెన్ సేఫ్టీ వింగ్ వినూత్న ప్రయత్నం

హైదరాబాద్ (జనంసాక్షి) : మహిళల భద్రత, బాలల రక్షణపై సమాజంలో మార్పు తెచ్చేందుకు తెలంగాణ మహిళా భద్రత విభాగం, యూనిసెఫ్, అన్నపూర్ణ ఫిల్మ్ కాలేజీతో కలిసి 'వన్ మినిట్ ఫిల్మ్ ఫెస్టివల్' నిర్వహిస్తోంది. మహిళలపై వేధింపులు, వివక్షకు వ్యతిరేకంగా యువత తమ సృజనాత్మకతతో గళమెత్తాలని కోరుతున్నట్లు ఉమెన్ సేఫ్టీ వింగ్ ఏడీజీనీ చారు సిన్హా ఆదివారం ప్రకటన ద్వారా తెలిపారు. వన్ మినిట్' ఫిల్మ్ ఫెస్టివల్‌లో 18 నుంచి 35 ఏళ్ల లోపు యువత, విద్యార్థులు పాల్గొనవచ్చని కేవలం ఒక నిమిషం నిడివి గల లఘు చిత్రాలను రూపొందించాలని తెలిపారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ ఏ భాషలోనైనా రూపొందిచవచ్చని, చిత్ర నిర్మాణంలో ఏఐ (కృత్రిమ మేధ) వాడకూడదని పేర్కొన్నారు. ఎంపిక చేసిన చిత్రాలకు మార్చి 9న అవార్డులు అందజేయనున్నట్లు తెలిపారు.

# వెనిజువెలాపై ట్రంప్ జోక్యంపై భారత్ ఖండించాలి

- సీపీఐ నారాయణ డిమాండ్



హైదరాబాద్ (జనంసాక్షి) : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలనలో వెనిజువెలాలో ప్రజల చేత ఎన్నికైన నాయకుడిని అక్రమంగా అపహరించి నిర్బంధించడం ప్రజాస్వామ్యంపై, జాతీయ సార్వభౌమత్వంపై, అంతర్జాతీయ చట్టాలపై జరిగిన తీవ్ర దాడిగా సీపీఐ ఘాటుగా ఖండిస్తోంది. ఈ మేరకు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) నేత నారాయణ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ చర్యకు మాదకద్రవ్యాలు గానీ, నేరాలు గానీ కారణం కాదన్నారు. ఇది పూర్తిగా సామ్రాజ్యవాద దోపిడీ చర్య అన పేర్కొన్నారు. వెనిజువెలాలో ఉన్న అపార చమురు వనరులు, ఖనిజ సంపదను కబళించాలనే అమెరికా దురాశే దీనికి మూలకారణం అని ఆరోపించారు. సహజ వనరులు సమృద్ధిగా ఉన్న దేశాలపై కుట్రలు, రాజకీయ, సైనిక బెదిరింపులు జరగడం చరిత్రలో పునరావృతం అవుతూనే ఉందని తెలిపారు. వెనుజులా ఒక స్వతంత్ర సార్వభౌమ దేశం అని, అక్కడి ప్రజలే తమ నాయకత్వాన్ని నిర్ణయించుకునే పూర్తి హక్కు కలిగి ఉన్నారని పేర్కొన్నారు. స్వతంత్ర విదేశాంగ విధానంతో, అనేక దేశాలతో సహకారం ద్వారా భారత్ ఆర్థిక, వ్యూహాత్మక ప్రయోజనాలు పొందుతోందని, కాబట్టి కార్పొరేట్-సామ్రాజ్యవాద ప్రయోజనాల కోసం ఇతర దేశాల్లో ప్రజాస్వామ్యాన్ని నలిపివేస్తే భారత్ మౌనంగా ఉండకూడదన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ తక్షణమే అమెరికా చేసిన అక్రమ చర్యలను బహిరంగంగా ఖండించాలని డిమాండ్ చేశారు. జాతీయ సార్వభౌమత్వం, అంతర్జాతీయ చట్టాలకు కట్టుబాటును ప్రకటించాలన్నారు. చమురు, ఖనిజ దోపిడీకి దారి తీసే సామ్రాజ్యవాద జోక్యాలను తిరస్కరించాలన్నారు. ఈ సమయంలో మౌనం వహించడం అంటే నైతిక భాగస్వామ్యం వహించినట్టే.. అని తెలిపారు. అసంఘటిత కూటములు లేని విధానం, శాంతి, సార్వభౌమత్వ గౌరవం అనే భారత సంప్రదాయం స్పష్టమైన, ధృఢమైన స్పందనను కోరుతోందని, సామ్రాజ్యవాదాన్ని ఖండించి.. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పేర్కొన్నారు.

# మిషన్లు వచ్చాక పద్మశాలీల జీవనం ఆగం

ఎంపీ ఈటల రాజేందర్

హైదరాబాద్ (జనంసాక్షజ) : మిషన్లు వచ్చిన తర్వాత సంప్రదాయ వృత్తులు తగ్గిపోవడంతో మనం కొంత ఆగమైపోయామని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చిల్కానగర్ డివిజన్ శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. క్యాలెండర్ అనేది ఒక సంఘం ఉనికికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో పద్మశాలి సమాజం గొప్పగా జీవించిందని, సమాజానికి నాగరి కతను అందించిన వారమని గుర్తుచేశారు. అయితే మిషన్లు వచ్చిన తరువాత సంప్రదాయ వృత్తులు తగ్గిపోవడంతో మనం కొంత ఆగమైపోయామని అన్నారు. అయినప్ప టికీ పట్టుదలతో చదువుకొని ఉద్యోగాలు సంపాదించి, సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న వారు చాలామందే ఉన్నారని తెలిపారు. మీరు ఒంటరి కాదు.. మేమంతా ఉన్నాం కులంలో ఉన్న పేదవారిని, తల్లిదండ్రులు లేని వారిని, చదువుకు దూరంగా ఉన్నవారిని అక్కున చేర్చుకొని అవసరమైన సహాయం అందించాలని సంఘ సభ్యులను కోరారు. ప్రభుత్వం పట్టించు కున్నప్పటికీ ఇంకా దీన స్థితిలో జీవిస్తున్న కుటుంబాలు ఉన్నాయని, అలాంటి వారికి 'మీరు ఒంటరి వారు కారు, మేమంతా మీతో ఉన్నాం' అనే భరోసా కల్పించాలని సూచించారు.

# పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులను రాజకీయానికి వాడొద్దు

- డిండి ప్రాజెక్టుకు నీళ్లు తరలించే ప్రతిపాదన సరికాదు
- ఎంపీ డీకే అరుణ




హైదరాబాద్ (జనంసాక్షి) : మాజీ సీఎం కేసీఆర్‌పై బీజేపీ నేత, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చాక పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు రూపు రేఖలు మార్చేశారని అన్నారు. ఆదివారం ఆమె జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చాక పాలమూరు ప్రాజెక్టు పూర్తి చేసి రైతుల పాదాలు కడుగుతా అన్నారు.. పదేళ్ల అధికారంలో ఉండి ఏమి చేయలేకపోయారని డీకే అరుణ అన్నారు. నెట్టెంపాడు, కల్వకుర్తి, బీమా, కోయిల్ సాగర్, ఆర్డీఎస్ వంటి ప్రాజెక్టులను వారి రాజకీయ అవసరాల కోసం వాడుకుంటున్నారని మండిపడ్డారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ప్రాజెక్టులపై దృష్టి సారించలేదన్నారు. కేవలం డైలాగులతోనే పాలమూరు జిల్లా ప్రజలను తృప్తి పరిచే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. జూరాల అప్రోచ్ ఉన్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును తీసి.. నార్లాపూర్ శ్రీశైలం బ్యాక్ వాటర్ దగ్గర అప్రోచ్‌ను మార్చారని వెల్లడించారు. నాడే తీవ్రంగా వ్యతిరేకించినట్లు తెలిపారు. దీని వల్ల ప్రాజెక్టు పూర్తి కాదు.. కేవలం రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్నారని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆ నాడే మాట్లాడినట్లు తెలిపారు. డిండి ప్రాజెక్టుకు నీళ్లు తరలించే ప్రతిపాదన సరికాదని, మళ్లీ పొరపాటు చేయవద్దని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370